www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 34 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ జ్యేష్ఠ బహుళ నవమి
12-18 జూన్ 2023

వెల : ₹20/-

ఎందుకీ 'క్షమా' రణం?

ఇంతకీ క్షమాభిక్ష కోరినది సావర్కర్ ఒక్కరేనా?
కాదే! అటు చరిత్రలో, ఇటు వర్తమానంలో సావర్కర్
స్థానానికి ఇంత పతనావస్థ కలిగించిన
జవాహర్‌లాల్ నెహ్రూ కూడా క్షమాభిక్ష కోరారు.

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

రమణీయం రామాయణం

చత్తీస్‌గఢ్ అపురూపమైన రీతిలో మూడురోజుల జాతీయ సాంస్కృతికోత్సవం నిర్వహించింది. అదే రామాయణ ప్రదర్శనోత్సవం. రాష్ట్ర రాజధాని రాయగఢ్ లోని రామ్‌లీలా మైదానంలోనే ఈ మహోత్సవం నిర్వహించారు. జూన్ 1వ తేదీన ఈ ఉత్సవం ఆరంభమైంది. ఈ ఉత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్ ప్రారంభించారు కూడా. రామచంద్రుడు అరణ్యవాసం చేసినప్పుడు ఎక్కువ కాలం అంటే పదేళ్లు చత్తీస్‌గఢ్ ప్రాంతంలోనే గడిపాడని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ విధంగా చత్తీస్‌గఢ్‌కూ రాముడికీ అవినాభావ సంబంధం ఉందని కూడా ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇంకా చాలా రామాయణ చిత్రాలను గుర్తు చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ కౌసల్య పుట్టిల్లు. నిషాదుల రాజును, భక్త శబరీమాతను, ఎందరో రుషులను కూడా రామచంద్ర ప్రభువు ఇక్కడే కలుసుకున్నాడు. ఏ విధంగా చూసినా వనవాసి రాముడి పరంగాను, కౌసల్య కుమారుడు రామునిగానూ రాష్ట్రానికి ఆయనతో అనుబంధం ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన ఈ జాతీయ సాంస్కృతికోత్సవంలో రామాయణంలోని వివిధ ఘట్టాలను రంగస్థలం మీద ప్రదర్శించారు. ఇందు కోసం 12 రాష్ట్రాల నుంచి కళాకారుల బృందాలు వచ్చాయి. కేరళ, కర్ణాటక, ఒడిశా, అస్సాం, గోవా, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వారంతా వచ్చారు. చత్తీస్‌గఢ్ కళాకారులు కూడా పాల్గొన్నారు. కంబోడియా, ఇండోనేషియా నుంచి కూడా కళాకారుల బృందాలు వచ్చి పాల్గొన్నాయి. ఇవన్నీ సంగీత నృత్య రూపకాలే. అన్నీ రామకథలే.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.



రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా
రూ.850/-

విడి ప్రతి
రూ.20/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

ఆ సదస్సుకి వాళ్లు పెట్టిన పేరు మొహబ్బత్ కీ దుకాన్. అంటే ప్రేమ విఫణి. ప్రేమ మాటేమో గానీ, ఆ దుకాణంలో నవ్వులైతే పుష్కలంగా దొరికాయి. కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుతం రాజకీయ నిరుద్యోగి రాహుల్ గాంధీ అమెరికాలోని కాలిఫోర్నియా శాంతాక్రజ్ విశ్వవిద్యాలయానికి వెళ్లి మరీ తెరిచారు దుకాణం. ఎంత గంభీరంగా ముఖం పెట్టి, గొంతు నిండా ఆవేదన ఆక్రోశం యథాశక్తిన పలికించినా అది జనాలకు నవ్వులు మాత్రమే ఇచ్చింది. ఎందుకంటే ఈ ప్రేమ దుకాణంలో ఆయన విక్రయానికి పెట్టిన దంతా కల్తీ లేని ద్వేషమే. పదవి లేదన్న ఆక్రోశమే. అది కూడా ప్రధాని నరేంద్ర మోదీ మీదనే. అలా అని అక్కడ నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలలో కనిపించే జన సందోహం ఏమీలేదు. మోదీమోదీ అంటూ మిన్నంటి వినిపించే నినాదాలు అసలే లేవు. అమెరికా ప్రభుత్వం నుంచి వచ్చిన ముఖ్యులూ లేరు. ఆ ప్రేమ దుకాణంలోనే మొదలు పెట్టారు రాహుల్ విద్వేషపు బేరాలు. ఆ ప్రేమ దుకాణంలో చౌకగా దొరికే మరొక వస్తువు హిందూ ద్వేషం.

ఈ మధ్యనే మూడు నగరాల పర్యటన కోసం రాహుల్ అమెరికాలో అడుగు పెట్టారు. పర్యటన ఉద్దేశం ఏమిటీ అంటే– ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీలో పునరుత్తేజం నింపడం. ఏమైనా కర్ణాటకలో గెలుపు రాహుల్‌లో ఎంతో కొంత నూతనోత్సాహం నింపినట్టే ఉంది. అందుకే రెండో విడతగా ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే పనిని ఆలస్యం లేకుండా ఆరంభించారన్నమాట.

మెట్ట వేదాంతమని మనమంతా అనుకోవచ్చు కానీ, రాహుల్ ఎప్పుడు ఉపన్యసించినా దాని నిండా ఒక రకమైన తాత్వికత ఉప్పొంగుతూ ఉంటుంది. ఈ ప్రపంచం చాలా పెద్దది. ఇందులో ప్రతీ విషయం తెలుసుకోవడం అంటే మానవమాత్రులకు సాధ్యం కాదు. కానీ కొందరు ఉంటారు, తాము సర్వజ్ఞులమని గాఢంగా నమ్ముతారు. అంతేకాదు, తాము దేవుడి కంటే ఒక మెట్టు పైననే ఉన్నామని కూడా విశ్వసిస్తారు. అంతేనా, వాళ్లు దేవుడి పక్కనే కూర్చుని ఏం జరుగుతున్నదో, జరగబోతున్నదో ఆయనకి విడమరచి చెప్పగలరు కూడా. వీళ్ల మాటలకి నేను సృష్టించిన ఈ విశ్వం ఇంత గందర

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ జ్యేష్ఠ బహుళ నవమి

లోపలి పేజీలలో...

6లో

ముఖపత్ర కథనం

ఎందుకీ 'క్షమా'రణం?

12లో

జాతీయం

మణిపూర్ హింస: వేర్పాటువాదుల కుట్ర

20లో

ధారావాహిక నవల

మహా సంకల్పం

- చంద్రశేఖర ఆజాద్

జాగృతి

సంపాదకీయం

గోళంగా ఉందా అని దేవుడే తికమక పడడం ఖాయం. అలాంటి వారిలో మన ప్రధాని కూడా ఉన్నారు అని ఆ ప్రసంగంలో రాహుల్ వ్యాఖ్యానించారు. నిజమే, ఎప్పుడూ దెయ్యాల కోసం, దెయ్యాల చేత నడిపిస్తున్న పార్టీ నుంచి వచ్చినవాడికి కాస్త మంచి పని ఏదైనా సైతాను చర్యగానే కనిపిస్తుంది. పార్లమెంటులో సెంగోల్ (రాజదండం)కు ప్రధాని మోదీ సాష్టాంగ దండ ప్రమాణం చేయడం గురించి అమెరికాలో విమర్శలు కురిపించడం ఏమిటి? ఇదీ ఒకరకం సైతాను వ్యక్తీకరణే.

కొయ్యరా కొయ్యరా కోనయ్యా అంటే, కోటప్పకొండ మిరియాలు తాటి

ప్రేమ దుకాణం

కాయలంత అన్నాడని సామెత. తన భారత్ జోడో యాత్రా కథనాలతో రాహుల్ గాంధీ అక్కడి ప్రవాస భారతీయులను జ్ఞానవంతులను చేయాలని సంకల్పించిన తీరుతెన్నులు చూస్తే ఆ సామెత గుర్తుకు వచ్చి తీరుతుంది. భారత్ జోడో యాత్ర ఉద్దేశం విద్వేషం అనే బజారులో ప్రేమ దుకాణం తెరవడానికేనట. బీజేపీ పాలనలో ఉన్న భారతదేశంలో ప్రజాస్వామ్యం ఊపిరి సలపక తల్లడిల్లిపోతున్నదని కూడా అమెరికాలో కోశారు. భారతదేశ రాజకీయాలను బీజేపీ, ఆరెస్సెస్ శాసిస్తున్నా కూడా ప్రజల గుండెల నిండా ప్రేమ నిండి ఉన్న సంగతి తన భారత్ జోడో యాత్రలో కనిపెట్టేశానని రాహుల్ సెలవిచ్చారు. భారతదేశంలో మైనారిటీలు బిక్కుబిక్కుమంటూ బతుకులు ఈడుస్తున్నారు, భావ ప్రకటనా స్వేచ్ఛ కంచు కాగడా వేసి వెతికినా కనిపించడం లేదు, ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్నారు వంటి ముక్తాయింపులు కూడా రాహుల్ చేశారు.

ఇంతకాలం మైనారిటీలంటే ముస్లింలే అన్నట్టు వ్యవహరించిన కాంగ్రెస్ ఈ మధ్య ధోరణి మార్చుకుంటోంది. సిక్కులు కూడా మైనారిటీలన్న సంగతి ఇప్పుడిప్పుడే ఆ శతాధిక వర్షాల పార్టీకి గుర్తుకు వస్తోంది. తన అమెరికా కార్యక్రమాలకు సిక్కులు రావడం కూడా చూశారట రాహుల్. ఒకచోట మాత్రం సభాస్థలిలోకి ఖలిస్తాన్ సమర్థకులు వచ్చి నినాదాలు చేసి వెళ్లారు. ఈ సంగతి ఎలా ఉన్నా, సిక్కు మత గురువుల గురించి సిక్కులకు కూడా తెలియని ఒక దేవ రహస్యాన్ని రాహుల్ అమెరికా గడ్డ మీద వెల్లడించారు. గురు నానక్ మక్కా, థాయ్‌లాండ్, శ్రీలంకలను కూడా సందర్శించారని రాహుల్ బయటపెట్టారు. ఈ మహా రహస్యం వెల్లడించడానికి ఆయన భారత్ జోడో యాత్రనే ఎంచుకున్నానని కూడా ఆయన చెప్పారు. భారత్ జోడో– అంటే భారత్‌ను ఏకం చేద్దాం అన్న ఆలోచన మనం పుట్టక ముందే నానక్ వంటి మహాపురుషులు కూడా చేపట్టారని చెబుతూ, నానక్‌తో తనను సమం చేసుకునే విఫలయత్నం చేశారు రాహుల్. దీనికే పాపం, సిక్కు మతస్థులకి ఏమనాలో తోచలేదు. నీ అజ్ఞానాన్ని మేం ఇంకా ఎంతకాలం క్షమించాలి రాహుల్ అంటూ నిస్సహాయంగా ప్రశ్నిస్తున్నారు వారు.

ఇదంతా ఒక ఎత్తు. వాషింగ్టన్ డీసీ ప్రెస్‌క్లబ్ సమావేశంలో రాహుల్ చెప్పిన మాట ఒకటీ ఒక ఎత్తు. దీనికి భారతదేశమే కాదు, ప్రపంచం మొత్తం విస్తుపోతోంది. అఖిల భారతీయ ముస్లిం లీగ్ అనేది పరిపూర్ణ సెక్యులర్ పార్టీ అని తేల్చారు రాహుల్. ముస్లింలీగ్ సెక్యులర్ కాదు అని ప్రకటించడానికి ఒక్క అంశం కూడా దొరకదని సవాలు కూడా చేశారాయన. పైగా ముస్లిం లీగ్ మతతత్వం గురించి ప్రశ్నించిన విలేకరి దాని గురించి అధ్యయనం చేయలేదేమోనని అధిక ప్రసంగం కూడా చేశారు.

ఒక దేశ ప్రధాన ప్రతిపక్ష ప్రముఖుడు విదేశీ గడ్డ మీద ఇలా వాగడం మనం ఎక్కడా చూడం. ఇందుకే పనిగట్టుకుని విదేశాలకు వెళ్లే ఏ దేశ పౌరుడినీ అసలు చూడలేం. అది రాహుల్‌గాంధీకి మాత్రమే సొంతం. ★

కథ

ఆ బాటలో పయనం

– కె.కె.రఘునందన

అసెంబ్లీ పోరుకు ఘంటికలు! (తెలంగాణ) – 14
ఉచితాలతో రాష్ట్రం అప్పుల కుప్ప (వేదిక) – 16
ఇరాన్, అఫ్ఘాన్‌ల అస్థిర బంధాలు (అంతర్జాతీయం) – 24
బాలల భవితపై 'వెట్టి' సమ్మెట! (ప్రత్యేక వ్యాసం) – 28
నిజాం సంస్థానంలో జెండా పండుగ (అమృతోత్సవాలు) – 36
ప్రపంచ ర్యాంకింగ్స్ శిఖరాగ్రాన నీరజ్ చోప్రా! (క్రీడ) – 43
చుక్కల దోవలో లలనామణి వాలెంటీనా (మహిళ) – 44
వారసుల విఫలయత్నం! (సినిమా) – 50

ఎందుకీ

నీ జీవితం నీదై ఉండాలి. లేదా దేశానికి అంకితం కావాలి. ఉద్యమానికి ఊపిరైనా కావాలి. అంతేకానీ ఎవరి జీవితమూ జైలు గోడలకు బలైపోకూడదు. ఎందుకు? పరాయి పాలకులు కట్టిన ఏ జైలైనా దేశ స్వాతంత్ర్య కాంక్షకే కాదు, జాతి భవిష్యత్తుకు కూడా ముందే కట్టేసిన సమాధి. అందుకే ఆనాటి జైళ్లలో ఉండిపోవడం త్యాగమని కొందరనుకుంటే, ఆ త్యాగం దేశాన్ని విముక్తం చేయలేదని ఇంకొందరనుకున్నారు.శిక్షాకాలం పెరగడమంటే, ఆజన్మ ఖైదీగా ఉండిపోవడమంటే నీ జాతిని నువ్వే ఇంకొన్ని దశబ్దాల పాటు చీకటికి అప్పగించడమే. పరాయిపాలనతో అలుముకున్న చీకటి జైలు గదిలో నల్లగా ఉంటే, బాహ్య ప్రపంచంలో తెల్లగా ఉంటుంది. అదే తేడా. ఇది గమనించినవాడు ఉద్యమకారుడి నుంచి దేశభక్తి తత్వం తెలిసిన వాడౌతాడు. సిద్ధాంతం, పథం కంటే దేశ విముక్తికి పెద్దపీట వేస్తాడు. అణచివేత యుగంలో నుదుటి రాతకూ, మనసుకూ బంధీలు కాకుండా జైలును వీడాలనుకోవడం గొప్ప పరిణతి. జైలులో మగ్గిపోవడం కాదు, బాహ్య ప్రపంచంలోకి వెళ్లి మరొక పోరాటం చేయాలనుకున్నవారు మన దేశ చరిత్రలో కొందరు ఉన్నారు. స్వాతంత్ర్య వీర సావర్కర్ అందులో అగ్రగణ్యులు. ఆయన క్షమాభిక్ష కోరడం కొత్త ఉద్యమ సూర్యోదయాలను దర్శించడానికే తప్ప, స్వాతంత్ర్య కాంక్ష నడలిపోవడం వల్ల కాదు. సావర్కర్ క్షమాభిక్ష కోరాడన్న నీచమైన ఆరోపణతో చరిత్రపుటల నుంచి విసిరేయాలని చూడడం భారతదేశ చరిత్ర రచనలోనే అతి పెద్ద దగా.

ఇంతకీ క్షమాభిక్ష కోరినది సావర్కర్ ఒక్కరేనా? కాదే! అటు చరిత్రలో, ఇటు వర్తమానంలో సావర్కర్ స్థానానికి ఇంత పతనావస్థ కలిగించిన జవాహర్‌లాల్ నెహ్రూ కూడా క్షమాభిక్ష కోరారు. రామ్‌ప్రసాద్ బిస్మిల్, సచీంద్ర సన్యాల్ కూడా క్షమాభిక్ష కోసం వినతిపత్రాలు ఇచ్చినవారే. ఇంకా ఎందరో వలస ప్రభుత్వం కల్పించిన ఈ చట్టబద్ధమైన హక్కును వినియోగించుకోవాలని అనుకున్నారు. కొందరు అనుకోలేదు. వినియోగించుకోవాలని అనుకున్నవారు మళ్లీ బయటకు వచ్చి సమరం చేయాలనే మనసా వాచా కోరుకున్నారన్నది నిజం. చేశారు కూడా.



నాభా జైలులో నెహ్రూ రాజీ

'నీవు స్వేచ్ఛా ప్రపంచంలో ఉంటే నేను ఎంత సంతోషిస్తానో, కారాగారంలో ఉన్నా కూడా అంతే సంతోషిస్తాను' సెప్టెంబర్ 28, 1923న మోతీలాల్ నెహ్రూ తన కుమారుడు జవాహర్‌లాల్ నెహ్రూకు రాసిన లేఖలోని చివరి వాక్యాలివి. నాభా జైలులో దుర్భర పరిస్థితుల మధ్య జవాహర్‌లాల్ నెహ్రూను చూసినా ఆయన ఈ మాట రాశారు. అయినా ఎవరినీ సాయం అడగడానికి ఆయన ఇష్టపడలేదు.స్వాతంత్ర్య సమరయోధుడు, ఢిల్లీ జేఎన్‌యూ మాజీ ఆచార్యుడు ప్రొఫెసర్ చమన్‌లాల్ చెప్పిన మాటలవి. జవాహర్ లాల్ 125వ జయంతికి చమన్‌లాల్ ఆ జైలును చూడడానికి వెళ్లారు. అక్కడ జవాహర్ కొద్దికాలం ఉన్న సంగతిని కూడా పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం మరచిపోయినట్టే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కూడా. పంజాబ్‌తో జవాహర్‌కు ఉన్న అనుబంధం గురించి చెప్పుకోవడానికి ఉన్న అవకాశాన్ని ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోలేకపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. తొలి ప్రధాని ఈ జైలులో కొన్నిరోజులు ఉన్న మాట నిజమే.

పంజాబ్ ప్రాంతంలో నాభా ఒక సంస్థానం. నాటి పాలకుడు రాజా రిపుదమన్ సింగ్. ఈయన జాతీయవాది. ఆ సంస్థానంలోకి ప్రవేశించరాదంటూ బ్రిటిష్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఖాతరు చేయకుండా వెళ్లినందుకు జవాహర్‌ను, కె. సంతానం, ఏటీ గిద్వానీ

సావర్కర్ పేరు ఎత్తితేనే ఆధునిక భారతదేశ సామరస్యానికి ముప్పు అని తెగ వాగే వామపక్ష మేధావులు దాచిన వాస్తవం ఒకటి ఉంది. అది ఆ పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు శ్రీపద్ అమృత్ డాంగే నాలుగు పర్యాయాలు క్షమాభిక్ష కోసం దరఖాస్తులు పంపారు. సావర్కర్ పదేళ్లలో ఐదు పర్యాయాలు క్షమాభిక్ష కోరితే, డాంగే ఒకే సంవత్సరంలో నాలుగుసార్లు క్షమాభిక్షకు వినతిపత్రాలు దాఖలు చేశారు. సావర్కర్ క్షమాభిక్ష కోరడం ముమ్మాటికీ సబబు. ఎంత హింస! ఎంత నరకం! అయినా అష్ఫల్ గురుకు, అజ్మల్ కసబ్‌కు, నిర్భయ కేసులో నిందితులకు ఉరి శిక్షను ఖండించిన వర్గం సావర్కర్ క్షమాభిక్ష కోరితే తప్పుపట్టడం నీచాతి నీచమైన ద్రోహం. ఒక రాజకీయ కార్యకర్తకు, ఉద్యమకారుడికి యాభయ్ ఏళ్లు శిక్ష విధించినది ఒక వలస ప్రభుత్వమన్న స్పృహ ఎందుకు రావడం లేదు. ఆ వలస ప్రభుత్వం జలియన్‌వాలా బాగ్ దురంతాన్ని రుచి చూపించినది కూడా. అండమాన్ జైలుకీ, ఆగాఖాన్ భవనానికీ (తాత్కాలిక జైలు) హస్తిమశకాంతరం ఉంటుంది. సావర్కర్ తదితరులు అనుభవించినది నిజమైన జైలు జీవితం. మిగిలినవారిది ఏకాంతవాసం. సావర్కర్‌ను క్షమాభిక్షల బోనులో నిలబెట్టే వారు ఎంత నీచులో, అందులోని రాజకీయం ఎంత దారుణమో చెప్పడానికే ఇక్కడ అందుకు సంబంధించిన కొన్ని చారిత్రక సత్యాలు ఇస్తున్నాం. కమ్యూనిస్టు నేత డాంగే సహా ఎవరినీ ఈ పేరుతో అవమానించడం ఈ వ్యాసం ఉద్దేశం కాదు. క్షమాభిక్ష కోరడం తిరోగమనం కాదు, ఒక వ్యూహం అని చెప్పడానికే. కేవలం హిందుత్వ నినాదం ఇచ్చినందుకే సావర్కర్ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను విస్మరించడం దగా అని గుర్తుచేయడానికే.

'క్షమా'రణం?

అనే మరో ఇద్దరు స్వాతంత్ర్య సమర యోధులను సెప్టెంబర్ 22, 1923న అరెస్టు చేసినట్టు జైలు గోడలకు ఉన్న శిలాఫలకంలో మాత్రం పేర్కొన్నారు. మొదట ఆ ముగ్గురిని అరెస్టు చేసి జైతు పోలీస్ స్టేషన్ సెల్‌లో కొన్ని గంటలు ఉంచి, తరువాత నాభా (పటియాలా జిల్లా) జైలుకు తీసుకుపోయారు. అక్కడ రెండువారాలు ఉంచారు. గతంలో నెహ్రూ వెళ్లిన నైనీ, గోరఖ్‌పూర్ జైళ్ల మాదిరిగా నాభా జైలులో ఆయనకు సౌకర్యాలు దొరకలేదు. తరువాత జవాహర్‌ను విడిచిపెట్టారు. 'ఇంకెప్పుడూ నాభా సంస్థానంలోకి ప్రవేశించను అని రాసిన బాండ్ పత్రాల మీద సంతకాలు చేసిన తరువాత మాత్రమే జవాహర్‌ను జైలు నుంచి విడిచిపెట్టారు' అని కూడా చమన్‌లాల్ వెల్లడించారు. నాభా జైలులో నెహ్రూ ఉన్నందున దానినొక చారిత్రక స్థలంగా గుర్తింపు తేవడానికి బియాంత్ సింగ్ అక్కడ 1992లో ఒక పిల్లల పార్కును నిర్మించారు.

జవాహర్‌తో పాటే అరెస్టయిన కె. సంతానం 'నెహ్రూతో కలిపి నంకెళ్లు' పేరుతో రాసిన జ్ఞాపకాలలో ఈ విషయం మరింత స్పష్టంగా ఆవిష్కరించారు. జవాహర్, గిద్వానీ, సంతానం ముగ్గురిని కలిపి ఒకే గొలుసుతో కట్టేశారు. ఆ గొలుసును మళ్లీ ఒక పోలీసు చేతికి కట్టారు. ఏ మాత్రం సౌకర్యాలు ఉండని ఒక బ్రాంచ్ లైన్ రైలులో నాభా తీసుకువెళ్లారు. అక్కడ జైలులోనే ఒక రహస్య స్థలంలో ముగ్గురిని వేర్వేరుగా ఉంచారు. ఆ గది 20 × 12 అడుగులు ఉంటుంది. మట్టి నేల అట. ఆఖరికి గస్తీ తిరిగే పోలీసులను కూడా వాళ్లతో మాట్లాడడం నిషేధించారు. సంతానం 1980లో కన్నుమూశారు. ఆ మట్టి అంటే నెహ్రూకు చాలా చికాకుగా ఉండేదని కూడా ఆయన రాశారు. ఆ చికాకుతోనే ప్రతి అరగంటకు చీపురు తీసుకుని నెహ్రూ అదే పనిగా ఊడుస్తూ ఉండేవారని కూడా కె. సంతానం గుర్తు చేసుకున్నారు. ఈ కథనాన్ని నెహ్రూ తన ఆత్మకథలో కూడా నమోదు చేసుకున్నారు. కేసు మరింత బలంగా ఉండడానికి అనామకుడైన ఒక సిక్కును కూడా వీరితో పాటు కోర్టులో హాజరు పరిచారని కూడా నెహ్రూ రాసుకున్నారు. తరువాత అతడి పరిస్థితి ఏమైందో తెలియదు.

'ది నెహ్రూస్: మోతీలాల్ అండ్ జవాహర్‌లాల్: విత్ ఏ న్యూ ప్రిఫేస్' పుస్తకంలో బీఆర్ నందా ఇచ్చిన వివరాల ప్రకారం అకాలీదళ్‌కు మద్దతుగా వారు నాభా సంస్థానంలో ప్రవేశించినందుకు రెండున్నరేళ్లు శిక్ష పడింది. కానీ ఎందుకో ఆ శిక్షను వెంటనే రద్దు చేశారు. ఈ కేసు విచారణ సమయంలోనే మోతీలాల్ నెహ్రూ వైస్రాయ్‌ని కలవడం కూడా నిజమే.

హిందుస్తాన్ టైమ్స్ (నవంబర్ 15, 2014, రచన: విశ్వభారతి, చండీగఢ్)

సావర్కర్ క్షమా విన

గాంధీజీకీ, సావర్కర్‌కీ ఒక సందర్భంలో జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలో దయాభిక్ష గురించి పరస్పర అభిప్రాయాలు పంచుకోవడం కనిపిస్తుంది. ఇందులో క్షమాభిక్ష కోరడం పిరికితనమనో, అది స్వాతంత్ర్య సమరయోధులకు భావ్యం కాదనో గాంధీజీ అభిప్రాయపడలేదు. స్వాతంత్ర్య భావన నుంచి వెనక్కి తగ్గడమని కూడా భాష్యం చెప్పలేదు. సావర్కర్ సోదరుల (వినాయక్ దామోదర్ సావర్కర్, గణేశ్ దామోదర్ సావర్కర్‌లు. మూడో సోదరుడు నారాయణరావు సావర్కర్‌ను గాంధీజీ హత్య నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టి చంపారు) గురించి తన 'యంగ్ ఇండియా'లో పేర్కొన్నారు. ఇవన్నీ గాంధీ ఆశ్రమ్ సేవాగ్రామ్ వారు ప్రచురించిన మహాత్మా గాంధీ సమగ్ర రచనలలో ఉన్నాయి (వాల్యూమ్‌లు 19,20).

జనవరి 18,1920న డాక్టర్ నారాయణరావ్ దామోదర్ సావర్కర్ గాంధీజీకి లేఖ రాశారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న ఖైదీలలో సావర్కర్ సోదరులను (పై ఇద్దరు గణేశ్ సావర్కర్, వీర్



సావర్కర్

బరీంద్ర

సావర్కర్) కలపలేదు అంటూ నిన్న భారత ప్రభుత్వం నుంచి నాకు సమాచారం అందింది. దీనిని ఒక టెలిగ్రామ్ ద్వారా తెలియచేశారు. రాజకీయ ఖైదీ లందరికీ క్షమాభిక్ష ఇస్తున్నప్పటికి సావర్కర్ సోదరులను మాత్రం అందులో మినహాయించాం అన్నదే దాని సారాంశం. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత బ్రిటిష్ ప్రభుత్వం రాజకీయ ఖైదీలందరికి క్షమాభిక్ష పెట్టి విడుదల చేయాలని నిర్ణయించింది. అయితే కొందరికి మాత్రం ఈ వెసులుబాటు కల్పించలేదు. 'వారిని (సావర్కర్ సోదరులు) విడుదల చేయరాదని ప్రభుత్వం నిశ్చ యించుకున్నట్టు దీనితో రూఢి అయింది. ఇలాంటి పరిస్థితులలో నేను ఎలా ముందుకు వెళ్లాలో మీ ద్వారా తెలుసుకోవాలని అనుకుంటున్నాను' అని కూడా లేఖలో డాక్టర్ నారాయణ్ సావర్కర్ కోరారు. వారు (నా సోదరులు) ఇప్పటికే అండమాన్ కారాగారంలో పదేళ్ల కఠినశిక్షను పూర్తి చేశారు. వారి ఆరోగ్యం దారుణంగా దెబ్బతిన్నది. వారు 118 నుంచి 95-100కు బరువు తగ్గిపోయారు. వారికి ఆసుపత్రిలో పెట్టే ఆహారమే ఇస్తున్నప్పటికీ ఆరోగ్యంలో మెరుగుదల ఏమీ కనిపించడం లేదు. భారతదేశంలోనే మరొక జైలుకు వారిని తరలించడం అత్యవసరం. వారిలో ఒకరి నుంచి నాకు ఇటీవలే ఒక లేఖ (ఒక నెల క్రితం) అందింది. అందులో ఈ వివరాలన్నీ ఉన్నాయి. ఈ విషయంలో ఏం చేయాలో మీరు నాకు చెబుతారని ఆశిస్తున్నాను.

వారం తరువాత లాహోర్ నుంచి గాంధీజీ జనవరి 25,1920న 'డియర్ డాక్టర్ సావర్కర్ అని సంబోధిస్తూ ప్రత్యుత్తరం రాశారు.

నీ ఉత్తరం అందింది. నేను సలహా ఇవ్వడం అంత సులభం కాదు. నీవు క్లుప్తంగా ఒక పిటిషన్ పంపితే కేసులోని వాస్తవాలు బయటకు వస్తాయి. మీ సోదరులు చేసిన చర్యలన్నీ పూర్తిగా రాజకీయపరమైనవని స్పష్టమవుతుంది. దీనితోనే ఈ కేసు ప్రజల దృష్టికి వస్తుంది. ఈ విషయమే ఇంతకు

200 మందికి క్షమాభిక్ష

భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండా సత్యాగ్రహం, అందులో నాగపూర్ సత్యాగ్రహం గురించి, ఆ సందర్భంగా జరిగిన సామూహిక క్షమాభిక్షల గురించి రాజ్‌మోహన్ గాంధీ రాసిన 'పటేల్ జీవిత చరిత్ర'లో ఉదాహరించారు. జెండా సత్యాగ్రహం పేరుతో జరిగిన ఆ నిరసనలో పాల్గొన్నవారిలో న్యాయవాదులు, డబుల్ గ్రాడ్యుయేట్లు, అధ్యాపకులు, జమిందారులు, వ్యాపారస్థులు ఉన్నారు. వీరే కాకుండా వినోబా భావే, రవిశంకర్ మహరాజ్ పాల్గొన్నారు. వినోబా అకోలా ప్రాంతంలో ఉన్నారు. అక్కడ అరెస్టయిన వినోబాతో మండుటెండలో రాళ్లు కొట్టించారు. రవిశంకర్ మహరాజ్‌తో నాగపూర్‌లో రోజుకు 25 కిలోల పిండి ఆడించారు. జైలు అధికారులు ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోకపోతే ఆ రోజుకు వారిని ఏకాంతవాసంలోకి పంపేవారు. ఖైదీలకు వడ్డించే పప్పు చెత్తాచెదారంతో ఉండేది. చపాతీలలో రాళ్లు వచ్చేవి. మరుగుదొడ్లకు తలుపులు కూడా ఉండేవి కావు. నాగపూర్ జెండా సత్యాగ్రహంలో 1,750 మంది స్వచ్ఛందంగా అరెస్టయిన మాట నిజమే అయినా అందులో 200 మంది జైళ్లలో బాధలు భరించలేక క్షమాభిక్ష కోరారు.

తి, గాంధీజీ


సన్యాల్

సచీంద్రనాథ్ సన్యాల్ 1937లో మరొకసారి అరెస్టయ్యారు. 1941లో క్షమాభిక్ష కోరుతూ వినతిపత్రం సమర్పించుకున్నారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ తదితరులంతా సచీంద్ర సన్యాల్ స్థాపించిన సంస్థ ద్వారా పోరాటం చేశారు. సన్యాల్‌ను బనారస్ కుట్ర కేసులో విచారించి శిక్ష వేసి అండమాన్‌కు పంపించారు.

ముందు రాసిన లేఖలో కూడా ఉదాహరించాను. నా పద్ధతిలో నేను కూడా ఈ విషయం కదుపుతాను అని ప్రత్యుత్తరమిచ్చారాయన. ఇందులో దయాభిక్షను గాంధీజీ తప్పు పట్టలేదని తెలుస్తుంది. అంతేకాదు, మే 26,1920 యంగ్ ఇండియా సంచికలో గాంధీజీ సావర్కర్ సోదరుల విడుదల గురించి గట్టిగానే వాదించారు.

డాక్టర్ నారాయణ్‌రావు దామోదర్ సావర్కర్‌కీ, గాంధీజీకి ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినది ఆఖరి దయాభిక్ష విన్నపం మీద అని అర్థమవుతుంది. ఆయన మొదటిసారి 1911లో దయాభిక్ష పత్రం పంపించారు. నవంబర్ 14, 1913న హోంశాఖా వ్యవహారాల సభ్యుడు రెజినాల్డ్ క్రడ్డాక్ అండమాన్ సెల్యులార్ జైలుకు వచ్చినప్పుడు కూడా ఆయన మరొక విజ్ఞాపనపత్రం అందించారు. 1914, 1918,1920లలో విజ్ఞాపన పత్రాలు పంపారు. మొత్తం ఐదు పత్రాలు.

క్రడ్డాక్‌కు ఇచ్చిన పత్రంలో అండమాన్ జైలులో ఖైదీలు అనుభవిస్తున్న యమయాతన గురించి సావర్కర్ వివరించారు.

హిందుస్తాన్ సోషలిస్ట్ రివల్యూషనరీ ఆర్మీ వ్యవస్థాపకుడు సచీంద్రనాథ్ సన్యాల్ తన ఆత్మకథ 'బందీజీవన్'లో సావర్కర్‌కు ఎందుకు క్షమాభిక్ష ఇవ్వలేదో స్పష్టంగానే చెప్పారు. 'క్షమాభిక్ష కోరుతూ సావర్కర్ ఎలాగైతే వినతిపత్రం ఇచ్చారో, నేను కూడా ఇంచుమించు అదే తరహాలో ఇచ్చాను. కానీ నన్ను విడిచిపెట్టి, సావర్కర్‌ను ఎందుకు విడిచిపెట్టలేదు? దానికి ఉన్న కారణాలలో ఒకటి– సావర్కర్ ఆయన అనుచరుల అరెస్టు తరువాత మహారాష్ట్రలో విప్లవోద్యమం అణగారిపోయింది. కాబట్టి సావర్కర్‌నీ ఆయన అనుచరులనీ విడుదల చేస్తే తిరిగి విప్లవోద్యమం చెలరేగుతుందని ప్రభుత్వం భయపడింది' అని ఆయన రాశారు. కాబట్టి సావర్కర్ క్షమాభిక్ష కోరడం, జైలులో ఉండిపోయి జీవితాన్ని వ్యర్థం చేయడం కాకుండా, బయటకు వచ్చి తిరిగి ఉద్యమించాలన్న ఉద్దేశంతోనే అన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ వాదన తప్పని వాదిస్తున్నవారు ఈ విషయం గమనించాలి. సావర్కర్ అండమాన్ జైలు నుంచి వచ్చిన తరువాత రత్నగిరి జిల్లాకే పరిమితమైనా అక్కడ సంస్కరణోద్యమం నిర్వహించారు.

అండమాన్ సెల్యులార్ కారాగారంలో ఉన్న ఖైదీలు తమ మనసులో మాట చెప్పడం, వినతిపత్రాలు సమర్పించడం ఎంతమాత్రం దోషం కాదు. అది ఒక పరాయి ప్రభుత్వం కూడా ఖైదీలకు ఇచ్చిన చట్టబద్ధమైన వెసులుబాటు. లేదా హక్కు. క్రడ్డాక్ అండమాన్ జైలు పరిస్థితులను పరిశీలించడానికి వచ్చినప్పుడు సావర్కర్ మాత్రమే వినతిపత్రం సమర్పించలేదు. మరొక నలుగురు కూడా పత్రాలు ఇచ్చారు. అరవింద్ ఘోష్ సోదరుడు, మరొక బెంగాలీ విప్లవయోధుడు బరీంద్రకుమార్ ఘోష్, 'స్వరాజ్' పత్రిక సంపాదకుడు, ప్రయాగ్‌రాజ్ ప్రాంతం వారు నందగోపాల్, హృషీకేశ్ కాన్జీలాల్ కూడా వినతులు సమర్పించారు. నందగోపాల్, కాన్జీలాల్ మొత్తం ఖైదీలందరి ఇక్కట్ల గురించి తెలియచేశారు. తాను కూడా మిగిలిన ఖైదీల వలెనే యమయాతన పడుతున్నానని, తనను భారతదేశంలోని వేరే జైలుకు తరలించాలన్న ఉద్దేశమే ప్రభుత్వానికి లేకపోతే, భారతదేశంలోని జైళ్లలో ఖైదీలు అనుభవిస్తున్న సౌకర్యాలను ఇక్కడ కల్పిస్తారని ఆశిస్తున్నాను అని నందగోపాల్ పేర్కొన్నారు.

రామ్‌ప్రసాద్ బిస్మిల్

రామ్‌ప్రసాద్ బిస్మిల్ కకోరి కుట్ర కేసు విచారణ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాభిక్ష కోసం విన్నవించుకున్నారు. అయినా బిస్మిల్‌ను ప్రభుత్వం ఉరికంబం ఎక్కించింది.

డాంగే నాలుగు లేఖలు

శిక్ష తగ్గిస్తే బ్రిటిష్ ప్రభుత్వానికి ఏజెంట్‌గా పనిచేస్తానంటూ ఒక తొలితరం కామ్రేడ్ క్షమాభిక్ష వినతిలో పేర్కొన్న సంగతి చరిత్రలో ఉంది. ఆయన పేరు శ్రీపద్ అమృత్ డాంగే. ఈయనతో పాటు నళినీ భూషణ్ దాస్ గుప్తా అనే మరొక తొలితరం కమ్యూనిస్టు కూడా అలాంటి వినతి సమర్పించారు. కానీ ఈ ఉదంతం గురించి కమ్యూనిస్టులు, వారి తాబేదారుల వంటి కొందరు కమ్యూనిస్టు చరిత్రకారులు మౌనం వహించడం దారుణం కాదా? నిజంగానే తేలు కుట్టిన దొంగల మాదిరిగా వ్యవహరించారు. కాన్పూర్ బోల్షివిక్ కుట్ర కేసు పేరుతో ఒక వివాదాస్పద ఘట్టం భారత స్వాతంత్ర్యోద్యమంలో కనిపిస్తుంది. క్షమాభిక్ష కోసం డాంగే విన్నపాలు అందించడం ఈ కేసులో భాగమే.

ఈ కేసును వివాదాస్పద కేసు అని ఎందుకు అంటారంటే, బ్రిటిష్ ప్రభుత్వాన్ని హింసామార్గంలో కూలదోసి, బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి భారత్‌ను వేరు చేయాలని కుట్ర పన్నారంటూ మార్చి 17, 1924న కొందరి మీద ప్రభుత్వం కేసు పెట్టింది. వారే శ్రీపద్ అమృత్ డాంగే, ఎంఎన్ రాయ్, ముజఫర్ అహ్మద్, నళినీ గుప్తా, షౌకత్ ఉస్మాని, సింగారువేలు చెట్టియార్, గులాం హుసేన్, అక్షయ్ ఠాకూర్. ఈ కేసుకు ముందు జరిగిన పెషావర్ కుట్ర కేసు (1922), తరువాత జరిగిన మీరట్ కేసు (1929) ఇలాంటివే. వీరిలో సింగారవేలు అనారోగ్యం కారణంగా విడుదలయ్యారు. ఎంఎన్ రాయ్ విదేశాలలో ఉన్నందున అసలు అరెస్టు కాలేదు. తనకు రష్యన్లు కాబూల్‌లో డబ్బు ఇచ్చారని గులాం హుసేన్ ప్రకటించాడు. దీనితో అతనిని క్షమించి విడిచిపెట్టారు. ముజఫర్ అహ్మద్, షౌకత్ ఉస్మాని, డాంగేలను విచారించి నాలుగున్నర సంవత్సరాలు కారాగార శిక్ష విధించారు. ఈ కేసులో తన పాత్ర, క్షమాభిక్ష కోసం వినతిపత్రాలు సమర్పించడం గురించి తరువాత డాంగే పలు విన్యాసాలకు పాల్పడ్డారు. అసలు ఆ కేసుతో డాంగేకు సంబంధం ఉన్నట్టు ప్రాథమిక సాక్ష్యాధారాలు లేనేలేవని ఆయన అనుచరులు కొందరు అడ్డంగా వాదించడం మొదలుపెట్టారు. ఈ కేసు, అందులో ఆయన క్షమాభిక్ష కోరడం వంటి అంశాలను ఆధారంగా చేసుకుని ఆయనను కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి నుంచి తొలగించే కార్యక్రమం ఎలా జరిగిందో కొందరు కమ్యూనిస్టులే ఆనాడు వెలుగులోకి తెచ్చారు. ఆ ప్రయత్నం 'డాంగే అన్‌మాస్క్స్: (ముసుగు తొలగిన డాంగే) రెప్యూడియేట్ ది రివిజనిస్ట్స్' పేరుతో వెలువరించిన 45 పేజీల చిన్న పుస్తకంతో చేశారు. 4. విండ్సర్ ప్లేస్, న్యూఢిల్లీ చిరునామాతో ఈ పుస్తకం (ఆంగ్లం) ఉంది. దీనికి ముందుమాట ఎం. బసవపున్నయ్య రాశారు. అది ఏప్రిల్ 24,1964 తేదీతో ఉంది.

డాంగే

'ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి ఏజెంట్‌గా సేవలు అందిస్తానంటూ 1924లో డాంగే రాసిన లేఖలను నేషనల్ ఆర్కైవ్స్ నుంచి సేకరించి ఇక్కడ ప్రచురిస్తున్నాం' ముందుమాట తొలి వాక్యాలు ఇవే. అంటే ఇలాంటి ఒక సమాచారం లోకం ముందు ఉంచాలన్న తపన ఇందులో సుస్పష్టం. లేఖలతో పాటు కొన్ని ఇతర అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత డాంగే చెప్పిన మాటలు– కేసులో ఆయన ఉన్నట్టు ప్రాథమిక ఆధారాలు లేవని చెప్పడం, ఆ లేఖలు ఆయన రాయలేదనీ, ఫోర్జరీ లేఖలని చెప్పడం వంటి వాటిని ఈ ముందుమాట తీవ్ర పదజాలంతో ఖండించింది. తనను జైలు నుంచి విడుదల చేస్తే, అందుకు కృతజ్ఞతగా వారికి ఏజెంట్‌గా పనిచేస్తానని దరఖాస్తులో డాంగే స్పష్టం చేశారు. ఈ వాస్తవాలనే పార్టీ సభ్యులకూ, సాధారణ ప్రజలకూ అందుబాటులో ఉంచాలని కొందరు పార్టీ సభ్యులు కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తుంది. పుస్తక ప్రచురణ ఆశయం కూడా ఇదేనని వారు చెప్పుకున్నారు. ఇలాంటి అవసరం ఎందుకు వచ్చిందో కూడా బసవపున్నయ్య ముందుమాటలో వెల్లడించారు. ఆ లేఖలు, ముందువెనుక పరిణామాలను చర్చించడానికి జాతీయ కౌన్సిల్ నిరాకరిస్తూనే ఉంది. ఎందుకు అంటే, కౌన్సిల్ పూర్తిగా డాంగే అనుయాయులతో నిండిపోయింది. డాంగే రాసిన లేఖలు నేషనల్ ఆర్కైవ్స్‌లో ఉన్నాయి. అవి నాలుగు లేఖలు. వీటి గురించీ, 1922–1927 నాటి డాంగే రాజకీయ ప్రస్థానం గురించీ బొంబాయి, మధ్య పరగణాలు, కేంద్ర ప్రభుత్వం వద్ద ఫైళ్ల కొద్దీ సమాచారం ఉంది. అయినా డాంగే వీరాభిమానులు వాస్తవాన్ని దారుణంగా తిరస్కరించారు. ఇంకొందరు మాత్రం, 'ఆ లేఖలు నిజమైనవే! కానీ 40 ఏళ్ల క్రితం రాసినవి కదా!' అంటూ వాదిస్తున్నారు. అంటే చూసీచూడనట్టు వదిలివేయాలని వారి భావన. ఇంకొందరు ఆ కాలాన్ని బట్టి అలా రాసి ఉండొచ్చునని సన్నాయి నొక్కులు నొక్కారు. కానీ బాహాటంగా మాత్రం అవి డాంగే లేఖలు కానేకావని ధంకా బజాయిస్తున్నారు. అందుకు వారు చూపుతున్న కారణం, 'వైరుధ్యాలు'. డాంగే ఇంటిపేరు 'శ్రీపద్' అని ఒక చోట, 'శ్రీపత్' అని మరొకచోట ఉన్నది. ఎవరైనా సొంత పేరును రెండు రకాలుగా రాస్తారా, కాబట్టి ఇవి డాంగేవి కావు అన్నారు. ఇంటిపేరు పదంలోని వర్ణక్రమం మారిపోయిందని చెప్పి అసలు చారిత్రక వాస్తవాన్నే మరుగు పరిచే యత్నం చేశారు. ఆ లేఖల గురించి కూడా సోదాహరణంగా తెలుసుకుందాం.

మొదటి లేఖ మే 24,1924న డాంగే రాశారు. కాన్పూర్ జిల్లా మేజిస్ట్రేట్‌ను ఉద్దేశించినది. 'నేను యునైటెడ్ ప్రావిన్స్‌కు చెందినవాడను. బొంబాయి నుంచి కాన్పూరుకు తీసుకువచ్చారు. నేను పేర్కొంటున్న కారణాలను పరిగణనలోనికి తీసుకుని నన్ను బొంబాయి ప్రాంత జైలుకు తరలించాలని అభ్యర్థిస్తున్నాను, అని ఆయన రాశారు. అవన్నీ బంధువులను, కుటుంబ సభ్యులను చూసుకునే అవకాశం ఇక్కడ లేదు వంటి కారణాలే.

రెండో లేఖ మే 26,1924న రాశారు. ఇది నళినీభూషణ్ దాస్ గుప్తాతో కలసి రాశారు. మేము ఇకపై ఎలాంటి అరాచక కార్యకలాపాలకు పాల్పడబోమని హామీ ఇస్తున్నాం. కాబట్టి మా విన్నపాన్ని మన్నించి బొంబాయి లేదా సమీపంలోని ఎరవాడకు పంపవలసిందని ఇందులో సుస్పష్టంగానే ఆయన రాశారు.

మూడో లేఖలో (ఆగస్ట్ 1, 1924)లో శిక్ష తగ్గించమని తాము చేసుకున్న విన్నపాన్ని దయతో పరిశీలించాలని కోరారు.

నాలుగో లేఖలో (నవంబర్ 19, 1924) మళ్లీ తమ శిక్షాకాలం తగ్గించమంటూ చేసిన విన్నపమే ఉంది. ★

ఏ కష్టమైనా నీకు తలవంచుతుంది

మొదట ఎంత
ఎక్కువ శ్రమిస్తే
పిదప అంత
విశ్రాంతి దొరుకుతుంది

కాలం విలువ తెలియని
అయోగ్యులు
కలికాలమంటూ
తప్పించుకుంటారు

మన గతాన్ని
వెక్కిరించే మూర్ఖులు
ఋషి పరంపరను
తెలుసుకోలేని అయోగ్యులు.

మన దేశ నాగరికతను
ద్వేషించడం ద్రోహం
ఆ మూలాలలోంచే
మన స్వరూపాలు వచ్చాయి.

తూర్పున వికసించిన
నల్ల కలువలం మనం
తెలుపుపై వ్యామోహంతో
పశ్చిమంవైపు చూస్తాం.

నీళ్లలా జారే మన
మనస్తత్వాలు
జల్లెడలో పట్టే
సిద్ధాంతాలలో నిలువవు

కులాల ముసుగుల
పదవులు పంచుకుంటారు
మతాలను ద్వేషిస్తున్నట్లు
నటిస్తారు.

కొన్ని మతాలను
ద్వేషిస్తూ
సమాజాన్ని
వర్గాలుగా చీలుస్తారు.

స్వర్గ నరకాలను
ఎగతాళి చేస్తూ
మరోమాయా
ప్రపంచంలో విహరిస్తారు.

రాతి ముక్కలో
దైవత్వం దర్శించండి
మీ హృదయం
విస్తరిస్తుంది.

నీ హృదయంలో
దృఢత్వముంటే
ఏ కష్టమైనా
నీకు తలవంచుతుంది

ముడుచుకుపోయే
మనిషికి
మొగ్గ పువ్వుగా
విచ్చుకోవడమే ఆదర్శం.

మహనీయుల
త్యాగాల విలువ
మాతృభూమితో
వ్యాపారం చేసేవారికి తెలియదు.

అమృతధారలు
అందిస్తుంది గో సంస్కృతి
ప్రేమతత్వాన్ని
పంచుతుంది భూమి.

విలువ తెలియని
విప్లవ ఘోషలు
ఆ అరుపులు ఆర్భాటాలకు
మాత్రమే పరిమితమయ్యాయి

మన పార్టీలు
శాశ్వతంగా ఉండాలంటే
శ్రమజీవులు నిత్యం
శ్రామికునిగానే బతకాలి

- సింగంపల్లి

ప్రశాంతంగా ఉండే ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో ఉన్నట్టుండి అల్లర్లు చెలరేగి, మారణహోమం జరగడంతో యావత్ భారతదేశం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. మైతేయిలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని నిరసిస్తూ కుకీ, నాగా తెగల వారు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. వీరిని ఎదుర్కొనేందుకు మైతేయిలు ప్రతిదాడులు ప్రారంభించారు. ఈ అల్లర్లలో సుమారుగా 98 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికిపైగా గాయపడ్డారు. సుమారు 1700 ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి (జూన్ 6 నాటికి). కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుతున్నారు.

మణిపూర్ హింస: వేర్పాటువాదుల

మైతేయిలను షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ)ల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మణిపూర్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే ఈ హోదా అనుభవిస్తున్న తెగలవారు అల్లర్లకు తెగబడ్డారు. కుకీలు కత్తుల తోనూ, నాగాలు ఏకే 47లతోనూ విరుచుకుపడ్డారు. ఈ అల్లర్ల వెనుక వేర్పాటువాదులు కూడా ఉన్నారనేది సుస్పష్టం. మే 3న మొదలైన ఆందోళనలు మరునాటికే హింసాత్మకంగా మారిపోయాయి. మణిపూర్, చురాచాంద్‌పూర్, ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, టెంగ్నోపాల తదితర ప్రాంతాలకు విస్తరించింది. కుకీలు అధికంగా ఉండే ప్రాంతంలో మైతేయిలు స్వల్ప మొత్తంలో జీవిస్తుంటారు. ఆయా ప్రాంతాలలో మైనార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. కొన్నిచోట్ల మొత్తం గ్రామాలనే తగులబెట్టారు.

అల్లర్లు ప్రారంభం కాగానే అప్రమత్తమైన మణిపూర్ .. ఎక్కడికక్కడ పోలీసు బలగాలను మోహరించి 144 సెక్షన్ విధించింది. జిల్లా మెజిస్ట్రేట్లకు 'కనిపిస్తే కాల్చివేత' ఉత్తర్వులు జారీ చేసే అధికారాన్ని అప్పగించింది. ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. సైన్యం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించింది. ఆర్మీ డ్రోన్లు, హెలికాప్టర్లు మణిపూర్‌ను జల్లెడ పట్టాయి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం అప్పటికప్పుడు స్పందించి పారా మిలటరీ బలగాలను మోహరించి పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చింది. ఎంతగా పరిస్థితిని చక్కదిద్దినా కూడా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అక్కడ జనజీవనం ఇంకా సాధారణ స్థితికి చేరుకోలేదు. ఇప్పటికీ కొన్ని చోట్ల కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆందోళనాకారులు లోయకు వెళ్లే హైవేను దిగ్బంధం చేయడంతో వస్తుసేవల పంపిణీ నిలిచిపోయింది. మణిపూర్‌లోకి లారీలను నడిపేందుకు డ్రైవర్లు విముఖత ప్రదర్శించడంతో పెట్రోల్, డీజిల్ సహా పలు నిత్యావసరాలకు కొరత ఏర్పడింది. ఫలితంగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. లీటర్ పెట్రోల్‌ను బ్లాక్ మార్కెట్‌లో రూ. 200 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వచ్చింది. అత్యవసర మందులకు కొరత ఏర్పడింది. గతంలో కిలో బియ్యం రూ. 30 ఉండగా ప్రస్తుతం రూ. 60కి పెరిగింది. కిలో ఉల్లిపాయల ధర రూ. 35 నుంచి రూ. 70కి చేరుకుంది.

అమిత్‌షా పర్యటనతో కదలిక

మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఉద్రిక్తతలను చల్లార్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా రంగంలోకి దిగారు. మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించారు. చురాచంద్ పూర్ జిల్లాలోని స్థితిగతులను ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్, ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. భయభ్రాంతులకు గురైన ప్రజలకు ధైర్యం చెప్పారు. చెప్పుడు మాటలను గానీ, ఎటువంటి వదంతులను గానీ నమ్మవద్దని అన్నారు. మైతేయి, కుకీ, నాగా వర్గాల వారు తొందరపడొద్దన్నారు. ఈ అల్లర్లకు కారణమైన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అమిత్ షా మీడియా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు. జరిగిన ఆస్తి, ప్రాణ నష్టాలకు ఏ విధమైన పరిహారం అందించాలన్న విషయంపై చర్చించారు. అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ. 10 లక్షలు నష్టపరిహారం ప్రకటించాయి. వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పెట్రోల్, గ్యాస్, రైస్, నిత్యావసర వస్తువులకు కొదవ రానీయకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. కుకీ, మైతీ వర్గాలతో పాటు ఇతర పౌరసమాజ సంస్థలతోనూ తాను మాట్లాడానని, అందరూ శాంతికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. లైసెన్సు లేని ఆయుధాలను తక్షణం అప్పగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమస్యకు మూలమేంటి?

ఈశాన్యంలోని మణిపూర్ మన దేశానికే విలువైన రాష్ట్రంగా ప్రఖ్యాతి పొందింది. ఈ రాష్ట్రం భౌగోళికంగా ఎంతో ప్రత్యేకంగా కనిపిస్తుంది. లోయ, కొండ ప్రాంతాలని.. రెండు విభాగాలుగా ఉంటుంది. మధ్యలో ఉన్న ఇంఫాల్ లోయ ప్రాంతం అత్యంత సారవంతమైనది. కేవలం 10 శాతం ఉన్న ఈ భూభాగంలో రాష్ట్రంలోని దాదాపు తొంభై శాతం ప్రజలు నివసిస్తున్నారు. వీరంతా మైతేయిలు (మెయిటీలు). రాష్ట్రంలో వీరి జనాభా దాదాపు 53 శాతం. రాష్ట్రంలోని 60 మంది శాసనసభ్యుల్లో ఇక్కడ నుంచే 40 మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక మిగిలిన కొండప్రాంతాల్లో కుకీ, నాగాలతో పాటు మిజో, జోమీ, హమర్ తదితర 30కు పైగా ఆదివాసీ తెగలున్నాయి. రాష్ట్రంలో మొత్తం 16 జిల్లాలుండగా ఐదు జిల్లాల్లో మైతేయి తెగవారు అధికంగా ఉన్నారు. మైతేయిలు లోయ ప్రాంతంలో తప్ప రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేయడం, నివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. వారికి ఆదివాసీ రిజర్వేషన్లు లేకపోవడంతో కొండ ప్రాంతాల్లో భూములు కొనే సౌలభ్యం లేదు. అయితే కొండ ప్రాంతాల వారు మాత్రం తాము నివసించే ప్రాంతాలతో పాటు లోయలోని భూములను కొనవచ్చు. దీంతో తమను కూడా షెడ్యూల్డ్ తెగలుగా పరిగణించి రిజర్వేషన్లు ఇవ్వాలని మైతేయిలు కోరుతున్నారు. ఇందుకోసం చాలా కాలంగా పోరాడుతున్నారు. వాస్తవానికి 1948 కన్నా ముందు మైతేయిలను గిరిజనులుగా

పరిగణించేవారు. ఆ తర్వాత హోదా తొలగించడంతో సమస్యలు వచ్చాయి. తాము రిజర్వేషన్లు కొత్తగా అడగడం లేదని, గతంలో ఉన్నవాటిని తిరిగి ప్రవేశపెట్టాలని మాత్రమే కోరుతున్నామని మెయిటీ నాయకులు చెబుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా మూడు తెగల వాళ్లున్నారు. కుకీ, నాగా, మైతేయీ.. వీరితో పాటు కుకీ ఫంగల్ అన్న చిన్న తెగ కూడా ఉంది. కుకీ, నాగా తెగల ప్రజలంతా క్రైస్తవులు. వారిని ఎస్టీలుగా పరిగణిస్తు న్నారు. మెజార్టీ తెగ ప్రజలు మైతేయీలు. వీళ్లంతా హిందువులు. ముస్లిం మతంలోకి మారిన వారిని మైతీ పంగల్ అంటారు. ఈ వివాదాన్ని మతపరమైన అల్లర్లుగా చిత్రీకరిం చేందుకు కొన్ని వర్గాలు ప్రయత్ని స్తున్నాయి. దీంతో సమస్యను మతం కోణంలో చూపించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి.

కుట్రలో భాగమేనా?

మణిపూర్‌లో మహిళలు, పిల్లలు సహా అమాయక ప్రజలను కవచాలుగా వాడుకొని గ్రామాలపై దాడులు చేయాలన్న వేర్పాటువాదుల కుట్రను సైన్యం బయటపెట్టింది. వేర్పాటువాదల కమ్యూనికేషన్ వ్యవస్థలోకి సైన్యానికి చెందిన 'స్పియర్‌కోర్ కమాండ్' ప్రవేశించి వారి సంభాషణ లను పరిశీలించింది. భద్రతా దళాలను అడ్డుకు నేందుకు అమాయక పౌరులను వాడుకొని మే 27 నాటికి ఓ గ్రామాన్ని ధ్వంసం చేయాలనే కుట్రపై వారు మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో పిల్లలు, మహిళలు మరణిస్తే.. సైన్యానికి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని భావించారు. అంతేకాదు, ఆ వేర్పాటువాదుల వద్ద తగినన్ని ఆయుధాలు కూడా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే రాష్ట్రంలో నెలకొన్న అస్థిరతను వాడుకుని చాలా వేర్పాటువాద సంస్థలు ప్రజలను భయభ్రాంతుల్ని చేయాలని ప్రయత్నిస్తు న్నాయి. భారత సైన్యం కొందరు వేర్పాటువాదులను అరెస్టుచేసింది కూడా.

కోర్టు ఆదేశంతో..

మైతేయీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర గిరిజన శాఖకు ప్రతిపాదన చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించ డంతో మణిపూర్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వొద్దని గిరిజన తెగలు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా కుకీ, నాగాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మైతేయీలకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు తమకు ఉద్యోగాల వాటా తగ్గిపోతుందన్నది వారి వాదన. కొన్ని వారాల ముందు చురచంద్ర పూర్‌లో సీఎం బీరెన్‌సింగ్ పర్యటనకు వ్యతిరేకంగా అక్కడ గిరిజన సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఆయన సమావేశ ప్రాంగణానికి నిప్పు పెట్టాయి. మైతేయీల రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి ఈ జిల్లానే కేంద్ర స్థానం కావడం గమనార్హం. మరోవైపు రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించ డంతో కొండలపై నివాస మున్న వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పునరావాసం కల్పించకుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తం చేశారు. దీనికి తోడు రిజర్వేషన్ల అంశం తెరపైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. మణిపూర్ ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ (ఏటీఎం ఎస్‌యూ) పిలుపు తర్వాత అల్లర్లు తీవ్రమయ్యాయి

వలసల సంగతేంటి?

మయన్మార్‌లో జరుగుతున్న అల్లర్లతో మణిపూర్ లోకి అనేక మంది మయన్మార్ వాసులు ఆశ్రయం కోసం వచ్చారు. అలాగే బంగ్లాదేశ్ నుంచి కూడా చాలా కాలంగా వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు ఐదు వేల మంది వచ్చి ఉంటారని అంచనా. అయితే ఈ ముసుగులో మయన్మార్ కుకీలు సైతం రాష్ట్రానికి వస్తున్నారని మైతేయీలు ఆరోపిస్తున్నారు. వీరి రాకను అడ్డుకోవడంతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలతో చర్చించి సమస్యకు పరిష్కారం దిశగా ప్రయత్నిస్తే మేలని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు. వాస్తవానికి మైతేయీలకు కుకీ, నాగాలకు మధ్య గత పదేళ్ల నుంచి సన్నిహిత సంబంధాలు లేవు. మణిపూర్‌లోని కొన్ని ప్రాంతాలను మహానాగాలింలో చేర్చాలని నాగా సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. నాగాలకు, కుకీలకు మధ్య కూడా వైరం ఉంది. అయితే మైతేయీలకు రిజర్వేషన్ అంశంపై రెండు వర్గాలు కలసిపోయాయి.

విదేశీ శక్తుల హస్తం

మణిపూర్ కొండ ప్రాంతాల్లో కుకీలు, నాగాలు దశాబ్దాలుగా గంజాయి సాగు చేస్తూ బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాలకు పంపిస్తూ అక్కడ ఐఎస్ఐ ఏజెంట్లకు అమ్ముతున్నారు. ఐఎస్ఐకి డబ్బులు సమకూరే మార్గాలలో మణిపూర్‌లో కుకీలు ఉంటున్న అడవులు ఒక మార్గం. మరోవైపు బంగ్లాదేశ్, బర్మా నుంచి వచ్చే కుకీలకు నకిలీ ఆధార్ కార్డులు సమ కూరుస్తున్నారు. విదేశీ శక్తులు అటవీ ప్రాంతాలను ఆక్రమించుకోవడంతో మణిపూర్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మాదక ద్రవ్యాలపైన పోరాటంలో భాగంగా ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ అవలంబిస్తున్న కఠిన వైఖరి ఈ వర్గాలకు మింగుడు పడటం లేదు.

40 మంది తిరుగుబాటుదారుల హతం

మణిపూర్‌లో అల్లర్లు కొనసాగుతున్న సమయం లోనే 40 మంది వేర్పాటు వాదులను హతమార్చినట్లు ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ప్రకటించారు. ఆయన తిరుగుబాటుదారులను ఉగ్రవాదులతో పోల్చారు.

'వారు సాధారణ పౌరులపై దాడికి దిగుతున్నారు. గ్రామాల్లో ప్రవేశించి ఇళ్లకు నిప్పు పెడుతున్నారు. ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా బలగాల సాయంతో వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. వాళ్లని కుకీ మిలిటెంట్లుగా పరిగణించలేం.

వాళ్లంతా ఉగ్రవాదులు. నిరాయుధులైన సాధారణ ప్రజలపై కాల్పులకు తెగబడుతున్నారు' అని వివరించారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఘంటికలు మోగుతున్నాయి. గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీల కార్యాచరణ వేగవంతమవుతోంది. అధికార భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తోపాటు ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్‌లు కూడా తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. పైగా.. ఇదే సమయంలో వచ్చిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను 'ఎవరికి వారే.. యమునా తీరే' అన్న రీతిలో ఏ పార్టీకి ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాయి. ప్రధానంగా ప్రభుత్వం 21 రోజుల కార్యాచరణను ప్రకటించి అధికార యంత్రాంగం, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటోంది. ఫలితంగా అధికార పార్టీ ఆ క్రెడిట్ తనకు దక్కేలా చూసుకుంటోంది. ఇటు-బీజేపీ కూడా 'రివర్స్ గేర్' పేరుతో ప్రభుత్వం రూపొందించిన రోజువారీ ఉత్సవాల కార్యాచరణకు కౌంటర్ ఇస్తోంది.

రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకుని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఒక్కరోజు ఒక్కో శాఖ తరఫున వేడుకలు నిర్వహించాలని కార్యాచరణ రూపొందించిన అధికార బీఆర్ఎస్‌కు.. బీజేపీ తన నిరసనలతో షాకిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొడుతున్నామని ప్రకటిస్తోంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ పాలనలో ఏ విధంగా దెబ్బతిన్నదనే అంశంపై ఆయా రంగాల వారీగా వివరించడంతో పాటు వినూత్న రూపాల్లో నిరసనలు తెలుపుతోంది కమలదళం. ప్రభుత్వం విజయోత్సవం పేరుతో ఆయా శాఖల వారీగా నిర్వహిస్తోన్న కార్యక్రమాలను దమ్మీ చేసే ఉద్దేశంతో ఆయా శాఖల వైఫల్యాలను ఎండగడుతోంది.

సీఈసీ కార్యాచరణ

తెలంగాణలో 2018 డిసెంబర్ 7న ఎన్నికలు జరిగాయి. వచ్చే ఏడాది జనవరి16 నాటికి అసెంబ్లీకి గడువు ముగిసిపోతుంది. దీనికి అనుగుణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికల ప్రక్రియలను మొదలు పెట్టేసింది. దేశంలోని ఐదు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు, ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను అప్రమత్తం చేసింది. ఎన్నికల వ్యవహారానికి సంబంధించిన కార్యకలాపాలు మొదలెట్టేయాలని ఆదేశాలు జారీచేసింది. మిజోరాం అసెంబ్లీ గడువు ఈ ఏడాది డిసెంబర్ 17వ తేదీన ముగియనుండగా, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 3వ తేదీన, మధ్యప్రదేశ్ అసెంబ్లీకి జనవరి 6వ తేదీన, రాజస్తాన్ అసెంబ్లీ గడువు జనవరి 14వ తేదీన ముగియనుంది. వీటితో పాటు తెలంగాణలో కూడా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ మేరకు జూన్ 2వ తేదీన ఆయా రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులు, ప్రధాన కార్యదర్శులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

అంతేకాదు, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను ఎన్నికల సంఘం ప్రారంభించింది. 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత కలిగిన వారు బూత్ లెవల్ అధికారుల వద్ద దరఖాస్తు పూర్తి చేయాలి. జూన్ 24వ తేదీ నుంచి జూలై 24 తేదీ వరకు ఓటరు కార్డులపై ఫోటోల మార్పిడి, పోలింగ్ కేంద్రాల బౌండరీల నిర్ధారణ చేయనున్నారు. జూలై 25 నుంచి 31వ తేదీ వరకు నమూనా ఓటరు జాబితా రూపొందిస్తారు. ఆగస్టు 2వ తేదీన ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేయనుంది. ఆగస్టు 31వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ముసాయిదా జాబితాపై అందిన ఫిర్యాదులను సెప్టెంబర్ 22వ తేదీ వరకు పరిష్కరిస్తారు. ఓటర్ల తుది జాబితా విడుదల కోసం సెప్టెంబర్ 29వ తేదీ వరకు ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకుంటారు. కమిషన్ అనుమతి లభించగానే అక్టోబర్ 4వ తేదీన ఓటర్ల తుదిజాబితా విడుదలవుతుంది. ఎన్నికల నిర్వహణపై రాష్ట్రస్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనుంది. జూన్ 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈసీ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. ఓటర్ల నమోదు మొదలుకొని పోలింగ్, ఓట్ల లెక్కింపువరకూ ఎన్నికల ప్రాసెస్‌పై శిక్షణ కొనసాగింది. ఇక మూడు సంవత్సరాలు ఒకే దగ్గర పని చేస్తున్న అధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది.

బాంబు పేల్చిన కేటీఆర్

ఎన్నికల కమిషన్ పోలింగ్ సంబంధిత ఏర్పాట్లలో నిమగ్నం కావడంతో రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల గోదాలోకి దూకేశాయి. సరిగ్గా ఇదే సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు, మంత్రి తారకరామారావు ఓ బాంబు పేల్చారు. రెండు నెలల్లోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయని ప్రకటించారు. అంతేకాదు..ఈ విషయం ప్రతిపక్షాలకు కూడా తెలుసునని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి తెలంగాణలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయని యేడాది క్రితం నుంచే ప్రచారం జరిగింది. దాదాపు ఆరు నెలల ముందుగానే సీఎం కేసీఆర్ అసెంబ్లీని రద్దు చేసి, ముందస్తు ఎన్నికలకు వెళ్తారని నిన్నా మొన్నటి దాకా ప్రచారం జరిగింది. గతంలో తెలంగాణ తొలి అసెంబ్లీని ఏడు నెలల ముందుగానే కేసీఆర్ రద్దు చేసి, ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. ప్రతిపక్షాలు కనీసం ఎన్నికలకు సమాయత్తం కూడా కాకముందే.. కేసీఆర్ అత్యంత వ్యూహాత్మకంగా ఈ ఆలోచనను అమలు చేశారు. ఈ పరిణామంతో ప్రతిపక్షాలు ఓ రకంగా బిత్తరపోయాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికలకు పూర్తిస్థాయిలో

సన్నద్ధం కాలేదు. ఈ పరిస్థితులను ఒడిసి పట్టుకున్న కేసీఆర్.. ముందస్తు ఎన్నికల బాంబు పేల్చి విజయ వంతమయ్యారు.

ముందుస్తు ఎన్నికలు లేనట్టే!

వాస్తు, జాతకాలను పూర్తిస్థాయిలో నమ్మే కేసీఆర్.. ముందస్తు సెంటిమెంట్‌ను కూడా బాగా నమ్ముతారు. అంతేకాదు, అధికారంలో ఉన్న కారణంగా ప్రతిపక్షాలు కుదురుకునే లోపు ఎన్నికలు నిర్వహించి తన వ్యూహాలు అమలు చేసి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉండేలా పరిస్థితులను మలచుకోవడం సాధ్యమవుతుందన్నది కేసీఆర్ ఆలోచన. అందుకే మొదటిసారి అసెంబ్లీని ముందుగానే రద్దు చేసి ఎన్నికలకు వెళ్లారు. ఆ వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేసి రెండోసారి అధికారం చేజిక్కించుకున్నారు. అయితే, ఈసారి కూడా అలాగే చేయాలని కేసీఆర్ కొంతకాలంగా సమయం కోసం వేచి చూస్తున్నారని అంటున్నారు. కానీ, 2018 నాటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు తేడా ఉంది. ఈసారి బీజేపీగానీ, కాంగ్రెస్‌పార్టీ గానీ గతంలో అనుభవం నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాయి. రెండు పార్టీలు క్షేత్ర స్థాయిలో తమ బలాన్ని, బలగాన్ని పరీక్షించుకుంటున్నాయి. అంతే కాదు, ప్రభుత్వంపైనా ఎప్పటికప్పుడు దుమ్మెత్తిపోస్తూ.. సర్కారు నిర్ణయాల్లోని లోపాలను ఎత్తి చూపు తున్నాయి. అయినా ముందస్తుకు వెళితే విజయం తమదే అన్న ధ్యాసలో కేసీఆర్ ఉన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

అయితే, అంతకుమించి ఈసారి రాజ్‌భవన్‌తో ప్రభుత్వం వైరం మరింత పెంచుకుంది. కేంద్రంలో అధికారంలోఉన్న బీజేపీతోనూ సై అంటే సై అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రెండోసారి అధికారం లోకి వచ్చినప్పటి నుంచీ తెలంగాణ గవర్నర్‌తో సంబంధాల విషయంలో వైరం నెలకొంది. అయినా, గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చాలారోజుల పాటు పెద్దగా బయటపడలేదు. తనదైన శైలిలో, తన కార్యకలాపాలు తాను నెరవేర్చుకుంటూ వచ్చారు. ఈ క్రమంలోనే గవర్నర్‌కు పార్టీతో లింకు పెట్టడం, రాజ్‌భవన్ గౌరవాన్ని తగ్గించేలా విమర్శలు చేయడం వంటివి బీఆర్ఎస్ నేతలు చేశారు. ప్రభుత్వ పెద్దలు..పరిస్థితులు చక్కదిద్దుకునే ప్రయత్నం చేయలేదు సరికదా.. ఆ నిప్పుకు మరింత ఆజ్యం పోశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ అసెంబ్లీని రద్దు చేస్తే గవర్నర్ సిఫారసుతో రాష్ట్రపతి పాలన అమలు చేసే ప్రమాదం ఉందన్న విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రహించారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అదే జరిగితే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముందస్తు కాకుండా.. అసెంబ్లీ గడువు ముగిసిన తర్వాత మరో ఐదు నెలల అనంతరం జరిగే అవకాశముంది. అదే జరిగితే ఇప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రాబల్యం దాదాపు సగానికి పైగా తగ్గే ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ మధ్యకాలంలో ప్రతిపక్షాలు.. అధికార పార్టీతో సమానంగా కార్యా చరణ రూపొందించుకోవడానికి, కార్యకలాపాలు నిర్వర్తించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కారణంగా ప్రతిపక్షాల సభలపై గానీ, ప్రచార ర్యాలీలపై గానీ ఆంక్షలు విధించే అవకాశం ఉంది. అధికార యంత్రాంగం అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేసే వెసులుబాటు ఉండటం దీనికి కారణం. అందుకే కేసీఆర్ ముందస్తుకు వెళ్లే సాహసం చేయలేదంటున్నారు.

అయితే, ముందస్తు సెంటిమెంట్‌ను బలంగా నమ్మే కేసీఆర్.. రాష్ట్రపతి పాలన దిశగా అవకాశం లేని విధంగా ముందుకు వెళ్లాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ దిశగానే.. న్యాయ, రాజ్యాంగ నిపుణులతో సమాలోచనలు సాగిస్తు న్నారని, కొంతకాలంగా ఇదే అంశంపై సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారని చెబుతున్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను ఇందులో భాగంగానే అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో రెండు నెలల్లో ఎన్నికలు అనేది హాట్ టాపిక్ అయినా టెక్నికల్‌గా చూస్తే.. జూలైలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉండదు. ఎందుకంటే కేంద్ర ఎన్నికల సంఘం ఇంత తొందరగా ఎన్నికలు నిర్వహించే దిశగా ఆ స్థాయిలో వేగంగా ప్రయత్నాలు ప్రారంభించలేదు. పోనీ.. ఆగస్టులో ఉండొచ్చా? అనుకుంటే, అలాంటి వాతావరణం కూడా కనిపించడం లేదు. కాబట్టి కేటీఆర్ కావాలనే ప్రతిపక్షాలు ఉలిక్కిపడేలా చేశారనే చర్చ జరుగుతోంది. ఇదివరకే ముందస్తు ఎన్నికల అంశంపై మాట్లాడిన సీఎం కేసీఆర్.. అక్టోబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చూచాయగా చెప్పారు. అంటే కేసీఆర్ చెప్పినట్లు ఇంకా 5 నెలల సమయం ఉంది. అందువల్ల ప్రతిపక్షాలు కూడా ఎన్నికల ప్రచారానికి, పొత్తులు, ఎత్తుల కోసం నెమ్మదిగా వ్యూహాలు వేసుకుంటున్నాయి. అక్టోబర్-డిసెంబర్ మధ్య ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండేలా చూసుకుంటున్నాయి. అభ్యర్థుల ఖరారు, ప్రచారానికి ఇప్పటికే కసరత్తు ప్రారంభిం చాయి.

మరి.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వ్యవహారంపై ఎవరి అంచనాలు నిజమవుతాయో, ఎవరి వ్యూహాలు ఫలిస్తాయో, ఎవరి ఆలోచనలు బెడిసి కొడతాయో వేచి చూడాల్సిందే!

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

ఉచితాలతో రాష్ట్రం

తెలుగుదేశం పార్టీ ఇటీవల నిర్వహించిన మహానాడులో 2024 ఎన్నికల్లో గెలుపునకు తొలిదశ మానిఫెస్టో ప్రకటించి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేసింది. ఇది ఓటర్లను కొనుగోలుచేసే ప్రకియకు మరింత కొనసాగింపు. ఎన్‌టీఆర్, చంద్రబాబు, రాజశేఖరరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి నుంచి మరల నేటి చంద్రబాబు వరకు అందరూ సంక్షేమం పేరుతో పలురకాల పథకాలు ప్రకటించి ఓటర్లను ఆకర్షితులను చేస్తున్నారు. ఈ పథకాలు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నా పార్టీలు మాత్రం పట్టించుకోక పోటీలు పడి పథకాలు ప్రకటిస్తున్నాయి. అసలే లోటు బడ్జెట్‌తో ప్రారంభమైన విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ఈ పథకాలు మరింత ఆర్థిక భారంగా మారాయి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం చాలక అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు.

2014 నాటికి లక్ష కోట్లు అప్పులుండగా, చంద్రబాబు అయిదేళ్లలో లక్షన్నర కోట్లు అప్పు చేయడంతో మొత్తం రూ.2.50 లక్షల కోట్ల భారం పడింది. నవరత్నాల పేరుతో నగదు పంపిణీ పథకాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ఈ నాలుగేళ్లలో దాదాపు 7.50 లక్షల కోట్లు అప్పులు చేసినట్లు ఆర్థికవేత్తలు చెబుతున్నారు. అలా రాష్ట్ర అప్పులు రూ.10 లక్షల కోట్లకు చేరాయంటున్నారు. దీనిపై ఏటా చెల్లించాల్సిన వడ్డీనే సుమారు రూ.50 వేల కోట్లట. ఇప్పుడు చంద్రబాబు ప్రకటించిన పథకాలతో మరింత ఆర్థికభారం పడనుంది. ఈ ఉచిత పథకాలతో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా ఆదాయం పెరగక, అప్పుల సుడిగుండంలో కూరుకుపోతోంది.

నగదు పంపిణీ పథకాలు

టీడీపి అధినేత చంద్రబాబునాయుడు రాజమండ్రి మహానాడులో తమ తొలి మ్యానిఫెస్టోగా భవిష్యత్తుకు గ్యారంటీ పథకం కింద ఆరు పథకాలను ప్రకటించారు. మహాశక్తి పథకం కింద నాలుగు పథకాలను ప్రకటించారు. ఇందులో ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద చదువుకుంటున్న పిల్లల తల్లులకు రూ.15 వేలు ఇస్తామన్నారు. పిల్లలు ఎంతమంది ఉన్నా ఈ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ప్రకటించారు. యువగళం పథకం కింద నిరుద్యోగ యువతకు 'యువగళం నిధి' పేరుతో నెలకు రూ.3 వేలు చొప్పున, 'అన్నదాత' పథకం కింద రైతులకు ఏడాదికి రూ. 20 వేలు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇవన్నీ నగదు పంపిణీ పథకాలే. ఇవే ఈ చర్చకు కారణం.

పేర్లు మార్పు

టీడీపీ ప్రకటించిన ఈ పథకాల్లో చాలావరకు గతంలో అమలు చేసినవే ఉన్నాయి. పాతవాటికి పేర్లు మార్చి కొన్నిటిని ప్రకటించారు.

'ఆడబిడ్డ నిధి' పథకం వైఎస్ఆర్ చేయూత పథకం రెండూ ఒకలాంటివే. వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు వయస్సున్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఏడాదికి రూ.18,750 చెల్లిస్తున్నారు. రెండేళ్లుగా ఒసీలకు కూడా ఏడాదికి రూ.15 వేలు చెల్లిస్తున్నారు. ఇప్పుడు టీడీపీ 'ఆడబిడ్డ నిధి' పథకం కింద నెలకు రూ.1,500 చెల్లిస్తామంటున్నారు. వైఎస్ఆర్ చేయూత పథకంలో లబ్ధి చేకూరని వారిని కూడా టీడీపీ తన పథకంలో చేర్చింది. 18-59 ఏళ్ల మధ్య వయసుగల మహిళలందరికీ నెలకు రూ.1,500 ఇస్తామని చదువుకునే పిల్లల తల్లులకు 'తల్లికి వందనం' పథకం కింద ప్రకటించిన రూ.15 వేలు వైసీపీ 'అమ్మఒడి' పథకమే. అయితే 'అమ్మఒడి' కింద ఒకరికే లబ్ధి చేకూరగా కుటుంబంలోని పిల్లలందరికీ వర్తింపచేస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. వైసీపీ ప్రవేశపెట్టిన 'రైతు భరోసా' పథకం లాంటిదే టీడీపీ ప్రకటించిన 'అన్నదాత' పథకం. 'రైతు భరోసా' కింద రూ.7,500 మాత్రమే చెల్లిస్తుండగా టీడీపీ దానిని తన హామీలో రూ. 20 వేలకు పెంచింది.

లక్షల కోట్లు పంపిణి

వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పథకాల కోసం ఏటా రూ.50 వేల కోట్లకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపింది. గత నాలుగేళ్లలో మొత్తం రూ.2 లక్షల కోట్లు చెల్లించినట్లు ముఖ్యమంత్రి జగనే స్వయంగా చెప్పారు. ఈ ఏడాది మరో రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.2.50 లక్షల కోట్లు ఉచిత పథకాల కింద ఖర్చుచేసినట్లు. నాలుగేళ్లలో ఖర్చయిన రూ.2 లక్షల కోట్లు అప్పనుకుంటే పాత అప్పులు రూ.2.50 లక్షల కోట్లు కలిపి మొత్తం రూ.4.50 లక్షల కోట్లు మాత్రమే అప్పు ఉండాలి. కానీ ఆ అప్పు రూ.10 లక్షల కోట్లకు చేరడమే వింత. అంటే రూ.5.50 లక్షల కోట్లు ఏమయ్యాయో ప్రభుత్వం లెక్క చెప్పాలి. కొత్తగా వచ్చే ప్రభుత్వంపై లక్షల కోట్ల అప్పు, దాని వడ్డీ భారం తీవ్ర ప్రభావాన్ని

వేల్లూరు జయప్రకాష్ నారాయణ
ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు,
కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ.

చూపనున్నాయి. ప్రభుత్వానికి మద్యం ద్వారానే ఏటా రూ.20 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. ఈ మొత్తం దేనికి ఖర్చుచేస్తున్నారో అనేది ప్రశ్నార్థకమే.

ఆదాయం మృగ్యం

ప్రభుత్వం చేసే ఖర్చులో రూ.30 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్ల వరకు మూలధన వ్యయంగా ఉండాలి. అయితే రూ.15 వేల కోట్ల నుంచి రూ.16 వేల కోట్ల వరకు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఖర్చు కూడా అనుమానమే. ప్రభుత్వం మౌలిక సదుపాయాల కోసం ఖర్చుచేయక పోవడంతో రాష్ట్రానికి ఆదాయం సమకూరడం లేదు. ఈ రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని అందరికీ తెలిసిన విషయమే. విశాఖ–చెన్నై పారిశ్రామిక నడవా, ప్రకాశం జిల్లా కనిగిరి, పామూరు వద్ద నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ జోన్ (నిమ్జ్), కాకినాడలో గ్రీన్ ఫీల్డ్ పెట్రోలియం కాంప్లెక్సు, చిత్తూరులో ఈఎంసీ ఎలక్ట్రానిక్ క్లస్టర్, నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ జోన్ (నిమ్జ్), మూడు ఇండస్ట్రియల్ పార్కులు, అయిదు డెవలప్‌మెంట్ జోన్లు ప్రకటించారు. కాని వీటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు చేపట్ట లేదు. కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం అనుమతి ఇచ్చిన ఓడరేవుల నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు. కాకినాడ వద్ద పెట్రోలియం కాంప్లెక్సు నిర్మాణానికి వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఏడాదికి రూ.900 కోట్లు ఇవ్వాలని కేంద్రం కోరినా రాష్ట్రం చేతులెత్తేసింది. రాష్ట్రంలో ధ్వంసమైన రోడ్లను సైతం పునర్నిర్మించ లేదు. అతి ప్రధానమైన కోటిపల్లి–నరసాపురం, శ్రీకాళహస్తి–నడికుడి రైల్వే లైన్‌లకు తన భాగస్వామ్య మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు. వీటన్నిటి వల్ల రాష్ట్రానికి ఆదాయ వనరులు పెరగలేదు. కొత్త పరిశ్రమలు రాలేదు. పాతవి వెళ్లిపోతున్నాయి. ఇలాంటి వ్యవస్థతో ఆదాయం ఎలా సమకూరుతుంది?

అధికార దుర్వినియోగం

పేదలను ఆదుకుంటామంటూ ప్రభుత్వం అమలుచేసే ఉచిత పథకాల అసలు లక్ష్యం రానున్న ఎన్నికల్లో ఓట్ల కొనుగోలే. పేదలను అభివృద్ధిలోకి తీసుకురావడాన్ని ఎవరూ కాదనరు. కాని, ఈ పేరుతో ఓట్ల కొనుగోలు కార్యక్రమం రాష్ట్రంలో నిరాటంకంగా సాగుతోంది. పథకాల లబ్ధికి అర్హత రేషన్ కార్డుగా ఉంది. పట్టణాల్లో ఏడాదికి రూ. లక్ష, గ్రామాల్లో రూ.80 వేలు లోపు ఆదాయం ఉంటే కార్డు ఇస్తారు. ఈ నిబంధన సరిగా అమలు కావడం లేదు. డబ్బున్నవారు, అధిక సంపాదనగలవారు సైతం కార్డులు పొందారు. రాష్ట్రంలో 1.46 కోట్ల రేషన్ కార్డులున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆదాయ పరిమితితో అర్హత గలవారు సగం మంది మాత్రమే ఉంటారు. మిగతా సగం మంది అనర్హులే. కుటుంబ పెద్దకు ఆదాయం పెరిగితే ఆ వ్యక్తిని మాత్రం కార్డు నుంచి తొలగించి మిగతా వారి పేరున కార్డులు ఇస్తున్నారు. కుటుంబ పెద్దకు వచ్చిన జీతం, లేదా ఆదాయం ఒక్కడే ఖర్చుచేసుకోడు. కుటుంబం మొత్తానికి ఖర్చుచేస్తాడు. అది గమనించని ప్రభుత్వం ఆ వ్యక్తినే కార్డు నుంచి తప్పిస్తోంది. కార్డుల జారీలో ఇదో పెద్ద తప్పు. ఆదాయపు పన్ను శాఖకు దొరక్కుండా చేసే వ్యాపారాలుచేసేవారు, మారుపేర్లతో చేసే వ్యాపారులు, సర్వీసు చేస్తూ ఆదాయం పొందేవారు కార్డులు పొందుతున్నారు. తల్లిదండ్రుల పేర ఆస్తులుండి, ఆ ఇళ్లు, భవనాల్లో పిల్లల కుటుంబాలు నివసిస్తూ, అద్దెలు కూడా తీసుకుంటూ ఉంటారు. ఇలాంటి సందర్భాల్లో వీరి తల్లిదండ్రులకే రేషన్‌కార్డు నిలిపివేస్తున్నారు. పిల్లలకు మాత్రం రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇలా నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన రూ.2 లక్షల కోట్ల నగదు పంపిణీలో రూ.లక్ష కోట్లు డబ్బున్నవారికే మరల వెళ్లింది. ఈ మేరకు విలువైన ప్రజాధనం దుర్వినియోగం అయినట్లే.

లబ్ధిదారుల్లో కనిపించని పురోగతి

రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా ఖర్చు చేసిన రూ.2 లక్షల కోట్లతో పేదరికం తగ్గుముఖం పట్టాలి. అయితే అలాంటి దాఖలాలు కనిపించడం లేదు. 2019 నాటి కంటే ఇప్పటి పరిస్థితి దారుణంగా తయారైంది. నాలుగేళ్లుగా ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు, పేద కుటుంబాలు అల్లాడిపోతున్నాయి. ప్రభుత్వ వ్యవహార తీరుతో కొత్త పరిశ్రమలు రాలేదు. ఉన్నవి వెళ్లిపోతున్నాయి. పథకాల అమలుకు మద్యం ఆదాయం పెంచుకునే చర్యలు, పన్నుల పెంపు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల పెంపు తీవ్ర భారం మోపాయి. పట్టభద్రులకు ఆయా రంగాలు ఉపశమనం ఇవ్వలేదు. అందువల్ల అన్ని వర్గాల వారు రాష్ట్ర ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో ఎన్నికల్లో గెలిచేందుకు టీడీపీ మరిన్ని తాయిలాలు ప్రకటించింది.

మరింత ఆర్థికభారం

టీడీపి ప్రకటించిన పథకాలన్నీ నగదు పంపిణీకి సంబంధించినవే. ఇప్పటి వరకు వైసీపీ పథకాలను విమర్శించిన టీడీపీ ఇప్పుడు వాటికే పేర్లు మార్చి అదనపు ప్రయోజనాలు కల్పిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. కాని వాటి వల్ల ఎదురయ్యే పరిణామాలను,ప్రభావాన్ని గుర్తించడం లేదు. ఈ పథకాలన్నిటి వల్ల ప్రభుత్వంపై ఆదనంగా భారం పడనుంది. పాలన చేతకాక, కేవలం పథకాలతో పాలన కొనసాగించడం పులిమీద స్వారీ చేయడమే. పథకాలకు నిధులు రానినాడు, చేతిలో డబ్బు పడనప్పుడు..అప్పటి వరకు పొగిడిన లబ్ధిదారులు వెంటనే తిట్ల దండకం ప్రారంభిస్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పెను ప్రభావం చూపించనున్న నగదు పంపిణీ పథకాలపై పార్టీలు పునరాలోచించాలి. ఆదాయ పెంపునకు చర్యలు తీసుకోవాలి. ★



దశదిశల యోధుడు దశరథుడు

దశరథుడు కోసల దేశపు మహారాజైన అజ మహారాజు, ఇందుమతిల పుత్రుడు. ఆయనకు తల్లిదండ్రులు పెట్టిన పేరు నేమి. ఆయన రథం పది దిశల్లోనూ చరించగల శక్తి కలిగిఉండడం, ఆయన ఈ దిశలన్నిటిలోనూ యుద్ధం చేయగల నైపుణ్యం కలిగి ఉండడం వల్ల దశరథుడు అనే పేరు వచ్చింది. అమిత బల పరాక్రమశాలి దశరథుడు. ఆయనకు ఎందరో భార్యలు. అయితే పట్టపు రాణులు ముగ్గురు. పెద్ద భార్య కౌసల్య, రెండవ భార్య సుమిత్ర, మూడవ భార్య కైకేయి. సంతానం కోసం పరితపిస్తున్న దశరథుడికి పుత్రకామేష్టి యాగం ద్వారా కౌసల్యకు రాముడు, సుమిత్రకు లక్ష్మణశత్రుఘ్నులు, కైకేయికి భరతుడు జన్మిస్తారు. నలుగురూ అల్లారు ముద్దుగా పెరిగారు.

ఒకనాడు దశరథ సభామందిరానికి వచ్చిన విశ్వామిత్ర మహర్షి , తన యాగరక్షకునిగా రాముడిని పంపాలని కోరాడు. ఆయన కోరిక తీర్చగలనని ముందుగా మాటిచ్చిన దశరథుడు, తరువాత పుత్రుని పంపలేక తటపటాయిం చాడు. వశిష్ఠాదులు హితవు చెప్పిన తరువాత, రాముడిని విశ్వామిత్రునితో పంపడానికి సమ్మతిస్తాడు. లక్ష్మణుడూ అన్నను అనుసరించి విశ్వామిత్రునితో వెళతాడు. ఆ మహర్షి, రామలక్ష్మణులను పుత్రవాత్సల్యంతో ప్రేమగా చూసుకుని, వారికి గురువుగా అనేక అస్త్రాలను ప్రసాదించి, వాటి ప్రయోగ విధానాన్ని వివరిస్తాడు. రామచంద్రుడిని సాటిలేని మేటివీరునిగా తీర్చిదిద్దుతాడు. యాగ రక్షణ తరువాత మిథిలా నగరానికి తీసుకువెళ్లి శివధనుర్భంగం చేయించి మైథిలితో పరిణయానికి సంధాతగా వ్యవహరిస్తాడు.

జనకుడు, ఆయన సోదరుని పుత్రికలతో దశరథ తనయులకు వివాహం జరుగుతుంది. నలుగురు కోడళ్లతో అయోధ్యకు చేరిన దశరథుడు, ఆనందంగా జీవితం సాగిస్తుంటాడు. కొంతకాలనికి, వయసు మీద పడి అంత్యసమయం సమీపిస్తోందని గ్రహించి రామునికి యువరాజ పట్టాభిషేకం ప్రకటిస్తాడు. ఆయన నిర్ణయాన్ని ప్రజలు హర్షిస్తారు. అయినప్పటికీ రామచంద్రుడంటే అకారణంగా ద్వేషం పెంచుకున్న మంథర అనే కైకేయి పుట్టింటి దాసి ఆమెకు దుర్బోధలు చేసి పట్టాభిషేకం ఆగిపోయేలా చేస్తుంది.

ఒకసారి యుద్ధానికి వెళ్లిన దశరథుడిని ఆయన చిన్నభార్య కైకేయి అనుసరి స్తుంది. కదన రంగంలో రథానికి ఇరుసు పడిపోయిన తరుణంలో కైకేయి తన వేలిని ఇరుసు మేకుగా చేసి దశరథునికి రక్షణ కల్పిస్తుంది. అందుకు కృతజ్ఞతగా దశరథుడు ఆమెను మూడు వరాలను కోరుకొమ్మని చెప్తాడు. తనకు అవసరమనిపించి నప్పుడు ఆ వరాలను అడుగుతా నని చెప్పింది కైకేయి. ఆ

అరుణవర్ణ ప్రతీకాత్మకం 'మంకెన'

ఈ మొక్కలను గతంలో అందరి ఇళ్లలో చాలా విరివిగా పెరిగేవి. కారణం తెలియదు కానీ ప్రస్తుతం ఇవి చాలా అరుదైపోయాయి. నేలలో పెడితే పెరిగినంత బలంగా ఈ మొక్కలు కుండీలలో పెరగటం లేదు. రక్తవర్ణపు మంకెనపూలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. దీనిని 'మధ్యాహ్న మందార' అనీ అంటారు. దీనికి ఆంగ్లంలో నూన్ ఫ్లవర్, మిడ్డే ఫ్లవర్, మిడ్డే మాలో వంటి పేర్లున్నాయి. సంస్కృతంలో 'అర్కవల్లభ','బంధూకమ్' అనీ, హిందీలో 'దోపహరియా' (మధ్యాహ్నం పూసేది) అనీ అంటారు. మరాఠీ భాషలో దీనిని తాంబ్రీ దుపారీ (మధ్యాహ్నం పూసే తామ్రవర్ణపు పూలచెట్టు)అనీ, అదే కారణంగా ఆంగ్లంలో కాపర్ కప్స్ అనీ అంటారు. మంకెనలో కాషాయవర్ణం, కనకాంబరం రంగు పూలు పూసే రకాలు కూడా ఉన్నాయి. మాల్వేసీ కుటుంబానికి చెందిన ఈ మొక్క శాస్త్రీయ నామం పెంటా పెటెస్ ఫీనీషియా. ఇది ఐదు రేకుల

❋ 'మొక్క'బడి ❋

పువ్వు కాబట్టి లాటిన్ భాషలో పెంటాపెటెస్ అనీ, దీని పువ్వుల రక్తవర్ణాన్ని బట్టి ఫీనీషియా అనీ పేరు ఏర్పడింది.

మంకెన ఆకులతో కొందరు టీ కాచుకుంటారు. ఉదర సంబంధమైన వ్యాధుల నివారణకు మంకెన కాయల గింజలను కషాయం కాచుకుని తాగుతారు. దీని వేరు కషాయం శరీరంలో స్రావాలను నిరోధిస్తుంది. జ్వరహారిణిగా పనిచేస్తుంది. వాతరోగాల నివారణకు కూడా పనిచేస్తుంది. అజీర్తి కారణంగా వచ్చే తీవ్రమైన కడుపునొప్పి, జ్వరాలను మంకెన వేర్ల కషాయం పోగొడుతుంది.

ఎవరైనా సిగ్గుపడినా, రోషపడ్డా, వారి ముఖం మంకెన పువ్వులా ఎర్రబడిపోయిందని పూర్వకవులు వర్ణించేవారు. క్రోధానికి కూడా ఇదే వర్ణన కనిపించేది.

విషయాన్ని కైకకు మంథర ఇప్పుడు గుర్తు చేస్తూ, ఆ వరాలను ఉపయోగించి రామునికి బదులు భరతుడికి పట్టాభిషేకం జరిగేలా వరం కోరాలని బోధిస్తుంది. కైకేయి ఆమె బోధనలను పాటిస్తుంది.

శాపగ్రస్థ చక్రవర్తి...

దశరథునికి శబ్దభేది విద్య తెలుసు. శబ్దభేది అంటే శబ్దం వినిపించిన వైపునకు గురి చూసి బాణాన్ని ప్రయోగించడం. ఒకరోజు దశరథుడు వేటలో ఉండగా వన్యమృగం నీరు తాగుతున్నట్లు ఒకవైపు నుంచి శబ్దం వినవచ్చింది. దాంతో ఆయన అటువైపు బాణాన్ని వదిలాడు. కానీ, తన అంధ వృద్ధ తల్లితండ్రులకు దాహార్తిని తీర్చడానికి నీటి కోసం వచ్చిన శ్రవణ కుమారునికి ఆ బాణం తగులుతుంది. అతను దశరథునికి తన వివరాలు చెప్పి, తన చివరి కోరికగా తన తల్లిదండ్రుల దాహం తీర్చవలసిందిగా దశరథుని కోరుతూ ప్రాణం విడిచాడు. జరిగిన ఘోరాన్ని దశరథుడు వారికి విన్నవించాడు. పుత్రశోకం తట్టుకోలేని ఆ దంపతులు 'నీవు కూడా ఏదో ఒక రోజు పుత్రశోకం అనుభవించక తప్పద'ని దశరథుని శపించి ప్రాణాలు విడుస్తారు. అప్పటికి పుత్రసంతతి లేని దశరథుడు ఆ విషయాన్ని అంతగా మరచిపోతాడు. కాలక్రమంలో వరపుత్రులు జన్మించగా, ప్రియ కుమారుడు రామచంద్రుడు భార్య సీత, తమ్ముడు లక్ష్మణునితో అడవులకు వెళ్లిన తరువాత శ్రవణుడి తండ్రి శాప కారణంగా పుత్రవియోగం భరించలేక మరణిస్తాడు. ఆ సమయంలో భరత శత్రుఘ్నులు కేకయ రాజ్యంలో మేనమామ ఇంట ఉన్నారు. నలుగురు కుమారులు ఉండీ సకాలంలో అంతిమ సంస్కారానికి నోచుకోక దశరథ చక్రవర్తి పార్థివదేహాన్ని తైలంలో భద్రపరచడం విచారకరం. భరతుని ద్వారా తండ్రి మరణవార్త విన్న శ్రీరాముడు అరణ్యంలో దశరథునికి యథావిధిగా శ్రాద్ధకర్మలు నిర్వహిస్తాడు.

రాముడికి తండ్రి అంటే అమిత ప్రేమ. ఆయన ఏమి చెప్పినా కాదనలేనంత మమకారం. పితృవాక్పాలకుడు. తండ్రీకుమారులకు ఒకరంటే ఒకరికి వల్లమాలిన ప్రేమానురాగాలు. తమ్ముడు భరతుడి ద్వారా తండ్రి మరణ సమాచారం విని నది ఒడ్డునే తండ్రికి తర్పణాలు వదులుతాడు. కుమారుడి పట్ల అమితమైన ప్రీతి ఉండడం చేత దశరథుడు స్వయంగా వచ్చి ఆయన చేతి పిండాలను తీసుకోబోతాడని, అయితే అది శాస్త్ర విహితమైనది కాదు కాబట్టి 'దర్భలమీదనే పిండాలను ఉంచుతాను, తీసుకో'వాలని తండ్రికి నచ్చ చెబుతాడు. ఆ విధంగా ఇద్దరూ ఒకరిమాట ఒకరు వింటారు. ★

సుప్రసిద్ధ జైన్ గురువుల్లో గిజాన్ ఒకరు. జ్ఞానార్జన, సత్య దర్శనం కోసం, సమాధిస్థితి సాధించడం కోసం తపిస్తున్న కోషు అనే యువకుడు ఆయనను కలిశాడు. తన కోరికను వెల్లడించాడు. శిష్యుడిగా తనను అంగీకరించి, తాను చేయవలసిన పని ఏమిటో సెలివిస్తే, అది ఎంత కష్టతరమైనా చెయ్యడానికి సిద్ధమేనని చెప్పాడు. అతని జిజ్ఞాసను గమనించి, తన శిష్యుడిగా గిజాన్ చేర్చుకున్నాడు. అతనికి బోధ చేయడంతో పాటు, సాధనా పద్ధతులను సూచించాడు. గురువు చెప్పే దానిని కోషు అత్యంత శ్రద్ధతో సాధన చేశాడు. రాత్రింబవళ్లు కఠోరంగా శ్రమించాడు. ఇలా మూడు సంవత్సరాలు గడచిపోయాయి. కానీ తను కోరుకున్న సమాధి స్థితిని పొందలేకపోయాడు. అయినప్పటికీ పట్టువదలక సాధనను కొనసాగించాడు.

గిజాన్ అప్పుడప్పుడు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, శిష్యులకు సూచనలు ఇస్తూ ఉండేవాడు. ఒకసారి తన మందిర ప్రాంగణంలోనే వారం రోజులు కొనసాగే సమావేశాలను మొదలుపెట్టాడు. తన లక్ష్య సాధనకు అదే సరైన సమయమని భావించిన కోషు, మందిర ప్రవేశ ద్వారం దగ్గర ఉన్న గోపురం ఎక్కి కూర్చున్నాడు. అక్కడ ఉన్న మహనీయుల విగ్రహాలను చూస్తూ 'నేను నా కలను నెరవేర్చుకోవడమో, లేదా విగతజీవుడిగా ఈ గోపురం అడుగు భాగాన పడి ఉండడమో జరుగుతుంది' అని ప్రమాణం చేసి, కళ్లు మూసుకొని కుర్చున్నాడు. ఏడు రోజులు నిద్రాహారాలు మానేశాడు. అప్పుడప్పుడు అంతర్ముఖంగా... లోలోతులకు వెళ్లి వచ్చాడు. కానీ సమాధి స్థితికి చేరాలన్న ఆతని ఆశయం నెరవేరలేదు.

'ఇంత కఠోరంగా దీక్ష చేస్తున్నా నాకు ఆ స్థితి ఎందుకు అందడం లేదు? నేను ఏ తప్పు చేశాను? ఎందుకు నాకీ దురవస్థ? అని కోషు ఆవేదన చెందాడు. చివరకు ఓటమిని అంగీకరించాడు. ఇక జీవించి లాభం లేదనుకున్నాడు. గిజాన్ పర్యవేక్షణలోనే తను అనుకున్నది సాధించలేనప్పుడు మరణం తప్ప మార్గం లేదని నిర్ణయించుకున్నాడు.

నెమ్మదిగా కళ్లుతెరచి, ముందున్న పిట్టగోడ వైపు నడిచాడు. ఆ ఎత్తు నుంచి కిందికిదూకి మరణించాలనుకున్నాడు. ఆ ఆలోచన రాగానే అతని మనసు ప్రశాంతమైంది. పిట్టగోడపైకి ఎక్కబోయాడు. అంతే...అద్భుతం! అనూహ్యంగా అతని కోరిక నిజమైంది. అతను కోరుకున్న సమాధి స్థితి కలిగింది. కొంతసేపు అలాగే నిలబడిపోయాడు.

తరువాత హృదయమంతా ఆనందంతో ఉప్పొంగుతూ ఉండగా, గోపురం మీద నుంచి గబగబా దిగి, గురువు గదికి పరుగులు తీశాడు. కోషు ముఖాన్ని చూసి, అతను ఏదీ చెప్పకముందే 'శభాష్ కోషూ! చివరకు సాధించావు' అన్నాడు గిజాన్. కఠోరమైన సాధన చేస్తున్న సమయంలో 'నేను చేస్తున్నాను' అనే భావన, సమాధి స్థితిని చేరాలనే కోరిక కోషులో దృఢంగా ఉండేవి. ఎప్పుడైతే అతను వాటిని సంపూర్ణంగా వదులుకొని, ప్రాణాలను విడిచిపెట్టడానికి సిద్ధమయ్యాడో... అడ్డంకులన్నీ తొలగిపోయాయి. స్వచ్ఛమైన సమాధి స్థితి అతనికి ఆకస్మికంగా కలిగింది. ★

"నేను అంత దూరం ఆలోచించలేదు సర్".

"నీకు హారిక గుర్తు రాలేదా?"

"ఎందుకు గుర్తురాదు సర్? ఇప్పటి వరకు మేం కలిసి వుండని రోజులు చాలా తక్కువ"

"మీరు ఎప్పుడన్నా తగాదా పడ్డారా?"

"తగాదాలు లేకుండా కాపురాలు ఎలా చేస్తారు సర్?".

"నువ్వు తిట్టిన తిట్లు అన్నీ హారిక గుర్తు పెట్టుకుంటుందా?"

"ఎందుకు గుర్తుంచుకోదు సం? అలాంటివన్నీ ఎప్పుడో ఒకప్పుడు గుర్తు చేస్తారు కూడా!"

"అంటే కుటుంబానికి, సమాజానికి మనం తిట్టే తిట్లు, మనం కొట్టిన దెబ్బలే గుర్తుంటాయా?"

"అవి కొంత మందికి సర్. సమాజానికి మన కంట్రిబ్యూషన్ ముఖ్యం. మన లోపాలు సెకండరీ అని నేను అనుకుంటాను".

"నువ్వు చాలా తక్కువ డ్రింక్ చేస్తున్నావు. మత్తులోకి జారితే నీ మనసు లోపలి విషయాలన్నీ బయటకు వస్తాయన్న స్పృహతో చేస్తున్నావా?"

రిత్విక్ ఉలిక్కిపడ్డాడు.

"ఫ్రీగా వుండు రిత్విక్. నువ్వు నా ఎంప్లాయ్‌వి కాదు. నా స్నేహితుడిగా ఇక్కడికి వచ్చావు. అలానే వుండు".

"మీరు ఈ మాట ఎందుకు అన్నారో నాకు తెలుసు సర్. నేను ఎక్కువ డ్రింక్ చేస్తే నాలో

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

అసంతృప్తులు బయటకి వస్తాయని మీరు అంటున్నారు. బహుశా మీ మీద అని మీ ఉద్దేశం కావచ్చు. అలాంటిది వున్నప్పుడు నేను ఏమీ దాచుకోలేదు. మీకు ఉత్తరాలు రాస్తూనే వున్నాను. అందుకు కారణం కూడా మీరే...."

"నేనా?"

"నా శ్రేయోభిలాషులు కూడా అప్పుడప్పుడు తమ అభిప్రాయాలు చెప్పకపోతే బయట ఏం జరుగుతుందో నాకేం తెలుస్తుందని ఓసారి అన్నారు. నాకు దీర్ఘమైన ఉత్తరాలు చదవటం ఇష్టం వుండదు అని ఇంకోసారి అన్నారు. అందుకే క్లుప్తంగా అయినా రాస్తుంటాను".

అప్పుడు గోవింద్ తన గ్లాసులో స్కాచ్ వంచుకున్నాడు. నీళ్లు కలుపుకున్నాక సిప్ చేసి....

"నేను మేన్ ఆఫ్ మూడ్స్ కదూ..."

"అనుకుంటారు. నేను ప్రత్యేకంగా మిమ్మల్ని గమనించే అవకాశం నాకు రాలేదు".

"నా ప్రారంభం గురించి కొంత తెలుసుకుని వుంటావు. ఇది నేను నిర్మించు కున్న ఎంఫైర్. అందుకు నేను ఎంత మందిని, ఎన్ని రకాల ఎమోషన్స్‌ని భరిం చి వుంటానో నువ్వు ఇమేజ్ చేయగలవనుకుంటాను. మామూలు మనుషులకే రకరకాల మూడ్స్ వుంటాయి. నాకు వుండవా? మానాన్న పెద్దగా చదువుకోలేదు. ఆయనకు గోవిందుడు అంటే ఇష్టం. అందుకే నాపేరు అలా పెట్టాడు. మా అమ్మకి బుద్ధుడు అంటే ఇష్టం. అందుకే నేను గోవింద్ బుద్ధ అయ్యాను. రెండు పేర్లున్న నేను ఏ పేరుకు న్యాయం చేసానో తెలియదు".

"నేను ఒక్క విషయం చెప్పగలను. తిరుపతి

పి. చంద్రశేఖర ఆజాద్

వెంకటేశ్వరుడు ముడుపులు తీసుకుంటాడు. మీరు అందరికీ అన్నీ యిస్తారు. ఇది మధ్యలో వచ్చింది కాదు. మొదటి నుండి లివ్ అండ్ లెట్ లివ్ అనేది మీ విధానం. పత్రిక ఎదుగుతున్న కొద్దీ ఆ ఫలాలను పాఠకుల దగ్గర్నుండి మీరు అందరికీ పంచారు".

"అది వ్యాపారంలో భాగం కావచ్చు".

"అందరూ వ్యాపారాలు చేస్తారు. ఇలా చేయరు. వారికి స్పాన్సర్లు వుంటారు!"

"ఇప్పుడు అసలు విషయానికి వస్తున్నాను రిత్విక్. నా జీవితంలో నేను ఓ సంక్షోభాన్ని ఎదుర్కొన్నాను. అప్పుడు చాలా ఆవేశంలో వున్నాను. అప్పుడు చాలా మంది నాకు ఉత్తరాలు రాసారు. అందులో నువ్వు రాసిన లేఖ వుంది".

రిత్విక్‌కి ఆశ్చర్యం... అయిదారు సంవత్సరాల క్రితం జరిగిందది.

"మిగతా వారికంటే భిన్నంగా రాసావు. అప్పుడు నాకు చాలా కోపం వచ్చింది. అప్పటికప్పుడు నీకు ఫోన్ చేసి తిట్టాలనుకున్నాను. నీకు ఏం తెలుసని నాకు సలహా ఇస్తున్నావని. ఏం జరిగిందో నీకు తెలియదు కదా! మీరందరూ నాకు దూరంగా వున్నవారే కదా!"

రిత్విక్ ముఖం పాలిపోయింది.

"ఇదే సలహా వారికి ఇవ్వగలవా?"

"అది సలహా కాదు సర్. నా అభిప్రాయం. నాకు కేవలం మీతో పరిచయం వుంది. ఏం జరిగిందో నాకు తెలియకపోవచ్చు. కానీ ఎంత జరిగినా, అందులో సమన్వయం అవసరం అని నాకు అనిపించింది".

"నేను మాట్లాడటం ఇంకా పూర్తి కాలేదు రిత్విక్. అప్పుడే అనుకున్నాను. ఇంక నీ రచనలను నా పత్రికలో ప్రచురించకూడదని. నీకు నేను ఉత్తరం రాయ కపోవచ్చు. నీతో మాట్లాడకపోవచ్చు. కానీ నా కోపాన్ని నువ్వు అర్థం చేసుకుంటావని తెలుసు.." అని....

"ఆ తర్వాత అనుకున్నాను. నన్ను సపోర్ట్ చేస్తూ ఉత్తరాలు రాసిన వారికి మాత్రం జరిగింది తెలుసా అని...అవి చదివినప్పుడు నాకు ఎందుకు తృప్తి కలిగింది? ఎవరు ఎందుకు పూజలు చేస్తారో, ప్రశంసలు కురిపిస్తారో, ఉత్తరాలు రాస్తారో తెలుసుకునే స్థితిలో నేను లేనా?అనుకున్నాను. అప్పుడు కూడా నేను నీ మీద అసహనాన్ని అలానే వుంచుకున్నాను. అది గోవింద్ బుద్ధలో స్థిరపడుతున్న లక్షణం".

రిత్విక్ ఆయన్ని చూస్తుండిపోయాడు.

"నాతో జర్నీ మొదలు పెట్టిన వారు, నాకు కంట్రిబ్యూట్ చేసిన వారు, నా విజయాల్ని చూసి తట్టుకోలేక నా వెనకాల ఏం మాట్లాడుకుంటారో నాకు తెలుసు. నేను అందర్నీ దూరం చేసుకున్నాను అంటారు. అందులో వారు తమ గురించి ఆలోచించరు. నాకు ఎప్పుడూ పాఠకుడు ముఖ్యం".

"నేను అలా రాయటం వెనక మీరున్నారు సర్. అది మీ సంపాదకీయాల ప్రేరణతో రాసాను" అన్నాడు రిత్విక్....

ఆయన కొంచెం సేపు ఆలోచిస్తుండిపోయాడు.

"ఆయినా నువ్వు సంవత్సరానికి ఎన్ని రాయగలవు. ఓ నవల, నాలుగు కథలు. ఇంతకు ముందు వాటిని ప్రచురించాను. మంచి స్పందన వచ్చింది. అయినా.. దటీజ్ గోవింద్ బుద్ధా" అన్నాడు.

"నాకు ఇంకా చాలు సర్" అన్నాడు రిత్విక్.

"అయితే నువ్వు భోజనం చెయ్యి".

'నేను మీరు పూర్తి చేసేంత వరకు వెయిట్ చేస్తాను. మీకు సర్వ్ చేసాక నేనూ భోజనం చేస్తాను".

"ఇది ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేను రిత్విక్... నువ్వు భోజనం చెయ్యి".

"మీరు ఏమీ అనుకోనంటే ఒకటి చెబుతాను. మీ ఆరోగ్యం అంత బాగుండ లేదు అన్నారు..." అని ఆగాడు.

"నిజమే. బాగుండటం లేదు. నన్ను చూస్తుంటే నీకు అర్థం అవుతోంది కదా? నా శారీరక అనారోగ్యం కంటే మానసిక ఆరోగ్యం బాగుండటం లేదు. అయినా..." అని ఆగాడు.

"మనం రేపు ముంబయ్ వెళ్తున్నాం. నాకు సర్వెంట్ సర్వ్ చేస్తాడు. నువ్వు త్వరగా నిద్రపో..

నీ ఆరోగ్యాన్ని చెడగొట్టటం కోసం నిన్ను పిలవలేదు" అన్నాడా యన.

అరగంట తర్వాత రిత్విక్ తన గదికి వచ్చి తన డైరీ తీసుకున్నాడు.

"మొదటిసారి నేను గోవింద్‌జీతో కలిసి డ్రింక్ చేసాను. ఈ రోజు జరిగిన సంభాషణల్లో అనేక కోణాలు అర్థం అవుతున్నాయనిపిస్తోంది. హారికతో ఇప్పుడు చాలా మాట్లాడాలని వుంది. ఇది సమయం కాదు. తను కూడా నిద్రపోయి వుంటుంది. ఇప్పటికీ గోవింద్‌జీ నన్ను ఎందుకు పిలిచారో స్పష్టత లేదు. త్వరలో వస్తుంది అనుకుంటున్నాను" అని రాసుకున్నాడు.

* * *

ఉదయం త్వరగానే మెలకువ వచ్చింది.

రిత్విక్ బ్రష్ చేసాక కాఫీ తాగాడు. మరో అరగంట తర్వాత కాలకృత్యాలు తీర్చుకున్నాడు. పత్రికల హెడ్ లైన్స్ చదివాడు. నీట్‌గా షేవ్ చేసుకున్నాడు. స్నానం పూర్తి అయ్యాక ఇంటికి ఫోన్ చేసాడు.

"ఇప్పుడే నిద్ర లేచారా?"

"లేదు. చాలా సేపు అయింది".

"ఇప్పటికి గుర్తు వచ్చానా!" అంది హారిక.

"రాత్రి సర్‌తో డ్రింక్ చేసాను".

"అందుకు పిలిచారా?"

"అవును. ఆయనకు ఎవరూ తోడు దొరక్క".

ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఈ రోజు ముంబయ్ వెళ్తున్నాం".

"ఎందుకో?"

"డ్రింక్ చేయటానికి మాత్రం కాదు. అయినా ఇలాంటి ప్రశ్నలు నువ్వు అడగకూడదు. ఎందుకో తెలిస్తే నేనే చెబుతాను".

"మనం ఇంతకు ముందు ముంబయ్ వెళ్లాం.

ఫ్లైట్ గాల్లోకి లేస్తున్నప్పుడు విచిత్రమైన అనుభూతి కలిగింది. గోవింద్ రిత్విక్‌ని విండో సీట్‌లో కూర్చోబెట్టాడు. ఈ రోజు మేఘాలు దట్టంగా వున్నాయి. వాటి మధ్య ప్రయాణం సరికొత్తగా వుంది. రిత్విక్ ఇంతకు ముందు రెండు సార్లు విమానయానం చేసాడు.

అప్పుడు పైలట్ మాట్లాడటం వినిపించింది. ఇప్పుడు ముఫై వేల కిలోమీటర్ల ఎత్తులో వున్నాం అని.

అక్కడి తెలుగు వారు మిమ్మల్ని పిలిచారు. ఆ ప్రయాణం గుర్తు వస్తోంది".

"అప్పుడు ట్రైన్‌లో వెళ్లాం. ఇప్పుడు నన్ను ఫ్లైట్‌లో తీసుకు వెళ్తున్నారు" చెప్పాడు రిత్విక్.

"ఇది ఆరంభమే. ఈ ప్రయాణాలు మిమ్మల్ని ఇంకో దేశానికి కూడా తీసుకు వెళ్లవచ్చు అనుకుంటున్నాను".

"ఏదీ మన చేతిలో లేదు హారికా" అన్నాడు.

"సరే. మీరు మాట్లాడుతుండండి" అంది హారిక. తర్వాత కారు వచ్చింది. గోవింద్ ఉల్లాసంగా కనిపించాడు. రాత్రి తాలూకు ప్రభావం ఏమీ కనిపించలేదు.

ఫ్లైట్ గాల్లోకి లేస్తున్నప్పుడు విచిత్రమైన అనుభూతి కలిగింది. గోవింద్ రిత్విక్‌ని విండో సీట్‌లో కూర్చోబెట్టాడు. ఈ రోజు మేఘాలు దట్టంగా వున్నాయి. వాటి మధ్య ప్రయాణం సరికొత్తగా వుంది. రిత్విక్ ఇంతకు ముందు రెండుసార్లు విమానయానం చేసాడు.

అప్పుడు పైలట్ మాట్లాడటం వినిపించింది. ఇప్పుడు ముఫై వేల కిలోమీటర్ల ఎత్తులో వున్నాం అని.

ఓ ఆర్టిస్ట్ గోవింద్‌ని గుర్తు పట్టి దగ్గరకు వచ్చాడు.

"మీరు గోవింద్ బుద్ధ... అవును కదూ".

ఆయన చిరునవ్వు నవ్వాడు.

"మీవి లార్జెస్ట్ సర్క్యులేటెడ్ మ్యాగ్జైన్స్. మా సినిమా వాళ్ల మీద మీరు కాస్త దయ చూపించాలి".

గోవింద్ భ్రుకుటి ముడిపడింది – అదేంటి అన్నట్లుగా...

"మిగతా పత్రికలను అంతగా పట్టించుకోరు. మీరు ఇచ్చే రివ్యూల ప్రభావం సినిమాల మీద పడుతోంది. అలాగే కలెక్షన్ల గురించి కూడా".

"ఈమధ్య సినిమాలు వారం రోజులే కదా ఆడేది. మేం వారం తర్వాత ఇస్తున్నాం. అప్పటికే ఆ సినిమాల ఫలితాలు తేలిపోయి వుంటాయి. అయినా సినిమా ప్రజలకు నచ్చితే మేం బాగుందని రాసినా చూడరు. బాగో లేదన్నా చూడకుండా వుండరు" అన్నాడు గోవింద్.

"నిజమే అనుకోండి. మీ పత్రికలో నా గురించి చిన్న ఇంటర్వ్యూ వచ్చినా ధన్యుడ్ని అవుతాను. అది నా కెరీర్‌కి ప్లస్ అవుతుంది".

చిన్నగా నవ్వాడు. అతను నమస్కరించి తన సీట్ దగ్గరికి వెళ్లిపోయాడు.

"ఫ్లైట్స్‌లో ఇలాంటి అనుభవాలు చాలా వుంటాయి రిత్విక్".

"అవును సర్".

"నేను ఎవరితోనూ ఐ విల్ బి విత్ యు అనలేదు. కొంత మంది నా వెనక గోవింద్ వున్నాడని చెప్పుకుంటారు. నేను నీ వెనక వున్నానా రిత్విక్?" అడిగాడు.

"దానికి ముందు ఇన్ కేసాఫ్ ఫెయిల్యూర్ అన్నారు. నేను పూర్తిగా ఫెయిల్ అయ్యాననుకోవటం లేదు సర్. కాకపోతే టీ.వీ.కి మారాను. సినిమా నుంచి" అంటూ...

"సర్ ఓ చిన్నమాట మనుషుల జీవితాల్లో చాలా మార్పును తీసుకు వస్తుంది. నా వెనక ఓ మహాపర్వతం వుందన్న ఫీలింగ్ చాలు. ఆ రకంగా ఎప్పుడూ మీరు నా వెనకాల వున్నారు. అఫ్‌కోర్స్ నా ముందు కూడా. మీ శ్రమని నేను ఫాలో అవుతున్నాను. మీరు అంగీకరించక



పోవచ్చు. మీరు నా మెంటార్".

"రిత్విక్... నేను ఇంకో కోణం గురించి చెబుతాను. ఓ చిన్నమాట మనుషుల జీవితాల్లో అగాధాల్ని సృష్టిస్తుంది. అవునా? కాదా?"

"నిజమే సర్" అన్నాడు రిత్విక్.

* * *

కారు ఓ అపార్ట్‌మెంట్ దగ్గర ఆగింది.

ఇద్దరూ దిగారు. అదేమంత వైభవంగా లేదు. అయినా ముంబయ్‌లో అలాంటి ఫ్లాట్ కావాలంటే కనీసం రెండున్నర కోట్లు అవుతుంది అనుకున్నాడు రిత్విక్.

లిఫ్ట్‌లో అన్నాడు గోవింద్.

"మనం రామకృష్ణ గారిని కలుస్తున్నాం".

ఆయనెవరో అర్థం కాలేదు రిత్విక్‌కి.

డోర్ బెల్ ప్రెస్ చేయగానే ఓ ముసలి వ్యక్తి తలుపు తీసి చేతులు జోడించాడు – గోవింద్‌కి.

"పెద్దాయన నిద్రపోతున్నారా?"

"లేదు. బాల్కనీలో వున్నారు" అన్నాడు.

"రా! రిత్విక్" అన్నాడు గోవింద్.

ఇద్దరూ ఆ గదికి వెళ్లారు.

"రామకృష్ణ సర్" అని పిలిచాడు. అప్పుడు ఆయన వెనక్కి తిరిగాడు.

దబ్బపండు ఛాయలో మెరిసిపోతున్నాడు. కళ్లజోడు అద్దాలు కాస్త మందంగా వున్నాయి.

"సర్ ఓ చిన్నమాట మనుషుల జీవితాల్లో చాలా మార్పును తీసుకు వస్తుంది. నా వెనక ఓ మహాపర్వతం వుందన్న ఫీలింగ్ చాలు. ఆ రకంగా ఎప్పుడూ మీరు నా వెనకాల వున్నారు. అఫ్‌కోర్స్ నా ముందు కూడా. మీ శ్రమని నేను ఫాలో అవుతున్నాను. మీరు అంగీకరించక పోవచ్చు. మీరు నా మెంటార్".

ఎనభై సంవత్సరాలు వుంటాయేమో అనిపించింది. అతన్ని చూడగానే ఎందుకో తెలీని ఓ గౌరవం కలిగింది. మూర్తీభవించిన అనుభవంలా వున్నాడు.

అతని గతం అంతా వైభవంతో నిండి వుండి వుంటుందని రిత్విక్ వూహిం చాడు. ఇంగ్లీష్ సినిమాల్లో ఇలాంటి వ్యక్తులను చూసాడు.

"గోవింద్... హోటల్లో దిగావా?"

"లేదు. నేరుగా ఇక్కడికే వచ్చాను".

"ఐసీ..." అని రిత్విక్‌ని చూసి... "వీరూ" అన్నాడయన.

"రిత్విక్...."

"తెలుగు వారేనా?"

"అవును. సినిమా అంటే ప్యాషన్ వుంది".

"మీకా... మీ ఫాదర్ కా?" అన్నాడు రామకృష్ణ.

"మా ఫాదర్‌కి లేదు సర్. నా పేరు రుత్విక్... అందరూ రిత్విక్ అంటారు".

ఆయన చిన్నగా తలూపాడు. గది లోపలకి వచ్చి మంచం మీద కూర్చున్నాడు.

"నువ్వు ఎవరినో తీసుకు వస్తానని చెప్పావు. నేను కొన్ని విషయాలు మరిచి పోతున్నాను గోవింద్..."

"మీకే అలాంటి ప్రమాదం వచ్చింది".

"కూర్చోండి" అన్నాడు.

గది విశాలంగానే వుంది. ఇద్దరూ కూర్చున్నారు.

కొద్ది సేపు మాటలు లేవు. ఇంతలో ముసలాయన వచ్చి...

"చాయ్ ఇవ్వమంటారా?" అని అడిగాడు.

రిత్విక్ తటపటాయిస్తుంటే...

"తీసుకురా రాజన్" అని...

"రిత్విక్... టీ తాగవచ్చు. బాగుంటుంది" అన్నాడు.

(సశేషం)

1936-2022

జాగృతి ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి

స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక

'నవలల పోటీ- 2023'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : 3-4-228/4/1, జాగృతిభవన్, లిగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.

నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 21 జూన్, 2023

ఇటీవల ఇరాన్-అఫ్ఘానిస్తాన్ దళాల మధ్య సరిహద్దుల వద్ద జరిగిన కాల్పుల్లో ముగ్గురు మృతిచెందగా, వీరిలో ఇద్దరు ఇరాన్‌కు, ఒకరు అఫ్ఘానిస్తాన్‌కు చెందిన వారని వార్తలు వచ్చాయి. అయితే రెండు దేశాల మధ్య ఇదే తొలి కాల్పుల సంఘటన కాదు. గతంలో చాలా జరిగాయి. కొన్ని దశాబ్దాలుగా పరిశీలిస్తే రెండు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా కొనసాగుతుండటానికి ప్రధాన కారణాలు రెండు. ఒకటి నీటి సమస్య. కాగా రెండవది జాతుల సమస్య. హిర్మండ్ (హిల్మండ్) నదీ జలాలు ఇరు దేశాలకు జీవనాధారం. వీటి పంపకంపై ఒప్పందం కుదిరినా సమస్య కొనసాగుతూనే ఉండటం మొదటి కారణం. ఇరాన్ షియా దేశం. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ప్రధానంగా సున్నీ తెగల ఆధిపత్యంతో కూడినది. ఈ నేపథ్యంలో అఫ్ఘానిస్తాన్‌లో మైనారిటీలుగా ఉన్న షియా హజారా తెగ ప్రజలపై జరుగుతున్న హింసాకాండ, తీవ్ర వివక్షపై ఇరాన్ రగిలిపోవడం రెండో కారణం. దీనికితోడు రెండు దేశాల మధ్య 900 కిలోమీటర్ల (559 మైళ్ల) మేర తుర్కుమెనిస్తాన్ నుంచి దక్షిణాన పాకిస్తాన్ వరకు విస్తరించి ఉన్న సరిహద్దు పటిష్టంగా లేదు. ఇది కూడా ఘర్షణలు తేలిగ్గా చోటుచేసుకోవడానికి కారణం.

ఇరాన్-అఫ్ఘా

ఇరాన్ ఆగ్నేయ సరిహద్దులోని సిస్తాన్-బెలూచిస్తాన్ ప్రావెన్స్‌కు చెందిన ససులి సరిహద్దు వద్ద జరిగిన ఈ కాల్పుల సంఘటనకు తక్షణ హేతువు ఏమిటన్నదానిపై స్పష్టత లేకపోయినప్పటికీ, ఎంతోకాలంగా రగులుతున్న నీటి వివాదమే కారణంగా చెబుతున్నారు. తమ దేశానికి చెందిన నిమ్రోజ్ ప్రావెన్స్‌వద్ద ఇరాన్ సైనికులు కాల్పులు జరపడంతో ప్రతిగా వారు కాల్పులకు దిగారని అఫ్ఘానిస్తాన్ ప్రతినిధి అబ్దుల్ నఫీ తకర్ చెబుతున్నారు. ఇరాన్ అధికారులు దీనిని ఖండించారు. కాల్పులకు కారణం నీవంటే నీవంటూ రెండు దేశాలు పరస్పరం ఆరోపించుకున్నాయి. కాల్పుల సంఘటన జరిగిన వెంటనే ఇరు దేశాల మధ్య ప్రధాన వాణిజ్య మార్గమైన మిలాక్-జరంజ్ పోస్ట్‌ను ఇరాన్ తమ వైపు మూసివేసింది.

గతంలోనూ..

గత మార్చిలో సిస్తాన్-బెలూచిస్తాన్ ప్రావెన్స్‌లో ఇరాన్ సెక్యూరిటీ గార్డులు-తాలిబన్ల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఇరుపక్షాలు దీనికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వలేదు. ఈ సంఘటన జరిగిన మరునాడే అఫ్ఘానిస్తాన్ విదేశీ మంత్రిత్వశాఖ ఏడుగురు దౌత్యవేత్తలను టెహ్రాన్‌లోని తమ రాయబార కార్యాలయానికి పంపడం ఇందుకు ఉదాహరణ. ఇదే ప్రాంతంలో గత ఏడాది జులైలో కూడా ఇరు వర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక తాలిబన్ మరణించినట్టు అఫ్ఘానిస్తాన్ మీడియాలో వార్తలు వచ్చాయి. అఫ్ఘన్ పాలకులు దీనిపై అప్పట్లో ఏ విధమైన వ్యాఖ్యలు చేయనప్పటికీ, తమ భూభాగంలో తాలిబన్ల జెండాను ఎగురవేయడానికి ప్రయత్నించడమే ఇందుకు కారణమని ఇరాన్ పేర్కొంది. ఇదిలా ఉండగా హింసాత్మక సంఘటనల నేపథ్యంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి రెండు దేశాల మధ్య ముఖ్యమైన సరిహద్దు ప్రాంతాలను ఇరాన్ మూసివేసింది. అఫ్ఘానిస్తాన్‌లోని హిరాత్ ప్రావెన్స్‌కు చెందిన సరిహద్దు జిల్లా ఇస్లాం ఖలాలో తాలిబన్లు రోడ్డు వేయడానికి చేస్తున్న యత్నాలను ఇరాన్ గార్డులు అడ్డగించడం అప్పట్లో హింసాత్మక సంఘటనలకు దారితీసింది. అయితే 2021 డిసెంబర్‌లో ఈశాన్య ఇరాన్ సరిహద్దు ప్రాంతంలో తీవ్రస్థాయి సంఘర్షణలు చోటుచేసుకున్న నేపథ్యంలో షగలాక్ ప్రాంతంలో గోడ నిర్మాణానికి ఇరాన్ ఉపక్రమించింది.

నీటి వివాదం

నీటి వివాదంపై గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య అప్పుడప్పుడూ ఘర్షణలు చోటుచేసుకుంటున్నప్పటికీ, నీటి వాడకం విషయంలో యథాతథ స్థితిని కొనసాగిస్తున్నారు.ఈ వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలంటూ ఇటీవలి వారాల్లో అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వంపై ఇరాన్ అధికారుల ఒత్తిడి పెరిగింది. కాబూల్ సమీపంలోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టిన హిర్మండ్ నది ఇరాన్‌లోకి సిస్తాన్-బెలూచిస్తాన్ ప్రావెన్స్‌కు చెందిన హమన్ సరస్సు (ఇది మంచినీటి సరస్సు)లోకి చేరుతుంది. ఇరాన్‌లోకి ప్రవేశించడానికి ముందు అఫ్ఘానిస్తాన్‌లో ఈ నది 700 మైళ్లదూరం ప్రవహిస్తుంది. హిల్మండ్ పరీవాహక ప్రాంతంలో ప్రపంచంలోనే అతివిస్తారమైన ప్రదేశంలో భూములు సాగవుతున్నాయి. ముఖ్యంగా ఈ భూములు 4 వేల చదరపు కిలోమీటర్ల మేర ఇరాన్-అఫ్ఘానిస్తాన్ దేశాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ నదిపై డ్యామ్‌లను నిర్మించడం ద్వారా తమ భూభాగంలోకి నదీ ప్రవాహాన్ని అడ్డుకుంటున్నారంటూ ఇరాన్ ఎప్పటి నుంచో అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వాలపై ఆరోపణలు చేస్తూ వస్తోంది. సహజంగానే అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వాలు ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చాయి. 1973లో రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం. అఫ్ఘానిస్తాన్ ఏటా సగటున 820 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని ఇరాన్‌లోకి వదలాల్సి ఉంటుంది.

ఇరాన్ అధ్యక్షుడి ప్రత్యేక దూత హస్సన్ ఖాజ్మీ ఖోమీ ఇటీవల ఒక ప్రకటన చేస్తూ, గత ఏడాది కేవలం 27 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు మాత్రమే ఇరాన్‌లోకి ప్రవేశించిందని ఆరోపించారు. ఈ విధంగా క్రమంగా నీటిలభ్యత తగ్గిపోతే ఇరాన్ ఆగ్నేయ ప్రాంత ప్రజలకు జీవనాధారమైన హమన్ సరస్సు ప్రమాదంలో పడిపోతుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. అదీకాకుండా గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఇరాన్‌లో హమన్ సరస్సు పరీవాహక ప్రాంతంలో నీటికొరత కారణంగా 25% నుంచి 30% మంది ప్రజలు అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లినట్టు ఇరాన్ పార్లమెంట్ వెల్లడించడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ మధ్య కుదిరిన ఒప్పందాన్ని అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వం ఉల్లంఘిస్తూ డ్యామ్‌లను విపరీతంగా నిర్మించడమే ఈ దుస్థితికి కారణమని ఇరాన్ ఆరోపిస్తోంది. ఒప్పందం ప్రకారం తమ నీటి హక్కును కాపాడాలని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఇటీవల తాలిబన్లను కోరారు. తన మాటలను



్లన్‌ల అస్థిర బంధాలు

కరవు పరిస్థితులు రెండు దేశాల సంబంధాలను సంక్లిష్టం చేస్తున్నాయి. తాలిబన్లతో నీటి విషయంలో చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా ఇరాన్ గుర్తించకపోవడం గమనార్హం. ఇరాన్‌కు ఇష్టమున్నా లేకపోయినా హమన్ సరస్సు భద్రతారీత్యా అఫ్ఘానిస్తాన్‌తో సత్సంబంధాలు నెరపక తప్పదు. ఇప్పటికీ ఇరాన్ తన రాయబార కార్యాలయాన్ని అఫ్ఘానిస్తాన్‌లో కొనసాగించడానికి ఇదో కారణం.

జాతుల మధ్య వివాదం

ఇరాన్ ప్రధానంగా షియా దేశం కాగా, తాలిబన్లలో సున్నీ ఛాందసవాదులు అధికం. చారిత్రకంగా రెండు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉండటానికి ఇది మరో కారణమని

తాలిబన్లు పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని ఇటీవల సుస్తాన్-బెలూచిస్తాన్ ప్రావెన్స్‌లో పర్యటించినప్పుడు ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో అఫ్ఘన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కూడా ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అయితే తాము ఒప్పందాన్ని ఎన్నడూ ఉల్లంఘించలేదని తాలిబన్లు చెబుతున్నారు.

అఫ్ఘానిస్తాన్ ఇంధన, నీటిపారుదల మంత్రి మతుల్లా అబిద్ మాట్లాడుతూ.. ఒప్పందం ప్రకారమే, గత ఏడాది ఇరాన్‌కు తాము నీటిని వదిలామని, అక్కడి కరవు పరిస్థితుల నేపథ్యంలో నీటి సమస్యను మరింత ఎక్కువచేసి చూపిస్తున్నదని ఆరోపించారు. ఈ రెండు దేశాల దౌత్య వ్యవహారాల్లో ఈ నీటి సమస్యే ప్రధానంగా ఉంటోంది. ఇటీవల ఉజ్బెకిస్తాన్‌లో ఇరాన్, అఫ్ఘానిస్తాన్ విదేశాంగ మంత్రులు అమీర్-అబ్దుల్లా హైన్, అమీర్‌ఖాన్ ముత్తాఖి మధ్య ఈ విషయంపై చర్చలు జరిగాయి కూడా. ప్రస్తుతం ఇరు దేశాలు నీటి సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నప్పటికీ, సంబంధాలు మాత్రం 'అస్థిరంగా'నే ఉన్నాయని చెప్పక తప్పదు. నిజానికి గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల్లో నెలకొన్న

ముందే చెపుకున్నాం కదా.. అఫ్ఘానిస్తాన్‌లోని అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఇరాన్ కోరుతోంది. ముఖ్యంగా అఫ్ఘానిస్తాన్‌లో తీవ్ర వివక్షకు, హింసకు గురవుతున్న షియా హజారా మైనారిటీ తెగల భద్రత విషయంలో ఇరాన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ చాలా సంవత్సరాలుగా అస్థిరత రాజ్యమేలుతున్న అఫ్ఘానిస్తాన్ తాలిబన్లలో ఒక వర్గానికి, అటు అఫ్ఘన్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ వస్తోంది. ఎవరు అధికారంలో ఉన్నా తనకు సమస్య రాకూడదన్నదే ఇక్కడ ఇరాన్ అనుసరించిన ద్విముఖ వ్యూహం.

2001లో యూఎస్ అఫ్ఘానిస్తాన్‌లోకి ప్రవేశించినప్పుడు.. ఇరాన్ యూఎస్ దళాలకు సహకరించింది. అంతేకాదు హిరాత్ ప్రావెన్స్‌ను స్వాధీనం చేసుకోవడంలో నార్తన్ అలయెన్స్ దళాలకు పూర్తి మద్దతునిచ్చింది. 2001-2021 మధ్యకాలంలో ఇరాన్-తాలిబన్లకు మధ్య సంబంధాలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వం.. ఇరాన్ తాలిబన్లకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా వారికి అవసరమైన సహాయం అందిస్తోందని ఆరోపించింది. 2010లో ఇరాన్‌కు చెందిన కుడ్స్ ఫోర్స్ అధికారిని నాటో దళాలు అఫ్ఘానిస్తాన్‌లో అరెస్ట్ చేశాయి. తాలిబన్లకు ఆయుధాలు సరఫరా చేస్తున్నాడన్నది ఈయనపై మోపిన ఆరోపణ. హిరాట్ డ్యామ్‌ను ధ్వంసం చేయడానికి ఇరాన్ ప్రయత్నించిందని కూడా 2017లో నాటి అఫ్ఘన్ ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. చివరకు అమెరికా తన సైనిక దళాలను ఉపసంహరించుకోవడంతో 2021 వేసవి కాలంలో తాలిబన్లు తిరిగి అఫ్ఘానిస్తాన్ పగ్గాలు చేపట్టారు.

తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత హక్కానీ నెట్‌వర్క్‌కు కీలక శాఖలు అప్పగించడం ఇరాన్‌కు కొరుకుడు పడని అంశం. ఎందుకంటే గతంలో హక్కానీ గ్రూపుతో పోరాడిన చరిత్ర ఇరాన్‌ది. ఇక హక్కానీ వర్గానికి పూర్తి మద్దతు ఇస్తున్న పాకిస్తాన్‌తో ఇరాన్‌కు సంబంధాలు సరిగ్గా లేవు. పాకిస్తాన్‌లో షియాలపై జరుగుతున్న దాడులు ఇరాన్‌కు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. ఇదే సమయంలో రెండు దేశాల సరిహద్దుల్లో సంఘర్షణలు సర్వసాధారణమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అఫ్ఘానిస్తాన్‌లో పాక్ ప్రాబల్యం పెరగడం ఇరాన్‌కు ఎంతమాత్రం ఇష్టం లేదు. పాక్ ప్రాబల్యాన్ని భారత్ కూడా వ్యతిరేకిస్తున్నప్పటికీ, భారత్-ఇరాన్‌ల మధ్య సంబంధాలకు యూఎస్ ఆంక్షలు అడ్డుగోడగా నిలిచాయి. ఇక ఖతార్, టర్కీలతో ఇరాన్‌కు సత్సంబంధాలున్నా, అవి పాక్‌కు అనుకూలం కావడం ఇబ్బందికరంగా మారింది. ఇరాన్ ఇటువంటి సంక్లిష్ట సంబంధాల చిక్కుముడిలో చిక్కుకొని సతమతమవుతున్న నేపథ్యంలో షియా హజారా తెగకు చెందిన మౌలావీ మహదీని ఒక జిల్లా షాడో గవర్నర్‌గా నియమించడం ద్వారా తాలిబన్లు ఇరాన్‌ను సంతృప్తిపరచడానికి చేసిన యత్నం పెద్దగా సత్ఫలితాలనివ్వదనేది అర్థం కావడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు.

ఎన్ని విభేదాలున్నప్పటికీ 2021లో అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి ప్రపంచంలో ఏకాకులుగా ఉన్న తాలిబన్లకు ఇరాన్‌తో సంబంధాలు దెబ్బతినడం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అదీకాకుండా గత 40 ఏళ్ల కాలంలో జరిగిన నిరంతర యుద్ధాల కారణంగా అఫ్ఘానిస్తాన్ దయనీయ పరిస్థితికి చేరుకుంది. 40 లక్షల మంది ఆ దేశ ప్రజలు ప్రస్తుతం ఇరాన్‌లో తలదాచుకుంటున్నారు. 'పొరుగు దేశాలతో' సంఘర్షణ తమకు ఎంతమాత్రం ఇష్టంలేదని తాలిబన్లు పదే పదే ప్రకటించడానికి నేపథ్యం ఇదే. సమస్యలున్నా సంబంధాల విషయంలో ఇప్పటివరకు రెండు దేశాలు విజ్ఞతతో వ్యవహరిస్తుండడం కొంత సానుకూల పరిణామం. పరిస్థితి చేయిదాటక ముందే ఒక అంగీకారానికి రావడం శ్రేయస్కరం. ★

2025 నాటికి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో నిర్దేశించారు. ఆ దిశగా ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయి. భారత్ కూడా ఈ లక్ష్యాలను అందుకోవటానికి తన వంతు కృషి చేస్తోంది. అయితే ఈ ప్రయాణం ప్రస్తుతం ఏ దిశగా సాగుతోందో చూద్దాం.

'బలపం పట్టాల్సిన చేతులతో
బండచాకిరీ చేస్తూ పసిజీవితాలను నాశనం చేసుకుంటున్నారు..
చిన్నారులను చదివిద్దాం.. వారి భవిష్యత్తును కాపాడదాం..'

ఈ నినాదం మనం వినడం కొత్త కాదు. బాలకార్మిక వ్యవస్థను తరిమి కొట్టాలని పిలుపునిచ్చే సంస్థల ప్రచార కార్యక్రమాల్లో ఈ తరహా నినాదాలను తరచూ వింటూ ఉంటాం. అసలు బాల కార్మికులంటే ఎవరు? 18 ఏళ్ల లోపు పనిచేసే వారంతా బాలకార్మికులే అని బాలల హక్కులపై ఐరాస సదస్సు పేర్కొంటే, 15 ఏళ్ల లోపు పనిచేసే వాళ్లందరినీ ఆ పేరుతో పిలవాలని అంతర్జాతీయ కార్మిక సదస్సు పేర్కొంటోంది.

నిర్వచనాలు పక్కన పెడితే..

బాలలకు కొన్ని హక్కులున్నాయి. ఆరోగ్యంగా జీవించే హక్కు , సామాజిక భద్రత పొందే హక్కు, ఉచిత నిర్బంధ విద్యను పొందే హక్కు, విశ్రాంతిగా ఉండే హక్కు, ఆటలు, వినోద కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు.. వాటిలో కొన్ని. చాలా మంది ఈ హక్కులకు దూరంగా జీవిస్తున్నారు. పేదరికం, కుటుంబ పరిస్థితుల కారణంగా చిన్నాచితకా పనులు చేస్తూ కుటుంబ పోషణలో పాలు పంచుకుంటున్నారు. ప్రాణాలను పణంగా పెట్టి మరీ ప్రమాదకరమైన పరిస్థితుల్లో.. గనులు, పేలుడు పదార్థాలు, బాణసంచా, అగ్గిపెట్టెల తయారీ, ఇటుక బట్టీలు, తివాచీ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. హోటళ్లలో బాలలతో పని చేయించరాదు. మద్యపానం నుంచి వారిని దూరంగా ఉంచాలి. వాటిని వారి ద్వారా తెప్పించుకోవటం నేరమని ప్రభుత్వ హెచ్చరికలు ఉన్నా, చాలామంది పిల్లలు ఈ పనుల్లో ఉండటం గమనించవచ్చు. కుటుంబ నేపథ్యం ఒక్కటే కాకుండా, ప్రపంచీకరణ కారణంగా పెరుగుతున్న ఆర్థిక అంతరాలు బాలకార్మికులను పెంచుతున్నాయి.

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

బాలకార్మిక వ్యవస్థ గురించి అధ్యయనం చేసి, దాని నిర్మూలనకు చేపట్టవలసిన చర్యలను సిఫారసు చేసేందుకు ప్రభుత్వం 1979లో గురుపాద స్వామి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సిఫారసుల ఆధారంగా బాలకార్మిక వ్యవస్థ (నిషేధం-నియంత్రణ) అనే చట్టాన్ని 1986లో సిద్ధంచేశారు. కొన్ని ప్రమాదకరమైన వృత్తులను, పరిశ్రమలనూ గుర్తించి వాటిలో పిల్లలు పని చేయడాన్ని నిషేధించింది. ఈ చట్టరీత్యా చర్యల ఆధారంగా బాలకార్మిక వ్యవస్థపై ఒక జాతీయ విధానాన్ని 1987లో రూపొందించారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో బాలలను ప్రమాద కరమైన పనుల నుండి మానిపించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు, చర్యల ద్వారా వారికి నాణ్యమైన విద్యను అందించాలని సూచించింది. చదువుకోవడం బాలల హక్కు అని, ఆ హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని తెలిపింది. కార్మిక చట్టాలను ఉల్లంఘించి బలవంతంగా పనుల్లోకి తీసుకునే యజమానుల నుంచి వసూలు చేసిన జరిమానాతో ఆ కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కల్పించాలని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది.

బాలల హక్కులపై ఐక్యరాజ్య సమితి ఒడంబడికను సంక్షిప్త రూపంలో చెప్పాలంటే.. బాలల్ని నిర్బంధించరాదు. లైంగిక దూషణ చేయరాదు. బాలల సంక్షేమంలో దోపిడీ ఏ రూపంలో ఉన్నా ప్రభుత్వాలు నిషేధించాలి. 18 సంవత్సరాలలోపు వయస్సు గలవారిని విడుదల చేయటానికి వీలులేని నేరాలకు ఉరి శిక్షగాని, యావజ్జీవ శిక్షగాని విధించరాదు. దేశంలో గాని, అంతర్జాతీయంగా గాని బాలలకు ఇంతకంటే మెరుగైన హక్కులను అందించే చట్టాలు ఉంటే వాటిని పొందడానికి పిల్లలకు హక్కు ఉంది. కానీ వాస్తవాలు ఎలా ఉన్నాయో చూద్దాం.

దేశంలో పుట్టిన 12 మిలియన్ల బాలికల్లో 3 మిలియన్ల మంది తమ 15వ పుట్టిన రోజును, మిలియన్ మంది మొదటి పుట్టిన రోజు జరుపుకోకుండానే మరణిస్తున్నారు. లింగవివక్ష వల్ల ప్రతి ఆరుగురిలో ఒక బాలిక మృత్యువాత పడుతోంది. 50% బాలబాలికలకు పోషకాహారం అందడం లేదు. ఇక రెండేళ్ల లోపు వయస్సు గల శిశువులలో 58 శాతం మందికి పూర్తిగా వాక్సినేషన్ అందడం లేదు. దేశంలో 60 శాతం పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) భారత్‌లోని స్థితిగతులను 2017లో గణాంక సహితంగా వివరించింది. దేశంలో 25 మిలియన్ల నుంచి 30 మిలియన్ల వరకు బాలకార్మికులున్నారని, వారిలో 50 శాతం మంది పాఠశాలలకే వెళ్లడం లేదని పేర్కొంది. 15-17 ఏళ్ల మధ్య ఉన్న వారిలో దాదాపు 20 శాతం మంది ప్రమాదకరమైన పరిశ్రమల్లో పనిచేస్తున్నట్టు చెప్పింది. 17 ఏళ్లు

నిండకుండానే పనుల్లో చేరుతున్న వారి సంఖ్య కోటికి పైగానే ఉంది. సమస్య ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే భారత్‌లో ఈ సవాలును అధిగమించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నారు నిపుణులు. 2002లో మొదటిసారి అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక (జూన్ 12) దినోత్సవాన్ని ప్రారంభించింది. ఏటా ఓ థీమ్‌తో దీనిని జరుపుకుంటున్నారు. మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ రవాణా సహా వ్యభిచార కూపంలోకి బాలికల్ని దింపటానికి ప్రధాన కారణం బాలకార్మిక వ్యవస్థే. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్థానిక ప్రభుత్వాలు సహకరించాలని ఐఎల్ఓ పిలుపునిస్తోంది. అంతర్జాతీయ సంస్థలూ ఇందులో పాలు పంచుకుంటున్నాయి. చిన్నారులను ఈ కూపంలో నుంచి బయటపడేసి ఉన్నత విద్య అందించేందుకు కృషి చేస్తున్నాయి. పిల్లలు పనుల్లోకి వెళ్లకుండా రక్షించుకోవాలని సూచిస్తున్నాయి.

మార్పు దిశగా అడుగులు

కేంద్రం చేపట్టిన అందరికీ విద్యా విధానం (సర్వశిక్షాభియాన్)లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విధానాన్ని జోడించారు. బాలకార్మిక వ్యవస్థకు ప్రధాన కారణం కుటుంబాల పేదరికమని అనేక అధ్యయనాల ద్వారా తెలుస్తోంది. అందువల్ల బాలకార్మికులను పని నుంచి విముక్తులను చేసి, వారికి పునరావాసం కల్పిస్తున్నారు. వారి కుటుంబాలకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల కింద సహకారాన్ని అందించే చర్యలు చేపట్టారు. ఉదాహరణకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కూడా ఇతోధికంగా ఉపయోగపడుతోంది. అంతర్జాతీయ కార్మిక సంఘం, అమెరికా ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ కూడా భారత ప్రభుత్వ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన పథకాలకు సహకారాన్ని అందిస్తున్నాయి.

గణాంకాల ప్రకారం

2000 నుంచి 2016 మధ్య ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మికుల సంఖ్య 38 శాతం వరకు తగ్గింది. అంటే పనిచేస్తున్న పిల్లల సంఖ్య 9.4 కోట్ల మంది వరకూ తగ్గింది. కొన్ని దేశాలు వ్యతిరేక దిశలోనూ నడుస్తున్నాయి. 2014లో కార్మికులకు ఉండాల్సిన కనీస వయసును బొలివియా 14 నుంచి పదేళ్లకు తగ్గించింది. దీనిపై పెద్ద వివాదమే చెలరేగింది. మానవ హక్కుల సంస్థలపై తీవ్రమైన విమర్శలు వచ్చాయి. కొన్ని దేశాలు కూడా బాలకార్మిక వ్యవస్థను చట్టబద్ధం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మిక వ్యవస్థ నిషేధం విధించాల్సిన అవసరం ఏముంది? అని కొందరు నిపుణులు ప్రశ్నిస్తున్నారు. 'ఈ నిషేధం ప్రమాదకరం, అనవసరం' అని అంతర్జాతీయ విద్యావేత్తల బృందమొకటి ఆ మధ్య వ్యాఖ్యానించింది. కొవిడ్ -19 వల్ల ఆర్థిక వ్యవస్థకు తూట్లు పడటం వల్ల బాలకార్మిక వ్యవస్థపై ఉన్న నిషేధం ఎత్తి

రేపటి తరాన్ని నిర్లక్ష్యం చేసిన ఏ దేశమైనా దారుణమైన ఫలితాలను చవిచూడవలసిందే. అందుకే బాలల శారీరక, మానసిక వికాసానికి, అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలి. బాలల రక్షణకై శిశు సంరక్షణాలయాలు నిర్వహించాలి. తల్లిదండ్రులు ఇద్దరూ పనుల్లోకి వెళ్లినట్లయితే ఆ బాలల బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి. పిల్లలను ఎవరైనా హింసించినా, దౌర్జన్యం చేసినా, వేధించినా నేరంగా పరిగణించాలి.

వేయాలనే డిమాండ్లు మరింతగా పెరిగాయి. ఆఫ్రికా లాంటి దేశాల్లో బాలకార్మికులు సర్వ సాధారణం. 2016 అంచనాల ప్రకారం.. అక్కడ ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒక బాల కార్మికుడున్నాడు. బాలకార్మికుల్లో ఎక్కువమంది కుటుంబ వృత్తులు, వ్యాపారాల్లోనే ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్నా రని ఐఎల్‌వో వివరించింది. దీన్ని అడ్డుకునేందుకు ఐరాస తీసుకొచ్చిన నిబంధనలను 180కిపైగా దేశాలు ఆమోదించాయి.

మరింత కఠిన చట్టాలు అవసరం

రేపటి తరాన్ని నిర్లక్ష్యం చేసిన ఏ దేశమైనా దారుణమైన ఫలితాలను చవిచూడవలసిందే. అందుకే బాలల శారీరక, మానసిక వికాసానికి, అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలి. బాలల రక్షణకై శిశు సంరక్షణాలయాలు నిర్వహించాలి. తల్లిదండ్రులు ఇద్దరూ పనుల్లోకి వెళ్లినట్లయితే ఆ బాలల బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి. పిల్లలను ఎవరైనా హింసించినా, దౌర్జన్యం చేసినా, వేధించినా నేరంగా పరిగణించాలి. బాలల్ని రక్షించేందుకు ప్రభుత్వాలు చట్టాలు చేయాలి. శరణార్థులుగా మారిన బాలలకు మానవతతో సాయం చేయాలి. మానసికంగా, శారీరకంగా దివ్యాంగులైన వారి వృద్ధికి, వారిలో ఆత్మ విశ్వాసం పెంపుదలకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. బాలకార్మిక వ్యవస్థ సంక్లిష్టమైన సామాజిక, ఆర్థిక సమస్య. దీన్ని నిర్మూలించడానికి స్థిరమైన, దీర్ఘకాల కృషి అవసరం. చట్టాలు సమగ్రంగా ఉండాలి. ఈ చట్టాల అమలుకు అవసరమైన పటిష్ట యంత్రాంగం కూడా ఉండాలి. రాజకీయ చిత్తశుద్ధి లేనిదే బాలకార్మిక వ్యవస్థను తొలగించలేం. ఈ వ్యవస్థ నిర్మూలన చట్టంతో పాటు విద్యాహక్కు చట్టం లాంటి వాటినీ సమర్థంగా అమలు చేయాలి. వీటితో పాటు బాలల సమగ్ర అభివృద్ధికి, రక్షణకు కార్యాచరణ ప్రణాళికను రచించి అమలు చేయాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించటం వీలవుతుంది. ★

చరైవేతి

మే 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రుత్విక్కులతో, హోమంతో (హిందుత్వంతో) పార్లమెంట్ కొత్త భవంతిని జాతికి అంకితం చేసే కార్యక్రమం మొదలుపెట్టారు. సాధువులు, మతాధిపతుల చేతిలో నుంచి ధర్మదండం (సెంగోల్) తీసుకోవటమూ, వీరందరి నుంచీ ఆశీస్సులు పొందటమూ – ఇవ్వన్నీ ఈ భూమివాసుల సహజ లక్షణాలు. 'ఈ పుడమి నా భూమి, నేనామె పుత్రుడను' అని సహజంగా అనుకొన్న వ్యక్తి కాబట్టే, ఏమయినా దోషాలు ఉన్నప్పటికీ వాటికి అసలు విలువ ఇవ్వలేదు. మనమూ ఇవ్వం. ఇదే 'గీత' చెబుతోంది. 'సహజమ్ కర్మ కౌంతేయ, స-దోషమపి న త్యజేత్!'

'స'దోషమపి' – దోషం ఉన్నా కూడా, సహజమైన దైవీయ సంకల్పానికి దోషాలు అడ్డొస్తాయా? 'Dams are temples' అని నెహ్రూ (అంటే, తిండియే దేవుడు' అని) అంటే మోదీ 'ఈ పార్లమెంట్ (ప్రజలే) నా దేవుడు' అన్నారు!

నేను విన్నాను, సాయం ఆకాశవాణి వార్తల్లో "I hate hinduism" అనీ, "Bhakra - Nangal dams are the new temples of India" అనీ, "Sanskrit is a dead language" అనీ, damల నిర్మాణం అంతా corruptions" గోలపెడతారేంటి. ఆ డబ్బు మన వాళ్ల దగ్గరే గదా ఉన్నది! అనీ, మురికి కూతలు కూసినవాడు ఇవ్వాళ సోదిలోకి లేకుండా పోయాడు. (ఇక మరి కనిపించడు. తథాస్తు!) అతగాడు హేళన చేస్తూ తన చేతి కర్రగా వాడుకున్న ధర్మదండం, ఇవ్వాళ హిందూ భూఖండం మొత్తాన్ని శాసిస్తూ పార్లమెంటులో కూర్చుంది!

అసలు సెంగోల్ ఎందుకు? పరిపాలనపై ధర్మం ఆధిక్యతను ప్రదర్శించుకోవటానికి ఓ 'పాలకశక్తి, దండిస్తుంది సుమా!' అని హెచ్చరించటానికి.

ఇంక, ఇవ్వాళ – ఈ చెవులతోనే, ఈ కంటితోనే కాస్చుతున్నాము. మోదీ మహానుభావుడి నోటి వెంట. 'చచ్చిపోయింది' అని అతడు మురికి కూత కూసిన సంస్కృత వాక్కులు "చరైవేతి! చరైవేతి! (నడు, నడు, సాధకా, ఆగకు!) అనేదే నన్ను నడిపిస్తోంది!" (ఐతరేయ బ్రాహ్మణం, ఋగ్వేదం) అన్నారీయన!

దీని కథ; హరిశ్చంద్రుడు పుత్రుడి కోసం వరుణదేవుణ్ణి ప్రార్థించి రోహితుణ్ణి పొందాడు. కానీ అతడు పుట్టగానే వరుణదేవుడికే దానం ఇస్తానన్న మాట విస్మరించాడు. అయితే, తన తండ్రి యజ్ఞం చేసి పశువులాగా తననే బలి ఇవ్వాలని వరుణుడు వత్తిడి చేస్తున్నాడని తెలిసి, ఆ కుమారుడు అరణ్యానికి పారిపోయాడు. ఒక వృద్ధుడు కనిపించి, 'మీ నాన్న ఇంకో కుర్రాణ్ణి తెచ్చాడు. బలి ఇవ్వబోతున్నాడు' అన్నాడు. కుర్రాడు ఆవేదనపడ్డాడు. 'అయ్యో, నా బదులు ఎందుకు? నేనే పోతా?' అనుకున్నాడు. నడుస్తున్నకొద్దీ రోహితుడికి తన మీద తనకే అవిశ్వాసం కలగసాగింది. 'నన్ను మా నాన్న ఆమోదించకపోతే! ఆ కుర్రాణ్ణే బలి ఇస్తానంటే!.. మా నాన్నకు అబద్ధపు దోషం రాకూడదు. ఆ కుర్రాడు బలి అవ్వకూడదు. కనక, నేనే ఈ సరయూ నదిలో పడి మరణిస్తా' – ఇలా అనుకుంటూ రోహితుడు ఆ నదిలో దూకబోయాడు. ఆ వృద్ధుడు, 'నాయనా, సాధించలేను అని నిరుత్సాహపడకు" చరైవేతి! నడు, నడు!" అన్నాడు. కొంత దూరం వెళ్లాక రోహితుడు మళ్లీ 'అసలు నేనెందుకు పుట్టాను, మహాత్మా నా తండ్రిని దోషిని చెయ్యటానికా? అదిగో నది...!' వృద్ధుడు, 'నాయనా, ధర్మం కోసం నడిచే పాదాలు పూలు కురిపిస్తాయి. అన్ని పాపాలు నశిస్తాయి.

హిందూస్తాన్ పార్లమెంట్

బ్రిటిష్ పార్లమెంట్‌ను హిందూస్తాన్ పార్లమెంట్‌గా అవతరింపజేశారు ప్రధాని మోదీ. పార్లమెంట్ ఆవరణలో వినిపించిన వేద మంత్రాలు, వాటి సానుకూల ప్రకంపనలు విస్తరిస్తున్న సమయంలో మోదీ సెంగోల్‌కు సాష్టాంగ నమస్కారం చేశారు. తద్వారా అభిప్రాయాలు ఎలా ఉన్నా దైవ నిర్ణయాన్ని అమలు పర్చడం అత్యంత ముఖ్యమనే విషయాన్ని వ్యక్తం చేస్తూ సాష్టాంగ నమస్కారం చేశారు. పార్లమెంట్ భవంతికి పవిత్రత చేకూరింది. మనం ప్రతిదానిని పవిత్రంగా చూస్తామన్న అంశం ప్రపంచానికి చేరింది. హిందూ సామ్రాజ్య స్థాపనకు సెంగోల్‌తో పునాది. 60 సంవత్సరాలు ఏలిన వేరే ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకోవడానికి ఏమీలేదు. 10 సంవత్సరాల్లో 60 సంవత్సరాల కంటే ఎక్కువ పనులు చేశారు మోదీ. అఖండ భారత్ అనుకున్న దానికంటే ముందే ఏర్పడవచ్చు. సర్వజనుల సంక్షేమం కోసం ధర్మదండాన్ని చేతబూనుదాం. భారత ప్రతిభను ప్రకటిద్దాం. ఉన్నత జీవనానికి శ్రమిద్దాం. జై శ్రీరామ్.

– జానకిరాం, శివలింగం, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా.
– దంతూరి వెంకటేష్, భువనగిరి

ధర్మబద్ధ నిర్ణయాల కోసమే

ఎంత ఎదిగిన ఒదిగినా ఉండాలనే విషయాన్ని ఆ కార్యక్రమంలో మోదీ ప్రదర్శించి చూపారు. అదే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చింది. ప్రతీ వేద పండితులని దగ్గరికి ధర్మదండం తీసుకుని ఆశీర్వాదం తీసుకున్న విధానం బాగా అనిపించింది. ఆ దండాన్ని మన పార్లమెంటులో ప్రతిష్ట చేయడం అందరికీ ఒక సూచన. ఏ నిర్ణయమైనా తీసుకునే ముందు అందరూ ధర్మబద్ధమైనదని భావించి నిర్ణయం చేయాలని గుర్తు చేస్తున్నది. మన చరిత్ర, సంప్రదాయాల గురించి ప్రపంచానికి, భారతీయులకి తెలియచేశారు.

దుర్గాప్రసాద్ మారెల్ల
నగర కార్యవాహ వనస్థలిపురం

చరైవేతి

గుండు సుబ్రహ్మణ్యదీక్షితులు
ప్రముఖ కథా రచయిత

లోకానికి నీవల్ల వెలుగులు వ్యాపిస్తాయి... నడు! చరైవేతి! చరైవేతి!' అన్నాడు. మళ్లీ కొంతదూరం వెళ్లాక, "నేను సాధించలేను స్వామీ! ఇక్కడే చస్తాను!' అన్నాడు. వృద్ధుడు అన్నాడు. 'నీ కర్తవ్యాన్ని మర్చిపోతున్నావా? నువ్వు కాకపోతే ఎవడయ్యా అబద్ధం చెప్పినందుకు నీ తండ్రికి వచ్చిన పాపాన్ని పోగొట్టేది!.. చరైవేతి! చరైవేతి!" మళ్లీ కొంతదూరం తర్వాత వృద్ధుడు అన్నాడు,"నాన్నా, నడిచే వ్యక్తికి అమృతత్వ సిద్ధి కలుగుతుంది. అతడు దాన్నే లోకానికి పంచుతాడు.... చరైవేతి! చరైవేతి!" రోహితుడన్నాడు, "అయ్యో ఆ బాలుడు తగలబడుతున్నాడో ఏమో! ఓ వరుణదేవా! ఎక్కడున్నావు? ఆపు, ఆపు ఆ మరణం ఆపు! ఇదుగో నన్నే తీసుకుపో!'

– రోహితుడు చటుక్కున నదిలోకి దూకేసాడు!

నది రెండుగా చీలింది! రోహితుడు క్షేమంగా గట్టుమీదున్నాడు!

హఠాత్తుగా ఆ వృద్ధుడి ఆకారం మారిపోయింది!

"నాయనా నేనే వరుణుణ్ణి. నీలాంటి కార్యశీలుర వల్ల ఎవరికీ మృత్యువు రాదు. నీకూ ఆబాలుడికీ మృత్యువు లేదు. అసలా బాలుడే లేడు! ఇదుగో నీ రాజభవనం. వెళ్లి నీ తండ్రిని కలుసుకో. మీ ఇద్దరి వల్లా లోకమంతా అమృతమే!

"అమృతో భవ! అమృతోత్సవం భవ!" అంటూ వరుణుడు మాయమయ్యాడు.

(సంస్కృతం: చరైవేతి = చర + ఏవ + ఇతి = నడవటమే, నడవటమే, నడవటమే.....)

ఇది మన సంస్కృతంలో ఉంది. కనుకనే 'చచ్చింది' అన్నాడు. 'అదేదో నువ్వే చేసుకో' అని అనకుండానే మోదీ దాంతోనే తాను నడుస్తున్నానని కుండబద్దలు కొట్టి చెప్పాడు! నిజానికి ఇవ్వాళ్టికి కూడా మన లోతట్టు, గ్రామాల్లో సంస్కృతంతో కలిసిన తెలుగే నడుస్తోంది! అచ్చ తెనుగు రాదు! లేదు!

ఇంక మరోటి

నవీన పర్వ కేలియే-న వీన ప్రాణచాహియే,
స్వతంత్ర దేశ వోగయా-ప్రభుత్వ మయ దిశామయీ, / ఏక్, దో-ఏక్ దో- దక్షిణవృత్-వామవృత్-ఏక్, దో ॥ నవీన॥

(కొత్త కాలానికి (తరానికి) కొత్త ప్రాణం కావాలి. దేశం స్వతంత్రమైంది. (మన ప్రభుత్వానికి దారి చూపుదాం. నడుద్దాం, ఏక్, దో-కుడివైపు-ఎడమవైపు - ఏక్, దో)

ఇందులో మొదటిచరణాన్ని మోదీ మొన్న ఉదహరించారు. 'కొత్త కాలం వచ్చింది, కొత్త ప్రాణం కావాలి' అంటే, 'యువతరంలో దేశం పట్ల భక్తి పెరగాలి. అప్పుడు దేశం దూసుకుపోతుంది' అని ఆయన ఆలోచన... 1950వ దశకంలో, అంటే స్వతంత్రం వచ్చిన 5,6 ఏళ్ల తర్వాతి కాలంలో, హైస్కూల్లో ఉన్న రోజుల్లో ఆర్.ఎస్.ఎస్. శాఖలో పథ సంచలన్ చేస్తూ, మేము పాడిన గీత్ ఇది! 'దిసామయీ' అన్నప్పుడు రక్తం చివ్వుమని పైకిలేచి, ఒళ్లు సలసలా కాగేది! ఆ తర్వాతి కాలంలో మేం, దేశ నాయకుల ఉపన్యాసాలు విన్నాం, 'మనది పేద దేశం. ముప్పాతిక మందికి చదువులేదు. ఇంగ్లీషు అసలు రాదు. మన రైతులు విదేశాలకు ఎలా వెడతారు? వాళ్లు వస్తే వాళ్లతో ఎలా మాట్లాడతారు... ఆంగ్లేయులు అంతా దోచుకుపోయారు. ప్రభుత్వం దగ్గర డబ్బులేదు. ప్రజలే నడుపుకోవాలని గాంధీగార న్నారు. కనుక ప్రజలు ప్రభుత్వానికి డబ్బు కడుతూ పోషించండి– పాపం, మీరు పేదవారే...' అనే తప్పుడు మాటలు వినేవాళ్లం. నెహ్రూ అయితే – 1962లో చైనా దాడి సందర్భంగా తనే తిరిగి జనం నించి పోగు చేసిన టన్నుల కొద్దీ నోట్లు–అది అంతా ఏమైంది? అతని డైనస్టి పేదవారిని ఉద్ధరిస్తోందా? అసలు న్యాయాన్నీ, ధర్మాన్ని నా దేశంలో నేను చూస్తానా?' అని బరువు గుండెతో గడిపిన రోజులు ఎన్నో!

ఇదిగో ఇన్నాళ్లకి తనే వచ్చేసింది ధర్మదండం!

మన తరం వాళ్లం (పాతవాళ్లకన్నా) ఎంత అదృష్ట వంతులం!

మురికి కూతలు కూసేవాళ్లను 'రాముడే లేడు, రామరాజ్యం ఎట్లా వస్తుంది?' అనే పిచ్చివాగుడు వాళ్లను, పార్లమెంటు సభ్యులను – ధర్మదండం 'ఖబడ్దార్' అని ప్రతిరోజూ హెచ్చరిస్తూ ఉండదా? ధర్మదండం మీద ఉన్న, ఆ నందిని ఎక్కి కూర్చున్న (కనబడని) పరమశివుడు ఏమి చేస్తాడో మనకు తెలీదా?

ఆయనకు మూడో కన్ను ఉన్నది ఇందుకోసమే కాదా!

జయ్ సెంగోల్. జయ భారత్‌మాత! జై శ్రీరామ్।

వారి వెనుక సంఘ శక్తి ఉంది

శ్రీరాముని పట్టాభిషేకం మనం చూడలేదు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం చూడలేదు. వాటిని కనులారా వీక్షించినట్లనిపించింది. ఆ కార్యక్రమం పట్టాభిషేకం కాకపోవచ్చు. కానీ భారతదేశం హిందూ ధర్మానికి పుట్టినిల్లు అని, ఇది హిందూ దేశం అని మరొక్కమారు సగర్వంగా ప్రపంచానికి చాటిన రోజుగా భావించవచ్చు. స్వాతంత్ర్యం లభించినా బానిసత్వ మరుగుజ్జుతనం వల్ల మన జాతి ఔన్నత్యాన్ని, సనాతన ధర్మాన్ని ఎలుగెత్తి చాటుకోలేని నిస్సహాయ స్థితిలో మిగిలాం. సెక్యులరిజం పేరుతో హిందూధర్మాన్ని చంపే ప్రయత్నం సాగింది. మహనీయులు డాక్టర్‌జీ ఇదంతా ముందే కలగని ఉంటారు. అందుకే సంఘాన్ని స్థాపించారు. డాక్టర్‌జీ స్వప్నం నేడు సాకార మవుతున్నది. బానిసత్వపు మరకలను రూపుమాప డానికి ఇన్నేళ్లు పట్టింది. ఇక పరమ వైభవ స్థితికి చేరుకోవడానికి ఇక ఎంతో సమయం పట్టదు. అందుకే ఇప్పుడే ఇంకా ఎక్కువ పనిచేయాలి.

ఆర్య ద్రావిడ సిద్ధాంతాలతో దేశాన్ని విడదీయ చూస్తున్న మూర్ఖులకు, చోళరాజుల సెంగోల్ ధర్మదండం జాతిని ఒక్కటి చేసే వారధిగా మారింది. భవన నిర్మాణంలో వాడిన ప్రతి వస్తువు దేశం నలుమూలల నుంచి సేకరించడం ఐక్యతను పటిష్టం చేస్తుంది. తాజ్‌మహల్ కట్టిన కూలీల చేతులు నరికారని విన్నాం. నిన్న ఆ భవన నిర్మాణ కార్మికులకు సన్మానం జరిగింది. మన ధర్మం అన్ని వృత్తులను సమానంగా చూస్తుందని తేలింది. ఈ దేశం నాది. నేను హిందువును. ఈ ధర్మాన్ని పాటిస్తూ ఈ దేశంలో పుట్టినందుకు గర్విస్తున్నాను అని ప్రతి భారతీయుడు ప్రపంచానికి చాటే రోజులు వచ్చాయి. నేనే కాదు నన్ను పాలించే రాజు కూడా ఈ ధర్మాన్ని రక్షిస్తాడనే నమ్మకం కలిగింది. హిందూ ధర్మం విలసిల్లితే ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. ఇటువంటి రోజును 20 లేదా 30 సంవత్సరాల క్రితం ఎవ్వరూ ఊహించి ఉండరు. అయితే దీని వెనుకాల పూజనీయ డాక్టర్‌జీ, గురూజీ, వారి మార్గంలో నడిచిన ఎంతోమంది స్వయంసేవకుల జీవిత సమర్పణలు, త్యాగాలు దాగి ఉన్నాయి. ఇప్పుడు మనం ఒక మోదినీ, యోగినీ చూస్తున్నాం. కానీ వాళ్లు ఒక్కరు కారు. వారి వెనుకాల అనంతమైన సంఘ శక్తి ఉంది. అదే వారిని నడిపిస్తుంది. అదే ఈ దేశానికి శ్రీరామరక్ష.

–పాశం రాజిరెడ్డి,
కాజీపేట నగర సహకార్యవాహ

సెంగోల్– సత్‌సంప్రదా

ప్రతిష్టాత్మకమైన 'సెంగోల్' గురించి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తన స్వగృహంలో, అధీనుల సమక్షంలో ప్రసంగించారు. హిందూ ధర్మంలో రాజధర్మం ముఖ్యమైన అంశం. రాజధర్మం మొదలు సేవకధర్మం వరకు పధ్నాలుగు ధర్మాలున్నాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రాచీన భాషగా తమిళం, దక్షిణ భారతంలో ప్రముఖ ప్రాంతంగా తమిళనాడు చరిత్రలో పేరెన్నికకన్నాయి. మన సాంస్కృతిక రంగంలో చోళరాజుల సేవ గణనీయమైనది.

సెంగోల్ ఆనాటి రాజధర్మానికి, హైందవ నాగరికతకు, చిహ్నం. అది కేవలం రాజదండం కాదు. న్యాయం, ధర్మం, సమత, సహనాలకు ప్రతీక. ధర్మ పరిపాలనా బాధ్యత, చేతులు మారినప్పుడు రాజధర్మం యథాతథంగా, ఆ సాంస్కృతిక ధార, ఒక ఆగని ప్రవాహంలా సాగాలన్నదే లక్ష్యం. సెంగోల్ లోని పవిత్రను, ప్రాధాన్యాన్ని గురించి చరిత్ర పరిశోధకురాలు, ప్రఖ్యాత నర్తకి డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం తమిళ సాహిత్యం నుంచి సేకరించిన సెంగోల్ వివరాలు వెల్లడించారు. ఆ వ్యాసాన్ని 'తుగ్లక్' (సంపాదకుడు ఎస్.గురుమూర్తి) పత్రిక ప్రచురించింది. తర్వాత డా॥ పద్మ ఈ విషయాన్ని లేఖ ద్వారా ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రపంచ సంస్కృతులకు వేదిక యునెస్కో, ఒక ప్రాచీన భారతీయ సాంస్కృతిక సంప్రదాయాన్ని, ప్రపంచం స్వతంత్ర భారత ప్రజానీకం తెలుసుకోవాలి అన్న ఆకాంక్ష ఆమెది. అది నూతన పార్లమంటు భవన ఆవిష్కరణలో ప్రధాన భూమిక కావడం ముదావహం. దేశవాసులందరికి గర్వకారణం.

రాజులు, రాజ్యాలు, రావచ్చు, పోవచ్చు, జాతి సంస్కృతి, నాగరికత, ప్రజల హృదయాలలో సజీవంగా ఉంటాయి. తాత్కాలికంగా, రాజకీయ కారణాలవల్ల తెరమరుగుకావచ్చు. 'ఫినిక్స్' అనే దివ్య విహంగంలా అది పునరుజ్జీవనం పొందుతుంది. చరిత్రలో దాచినా దాగని సత్యం ఒకనాటికి తిరిగి తెరపైకి రాకమానదు. మోదీ ఆధ్వర్యంలో 28.5.2023న జరిగింది అదే! 1947లో ఆఖరి ఆంగ్ల వైస్రాయ్ మౌంట్‌బాటన్, తొలి ప్రధాని నెహ్రూకు ఆనవాయితీ ప్రకారం ధర్మదండాన్ని అందించారు. చరిత్రను ఔపోశనపట్టిన జవహర్ లాల్‌కు సెంగోల్ ప్రాముఖ్యం తెలియ దనుకోవడం అజ్ఞానం. కారణాంతరాలవల్ల అది అలహాబాదు (నేటి ప్రయాగరాజ్)లోని నెహ్రూ వారసత్వపు స్వగృహం ఆనంద భవన్‌లోని చిత్ర, వస్తు ప్రదర్శనశాల (మ్యూజియం)లో బందీ అయింది.

సెన్ అంటే ఉదాత్తమైనది: (కోల్ / గోల్) అంటే దండం. వెరసి సెంగోల్. ఇంతటి మహత్వపూర్ణమైన ప్రాచీన సాంస్కృతిక చిహ్నాన్ని గర్వంగా పునఃప్రతిష్టించడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇరవై విపక్షాలు ఈ అమృత కాలమహోత్సవాన్ని బహిష్కరించడం–దేశాన్ని, ప్రజల్ని, అవమానించడమే. వ్యక్తిగతమైన కక్ష సాధించడానికి ఇది సమయం కాదని నచ్చ చెప్పినా, ప్రతిపక్షాల వైఖరి మారకపోవడం భారత ప్రజానీకం, యావత్ ప్రపంచం గమనించింది. ప్రజాప్రతినిధి, ప్రజానాయకుడు అయిన ప్రధానమంత్రి పవిత్ర దేవాలయం లాంటి ప్రజాస్వామ్య చిహ్నం పార్లమెంటు భవనాన్ని ఆవిష్కరించడం సమంజసమో కాదో ప్రజలే నిర్ణయిస్తారు.

సెన్‌కోల్ అన్న తమిళ పదానికి సరైన వ్యాఖ్యానం చేశారు డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం. పవిత్రమైన లేక ప్రతిష్టాత్మకమైన దండం. అలాంటి ధర్మదండాన్ని ఒక అధికార దండం (సెప్టెర్)తో పోల్చడం అతి దారుణమైన మానసికతకు ఉదాహరణం. దశాబ్దాల కాంగ్రెసు పరిపాలనలో ఇలాంటి అవమానాలకు కొదవ లేదు. మూడు సింహాల గురించి ఇలాగే యాగీ చేసిన విషయం ప్రజలు ఇంకా మరిచిపోలేదు. అన్ని మతాలకు హిందూదేశం నెలవు అన్న విషయం గుర్తుకు వచ్చేలా, పార్లమెంటు భవనంలో జరిగిన పన్నెండు మత ప్రార్థనలు ప్రత్యక్ష సాక్ష్యాలు. ధర్మ నిర్ణయ శాసనసభా భవన నూతన ప్రాంగణంలో కొలువుదీరిన మతపెద్దలు సన్మానితులు కావడం మరో విశేషం. తాజమహల్ నిర్మాణానికి తాళ్లెత్తిన కూలీలకు,శ్రామిక జీవులకు, కాంగ్రెసు – వామపక్ష సంకీర్ణ ప్రభుత్వం చేయలేని సత్కారాన్ని స్వయంగా

సమున్నత వ్యక్తిగా కనిపించారు ప్రధాని

సమాజం కోసం, దేశం కోసం, ధర్మం కోసం అవిశ్రాంతంగా పాటు పడుతున్న, సనాతన ధర్మాన్ని, సంస్కృతిని విశ్వానికి చాటేందుకు పాటుపడుతున్న నిత్య విద్యార్థిగా నరేంద్ర మోదీ కనిపిస్తారు. అఖండ భారతదేశం, హిందూ రాష్ట్ర పునరుద్ధరణ స్వప్నాలను సాకారం చేసే దిశగా అడుగులు పడుతున్నాయని పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవం ద్వారా గ్రహించవచ్చు. రాజధర్మం ముందు, ధర్మస్థాపన కోసం పనిచేసే అధీనం పెద్దల ముందు ప్రధానిలా కాకుండా ఒక భక్తునిలా, ధర్మాన్ని ఆచరించే ఒక శిష్యునిలా మోదీ సాష్టాంగ ప్రణామం చేశారు. ధర్మదండాన్ని ప్రతిష్టించే ముందు లోక్‌సభ స్పీకర్‌ను చేరువ చేయడం ప్రధాని ఔన్నత్యానికి నిదర్శనం.

– నివేదన రెడ్డి,

హిందూ సామ్రాజ్య స్థాపనలా ఉంది

ధర్మదండ ప్రతిష్ట జరిగాక హిందూ సామ్రాజ్య స్థాపన జరిగిందని అనిపించింది. విధర్మీయులు దాచిపెట్టిన నిజాన్ని సర్వ ప్రజానీకానికి తెలియచేశారు. తాను దైవాజ్ఞ మేరకే తనని తాను అర్పించుకొని ప్రజా సేవకుడిగా ధర్మాన్ని స్థాపించగల వ్యక్తిగా ఉంటానని ప్రమాణం చేసినట్టు సాష్టాంగ ప్రణామం చూశాక అనిపించింది. ఇది సింగోల్ ప్రతిష్ట కాదు, హిందూ ధర్మరక్షణ, ప్రతిష్టల కోసం నాటిన మొక్క అనిపించింది. ఈ మొక్క మహావృక్షమై సనాతన ధర్మాన్ని రక్షిస్తుంది. జై భారత్. జైహింద్.

– అమిత్ శ్రీవాత్సవ,
గౌలిగూడ, హైదరాబాద్
– దీక్షిత్, బర్కత్‌పురా, హైదరాబాద్

ఉత్తర, దక్షిణ ఎల్లలు చెరిపేసింది

ఎవరు అధికారంలో ఉన్నా పార్లమెంట్ నిర్ణయాలు ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణ కోసం ధర్మానికి లోబడి ఉంటాయని చెప్పే సూచికగా 'సెంగోల్'ను భావించవచ్చు. ధర్మస్థాపనలో దక్షిణ–ఉత్తర భారతదేశ ఎల్లలు చెరిపిన అపూర్వ చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.

– లంకా దినకర్, ఎఫ్.సీ.ఏ.
ఏపీ బీజేపీ పొలిటికల్ ఫీడ్‌బ్యాక్ ప్రముఖ్

సాధ్యం కానిది లేదని చరిత్ర నేర్పే గొప్పపాఠం. పాట గుర్తొచ్చింది. వేరే ప్రభుత్వాలు 60 సంవత్సరాలలో చేయలేనిది 10 సంవత్సరాలలో పుననే చేశారు. అఖండ భారత్ అనుకున్న దానికంటే త్వరగానే అవుతుందేమో!

– దంతూరి వెంకటేష్, భువనగిరి

యానికి సంకేతం!

ప్రధాని నరేంద్రమోది సత్కరించడం తనది చేతల ప్రభుత్వం అని రుజువు చేయడమే. ఇది హిందూత్వం కాదంటూ సువిశాలమైన హైందవ సంస్కృతిని, నాగరికతను, కించపరచడంవల్ల ప్రతిపక్షాలకు నష్టం తప్ప మరేమీ జరగదు. ఇరవై విపక్షాలు సభను బహిష్కరించినా, ఇరవైఐదు రాజకీయ పక్షాలు హాజరై ఈ సభకు నిండుదనం కలిగించడమే కాదు, ప్రజాస్వామ్య పద్ధతిలో అధిక సంఖ్యా బలమే ప్రధానం అన్న అంశాన్ని మరొకసారి తెరపైకి తెచ్చింది. సంప్రదాయబద్ధంగా, హవన హోమాలు, మంత్రోచ్ఛాటనలు, భవనంలో ప్రతిధ్వనిం చాయి. లోక్‌సభ సభాపతి సమక్షంలో ఒక ప్రత్యేక స్థానంలో, ఛాంబర్‌లో సింగోల్‌ను ప్రతిష్టిం చారు ప్రధాని మోదీని రాజకీయంగా ఎదురు కోలేక, వ్యక్తి గతంగా మోదీని తప్పు పట్టినా, వారిని ప్రజలు అభిమానిస్తున్నారు. ఒక వ్యక్తిగా, శక్తిగా గౌరవిస్తు న్నారు.

28.5.2023 సరిగ్గా 1.10 మధ్యాహ్నం ఒక విశిష్టమైన ప్రవంగం వినిపించారు. ఈ నూతన ఆవిష్కరణ స్వయంశక్తిపై అభివృద్ధి సాధనకు, ఒక అభ్యుదయ సూచిక అని, ఇది మిగతా ప్రజాస్వామ్య దేశాలకు స్ఫూర్తిదాయకం అని, సభాముఖంగా చాటారు. భారతదేశం విశ్వగురుపీఠం అన్న విషయం అలా పరోక్షంగా ప్రస్తావించడం, మోదీ వాక్‌చాతుర్యానికి ప్రబల నిదర్శనం. ఈ ప్రజాస్వామ్య దేవాలయంలో తీసుకున్న ప్రతి నిర్ణయం ఒక పునాదిగా, దేశ ఉజ్జ్వల భవిష్యత్తును తీర్చిదిద్దగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు. ఎస్‌సీలు, వెనకబడిన వర్గాలు, ఆటవికులు, దివ్యాంగులు, తదితర తాడిత, పీడితులు దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి. ఈ భవనంలోని ప్రతి రాయి, ప్రతి కుడ్యం (గోడ) పేదలకే అంకితం కావాలి అన్నారు.

ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ, కొత్త భవంతి ఆవశ్యకతను, విప్పిచెప్పారు. ఇది 140 కోట్ల భారతీయుల ఆకాంక్షను, సంకల్పాన్ని ప్రపంచానికి తెలియజేసే మాధ్యమం. ఇలాంటి అపురూప సన్ని వేశాలు, ఆ మధురక్షణాలు, చరితార్థం అవుతాయి. కాలవేదికపైన శిలా శాశ్వతంగా తమ చేవ్రాతను నిక్షిప్తం చేస్తాయి. మొండి వైఖరినీ, పిడివాదాన్ని వీడని ప్రతిపక్షాలు విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నాయి.

బహుజన సమాజవాది అధినేత్రి మాయావతి ఈ ఆవిష్కరణను బలపరచడం, ప్రశంసించడం, గమనార్హం. ఇది దేశహితకరమైన ప్రజాపరమైన కార్యక్రమం. డాక్టర్ అంబేడ్కర్ మానవీయ దృక్ప థానికి దర్పణం అన్నారు.

వివాదాస్పద వ్యాఖ్యానకర్త, కాంగ్రెస్ ప్రముఖ నేత శశిథరూర్, తిరువనంతపురంలోని తన నియోజకవర్గం నుంచి, మరో గందరగోళాస్త్రం సంధించాడు. ప్రతిపౌరుడు సెంగోల్‌ని ప్రస్తుతపు విలువలకు సంకేతంగా స్వీకరించాలని ఉద్ఘాటిం చాడు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మౌనం వహించడం ఒక విచిత్ర విరోధాభాస. ★

పీఠాధిపతుల సమక్షంలో సెంగోల్‌కు సాష్టాంగ దండ ప్రమాణం చేస్తున్న ప్రధాని మోదీ

సాష్టాంగ ప్రణామానికి అర్థం

హిందూ సామ్రాజ్యం స్థాపించారని పించింది. విధర్మీయులు దాచిన నిజాన్ని తెలియ చేశారు. దైవాజ్ఞ మేరకే తనని తాను అర్పించుకొని ప్రజా సేవకుడిగా ధర్మాన్ని స్థాపించగల వ్యక్తిగా ఉంటానని ప్రమాణం చేసినట్టు ధర్మదండానికి సాష్టాంగ ప్రణామం చేశారని అనిపిస్తుంది.

– మోహన్‌కుమార్, కూకట్‌పల్లి

ఇది కేవలం ప్రారంభోత్సవం కాదు. హిందూ సామ్రాజ్య స్థాపనకు సెంగోల్‌తో పునాది.

– రాజగోపాల్‌గౌడ్, బీజేపీ కార్యకర్త

ఆధునిక ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి

పార్లమెంట్ భవనం కావచ్చు, పంచాయతీ భవనమే కావచ్చు. రెండూ మన దేశాభివృద్ధికి మనం తీసుకోవలసిన ప్రతిన గురించి చెబుతాయి అని ప్రధాని చెప్పడం అద్భుతమే. పార్లమెంట్ భవనాన్ని మోదీ సహా భారతీయులంతా తమకు గర్వకారణంగా భావిస్తున్నారు. సర్వ హంగులతో, ఏర్పాట్లతో, సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న ఈ ఆధునిక భవనం దేశం సాధించిన స్వావలంబనకూ, అభివృద్ధికీ ప్రబల సాక్ష్యమని ప్రధాని వ్యాఖ్యానించడం సరైనదే. ఈ ప్రారంభ కార్యక్రమం దేశ ప్రజల దృఢ నిశ్చయం, సామర్థ్యం గురించి ప్రపంచానికి గొప్ప సందేశం పంపింది. ఇప్పుడు భారతదేశం ఆధునిక ప్రజాస్వామిక వ్యవస్థలకు మాతృస్థానంలో ఉన్నదనీ, ఇలాంటి దృక్పథం కోసం ప్రపంచంలోనే బీజం వేసిందనీ, అసలు ప్రజాస్వామ్యమే భారతీయ సంస్కారమని ఆయన అనడం చరిత్రాత్మకం.

– కేఆర్ఎస్ సాంబశివరావు

కొమ్మలు

"సార్! ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకోండి...మీ అబ్బాయికి ఈ చదువుపై ధ్యాస లేదు. ఆసక్తి లేనప్పుడు దండించడం సబబు కాదని మిమ్మల్ని పిలిచాను. పైగా లోపల్లోపల ఏవో వల్లించుకుంటూ మాటి మాటికీ దణ్ణాలు పెట్టేస్తుంటాడు. మీరు ఏమనుకోనంటే నాదో సూచన..." నన్ను పాఠశాలకు పిలిచాక నాతో రంగనాథం మాష్టర్ అన్న మాట.

ఏమిటో చెప్పండన్నట్లుగా కుతూహలంగా చూసాను.

"మీ వాడిని కూడా మీ దారిలోనే పెట్టండి. తనకి ఆ వైపు వెళితే రాణిస్తాడేమోనని నా అభిప్రాయం. నమ్మకం కూడా. ఇలా చెప్పానని మరోలా అనుకోకండి." అని మొహమాటపడుతూనే చెప్పారాయన.

నన్ను చూస్తూనే అభిరాముడు దగ్గరగా వచ్చి "నాన్నా!" అంటూ చుట్టుకు పోయాడు. మరోమాట మాట్లాడకుండానే వెనుదిరిగాను.

"పిల్లాడు బాగా చదువుతున్నాడని మాష్టారు చెప్పారా?" శ్రీమతి విద్యావతి కళ్లల్లో నిండుగా ఆశ...

జరిగింది చెప్పాను. "వాళ్లలాగే చెబుతారండీ! ఈరోజుల్లో పనికిరాని కుర్రాళ్లని వేళ్లపైన లెక్క పెట్టొచ్చు. రాయికి కూడా చదువుమప్పేలాగ ఎన్నో సంస్థలు వేలల్లో ఎక్కడికక్కడున్నాయి. మన నాలుగిళ్ల వతల ఉండే శివబ్రహ్మం గారు తన కొడుకుని విశాఖపట్నంలో చేరిస్తే ఆర్నెల్లలోనే మెరికలాగ తయారు చేశారట. మరి ఈ ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే అన్నట్లుగా ఉంటుంది పరిస్థితి..." అని మా మధ్య చర్చ సాగుతుండగానే అభిరాముడు మెడలో సంచీ వేసుకుని వచ్చేశాడు.

"ఏమైందిరా? మధ్యలోనే వచ్చేశావేమి?.."అని ఆత్రుతగా అడిగింది విద్యావతి.

"ఏమోనమ్మా! వాళ్లు చెప్పింది నాకేం అర్థం కావడం లేదు...మరి వెళ్లనమ్మా!" అని చెప్పేసి రయ్‌మని వీధిలోకి పరిగెత్తాడు.

"వీడికి ఆటలపై దృష్టి ఎక్కువైపోయింది. వీడినిలా గాలికి, ధూళికి వదిలేస్తే జీవితం పక్కదారి పడుతుంది. మరి తాత్సారం చేయకుండా ఆ శివబ్రహ్మం గారిని కలిసి వాళ్లబ్బాయిని ఎక్కడ చేర్చారో కనుక్కుని అక్కడకి తీసుకెళ్లి ఉంచండి...వీడో దారిలోకి వస్తాడు..." అని చెప్పాక నేను కదలక తప్పలేదు.

శివబ్రహ్మం చెప్పినప్పటికీ అక్కడ ఫీజులకి నాకొచ్చే ఆదాయంతో తట్టుకోగలనో,లేదోనన్న సంశయం ఎక్కువైంది. "ఆ ఫీజులకి అంత సొమ్ము కట్టగలనాని ఆలోచిస్తున్నాను విద్యా!" అని డీలాపడి పోయాను.

"వాడి బాగే మనకు ముఖ్యమనుకుంటే నా నగలు కూడా తాకట్టు పెట్టడానికి సిద్ధమండీ. అమ్మాయికి పెళ్లి చేసి పంపేశాం. ఇక మిగిలింది వీడి భవిష్యత్తేగా... తప్పదండీ .." అని చెప్పడంతో కొంత ధైర్యం కూడదీసుకుని విశాఖపట్నం వెళ్లాను వాడు రానని మొండికేస్తాడేమోనన్న నా అనుమానం తొలగింది. కొత్త ప్రదేశం అనేసరికి అభిరాముడు కొంత హుషారు కనపరిచాడు..

అక్కడి వసతిగృహంలో చేర్చి వారందరికీ అప్పచెప్పి తిరిగి వచ్చాను. ఇంతకాలం మా దగ్గరున్న వాడినొక్కసారి ఒంటరిగా విడిచిపెట్టి రావడం చాలా బాధించింది. "అలాగ బాధపడితే ఎలాగండీ... వాడో దారిలోకి రావాలనేగా మన ప్రయత్నం. ఉండనీండి. వాళ్లే మనవాడికి తీరిక లేకుండా చదువులోనే ఉంచుతారు." అని శ్రీమతి ధైర్యం ఇచ్చినా అటువైపే ధ్యాస...

ఒకవారం అయ్యేసరికి అభిరాముడు కుదురుకున్నాడేమోనని సంబరపడ్డాం. ఐతే ఆ ఆశ మరో ఐదు రోజులకే బూడిదలో పోసిన పన్నీరైంది. ఆ విద్యాసంస్థ నుండి ఫోన్. ఏమైందోనని గబగబ పరిగెత్తాను. "మీవాడినిక్కడ చేర్చడం శుద్ధ

ఆ పయనం

కె.కె.రఘునందన



దండుగ. మేం చెప్పేది ఏదీ మీవాడికి ఒంటబట్టడం లేదు. ఎంతసేపు ఏవో శ్లోకాలు వల్లె వేసుకుంటూ కనిపిస్తాడు. అందువలన మీకు డబ్బు వృథా తప్ప మరోటి కాదు. తీసుకెళ్లిపోండి..” నేనేదో చెప్పే ప్రయత్నం చేయబోతూంటే అడ్డుపడి వెంటనే సామ్ములో కొంత తగ్గించి తిరిగి ఇచ్చేసి వెనక్కి పంపేశారు..

ఉసూరుమంటూ పెట్టేబేడతో ఇల్లు చేరిన నన్ను చూసి. “ఏమండీ! వీడి గురించి నాకు బెంగ పట్టుకుందండీ...” అన్నది కన్నీళ్లు పెట్టుకుంటూ విద్యావతి.

“అయ్యా! మిమ్మల్ని ఈవో గారు అర్జంట్‌గా రమ్మంటున్నారు. ఆలయం రద్దీగా ఉందిట” అని దేవాలయం నుండి కబురొచ్చిన మరుక్షణం బైల్దేరాను. వెళ్లగానే నాలుగు అక్షింతలు వేసారు ఈవో...ఐనా భరించక తప్పలేదు. అసలే శనివారం. పట్నంలో ఉన్నవాళ్లంతా మందలా దిగుతారు. సాయంత్రం దాకా ఒకటే జనప్రవాహం. తీర్థప్రసాదాలు అన్నీ దగ్గరుండి చూసుకోవాలి. భక్తులకి ఏ లోటు వచ్చినా సిబ్బందిపైన ఫిర్యాదులు చేస్తారు..

ఇంటి దగ్గరున్న అభిరాముడు కూడా ఆలయానికి వచ్చేశాడు. అది చూసిన శివబ్రహ్మం “అదేంటి! నేను చెప్పినట్లుగా విశాఖలో మీవాడిని చేర్చలేదా?” అని విస్తుబోతూ ప్రశ్నించాడు.

అంతా చెప్పాను. “నువ్వు మాత్రం ఏం చేస్తావు అవధానీ! ఇక వాడిని కూడా నీ బాటలోనే నడిపించు మరి. ఎవరికి ఏది ప్రాప్తమో మరి...” అని ఉస్సురని నిట్టూర్చాడు.

“వాళ్లెవరో చెప్పారని మళ్లీ మీలాగే వాడినీ ఈ గుళ్లూ గోపురాలలో సేవలకి పరిమితం చేస్తారా? నాకనలు ఇష్టం లేదండీ. జీవితాంతం మీరెంత కష్టాలనెదుర్కొన్నారో మీకు తెలీనిది కాదు. మీ నాన్న కూడా అలాగే బ్రతికారు. ఎన్నో కష్టాలకు కన్నీళ్లకు ఎదురొడ్డి...మళ్లీ మీ వారసత్వం గానా?” నన్ను దులిపేసింది విద్యావతి.

“మరి గాలికొదిలేయాలా చెప్పు? వీడికా ఆ ఇంగ్లీషు చదువులబ్బవు..ఈ ఊళ్లో మన తెలుగులో జాయిన్ చేసినా సరిగా లేదు. మరి నన్ను బుర్ర కొట్టుకోమంటావా?” కోపమొచ్చి ఎగిరాను.

అప్రశాంతతకు నిలయమైంది మనసు. అభిరాముడిని పెంచడంలో విఫలమైనామా?ఆ రోజుల్లో చక్కగా ఏదో ఉద్యోగం చేసుకుని బ్రతుకుదామని అనుకున్న నా ఆశలకు తిలోదకాలివ్వడానికి కారణం నాన్నే! ఇంటి వారసత్వం నిలబెట్టాలిరా... సొంతూరొదిలి ఎక్కడో నౌకరీలంటూ పోతే రేపు వయసుడిగాక మమ్మల్ని ఎవరు చూస్తారు...” అని నా భావాలకు గండికొట్టారు.

మరి ఈరోజూ అదే పంథాలో పయనం. వాడిని ఎంతో గొప్ప చదువులు చదివిద్దామనుకున్న నా ఆశయాన్ని అణగద్రొక్కి ఒడంబడిపోయాను. అదే విద్యావతిలో నెగళ్లు రేపింది. “మళ్లీ మీ గుండుపిలక చదువులెందుకండీ ? నాకసలిష్టం లేదు...” అంటూ వితండవాదం చేసింది. ఐనా నా నిర్ణయం మరింత బిగుసుకుంది.

“ఒరే! మీ తాతగారి దగ్గరనుండీ కోవెలలో కట్టళ్లు (ఆలయంలో దేవుడికి నివేదించగా మిగిలిన ప్రసాదంగా ఇచ్చే అన్నం, పప్పు లాటివి) తెచ్చి తినడం, ఎవరో ఇచ్చిన పైసలు తీసుకోవడం, దానధర్మాలను పట్టడం. ఇంతకుమించి మన జీవితాలెంతవరకూ ఎదిగాయి చెప్పు? ఆస్తులంటూ ఏమైనా కూడబెట్టుకో గలిగామా? కనీసం చక్కటి ఇల్లైనా కట్టగలిగామా? నువ్వు నిర్ణయం తీసుకునే ముందు మరోసారి యోచించు...” అని మా అమ్మ నిలదీసింది.

అందులో వాస్తవమెంతున్నా సరే! ఇప్పుడు నేను ఈ నిర్ణయం తప్ప మరోటి తీసుకునే అవకాశం కూడా శూన్యమైంది. ఎటుకాకుండా ఉంచేస్తే రెంటికీ చెడ్డ రేవడి అవుతాడన్న బెంగ. అందుకే ధైర్యంగా ఒక అడుగు ముందుకేసాను.

శివబ్రహ్మం సీతానగరంలో ఏదో ఆశ్రమం ఉందని అక్కడ వేదవేదాంగాలు, ఆలయానికి పనికి వచ్చే నిత్యానుష్ఠాన విధివిధానాలు బాగా నూరిపోస్తారని చెబితే అభిరాముడిని తోడ్కొని వెళ్లడానికి సిద్ధమైనాను. వెళ్లే ముందు కూడా విద్యావతి, మా అమ్మ కూడా నన్ను వెనక్కే లాగారు. ఐనప్పటికీ దృఢచిత్తంతో నడిచాను.

అభిరాముడి రూపాన్ని చూసి ముగ్ధులైనారు సత్యానంద సరస్వతి. “విద్యను ఔపోసన పట్టగల నేర్పుంటే తప్పక రాణిస్తాడు. ఇక్కడకొచ్చిన వారందరికీ అదే చెబుతాను. మీరు నిశ్చింతగా వెళ్లొచ్చు. ఏమైనా సందేహముంటే పిలుస్తాను” అని కొండంత భరోసానిచ్చిన స్వామీజీకి వినమ్ర ప్రణామాలర్పించి తిరుగుముఖం పట్టాను.

ఇంటికొచ్చి సంతోషంగా జరిగిన సంగతి చెబుదామని అనుకున్న నాకు ఇంట్లో మౌన నిరసన ఎదురైంది. నా మట్టుకు నేను ఆలయానికి వెళ్లిపోయాను.

* * *

“ఎంచక్కా పిల్లలంతా దగ్గరలో ఉన్న కాన్వెంట్లకి బ్యాగులేసుకుని పోతుంటే మహా దుగ్ధగా ఉంది. మంచిమంచి బట్టలేసుకుని షోకులు చేస్తున్న పిల్లలను చూస్తుంటే చాలా బాధగా అనిపిస్తోంది. మీలాగే వాడికీ ఓ పంచెగుడ్డ, భుజంపైన కండువా తప్ప మంచి బట్టలు తొడుక్కునే యోగం లేదు కామోసు..!” అని విచారంగా ముక్కు చీదుతూంటే విద్యావతిని ఓదార్చినప్పటికీ నా నిర్ణయం ఘోరంగానే భావించింది. అమ్మ సరేసరి!!

ఎప్పటికప్పుడు దులుపుతూనే ఉన్నారు. నిజానికి ఈ వృత్తిలో ఆదాయం నికరంగా ఉండదు. పెద్ద ఆలయాలలో ఉద్యోగాలైతే పరవాలేదు కాని, ఇలా చిన్నచితక దేవాలయాలలో కేవలం భుక్తికి లోటుండదు తప్ప విలాసాలు వెలిగిద్దామంటే కుదరదు. సర్దుబాటు బ్రతుకే చివరిదాకా. ఇలా రోజులు గడుస్తుండగానే ఆశ్రమం నుండి పిలుపు..

కంగారు పడుతూనే వెళ్లాను. వీడుగాని దీనికి కూడా పనికిరాడని చెప్పి తిరక్కొడతారేమోనన్న శంక.

"మీ అబ్బాయి...అదే... అభిరాముడు గురించి ఎలా చెప్పాలో నాకు మాటలు రావడం లేదయ్యా!.." అని ఆగారు సత్యానంద సరస్వతి. గాబరా పడ్డాను. ఈలోగా ఎవరో వస్తే లోపలి నుండి అభిరాముడిని తీసుకుని రమ్మన్నారు.

"ఏదీ! శ్రీసూక్తం వల్లెవేయి.." అనడంతోటే వినమ్రంగా ముందు గురువు గారికి పాదాభివందనం చేసి చేతులు కట్టుకుని లయబద్ధంగా చెప్పాడు.

"చూశారా! మీ వాడి ఉచ్చారణ. స్పష్టతకు ప్రతిబింబం. ఇంతమంది శిష్యులకు చెప్పినా రాని తృప్తిని మీవాడికి నేర్పాక పొందాను. ఈ విద్యను అల్పంగా చూసే వారికి జవాబుదారిగా మిగిలి పోతాడు మీవాడని చెప్పగలను. ఎప్పుడో తప్ప ఇంటికి పంపలేను. మీరు గుండెలపైన చేతులేసుకుని నిశ్చింతగా వెళ్లవచ్చు." అని చెప్పాక అభిరాముడిని ఒకసారి దగ్గరగా తీసుకుని మాటలాడాను. వాడికక్కడి వాతావరణం ఆకర్షించిందని అర్థమైంది...

ఇంటికి వచ్చాక అదే విషయం చెప్పినా వాళ్లు ఇంకా అదే అభిప్రాయంలో ఉన్నారని, కాలమే సమాధానమిస్తుందని మిన్నకుండిపోయాను.

* * *

అత్యంత వేగంగా సాగేది కాలమని వేరేగా చెప్పక్కరలేనట్లుగానే, అభిరాముడి వేదవిద్య ముగియడం, ఆశ్రమం నుండి వచ్చేయడం జరిగింది. అక్కడ నుంచి వాడికి ఈ విద్యలో దొరికే నౌకరీ కోసం వెతుకులాట మొదలైంది. కొన్ని చిన్న

"చూశారా! మీ వాడి ఉచ్చారణ. స్పష్టతకు ప్రతిబింబం. ఇంతమంది శిష్యులకు చెప్పినా రాని తృప్తిని మీవాడికి నేర్పాక పొందాను. ఈ విద్యను అల్పంగా చూసే వారికి జవాబుదారిగా మిగిలి పోతాడు మీవాడని చెప్పగలను. ఎప్పుడో తప్ప ఇంటికి పంపలేను. మీరు గుండెలపైన చేతులేసుకుని నిశ్చింతగా వెళ్లవచ్చు." అని చెప్పాక అభిరాముడిని ఒకసారి దగ్గరగా తీసుకుని మాటలాడాను. వాడికక్కడి వాతావరణం ఆకర్షించిందని అర్థమైంది...

ఆలయాలలో అర్చకుడిగా వృత్తిని ప్రారంభించాడు. ఇంటికి దగ్గరలోనున్న ఆలయంలో ధూపదీప నైవేద్యాలను పెట్టే పని కేవలం ఇచ్చే జీతం ఐదువేలే! ఐనా తొలి అడుగు తప్పదని చేర్చాను.

సరిగా అదే సమయంలో వీడి తోటివాళ్లలో ఒకడైన స్వరూప్ తను చదివే కాలేజీ ప్రాంగణ ఎంపికల్లో నౌకరీ వచ్చిన శుభ సందర్భంలో చుట్టుపక్కల కొన్ని కుటుంబాల వారిని విందుకి ఆహ్వానించాడు. మేమంతా వెళ్లాం. విందుకు ముందుగా చిన్న ప్రసంగాల వంటివి కుర్రాడిని అభినందిస్తూ చేశారు.

"ఇలాటి చదువులు చదివిన ఎవరూ కూడా ఉత్తినే ఉండడం లేదీ రోజుల్లో. ఆడపిల్లలు సైతం హాయిగా ఉద్యోగాలు చేసుకుంటూ బ్రతుకుతున్నారు. చదువవగానే సాఫ్ట్ వేర్ నౌకరీలు వాళ్లని పిలుస్తున్నాయి. స్వరూప్ ఈ చదువు చదువుకుని మంచి పని చేశాడు..." అని ఒకరు అభినందించారు. తరువాత మరికొందరు కూడా అదే ప్రస్తావనతో ప్రసంగించారు...

చివర నా వంతు వచ్చింది. నేను స్వరూప్‌ని మెచ్చుకుని ఒక చిన్ని బహుమతిని కూడా ఇచ్చాను. అదే సమ యంలో అభిరాముడు వచ్చి ఆశీర్వచన మంత్రాలను స్పష్టంగా వల్లించాడు. అందరి దృష్టి వాడిపైన పడింది.

"అదేంటి మీ వాడిని ఇంగ్లీషు చదువులలో పెట్టలేదా? మళ్లీ మీలాగేనా...?" అని ఈసడించుకున్నట్లుగా మాటాడారు..అది కొంత బాధనిపించిన మాట సత్యదూరం కాదు.

"చూశారా! లోకం తీరు ఎలాటిదో? మనవాడు ఈ పాండిత్యంలో ఎంత నేర్పరి ఐనా..నెలకింతని వేతనం తెచ్చుకుంటే అది ఒక అందం...ఛీ! ఎంత చెబుతున్నా వినిపించుకోకుండా ఇందులోనే పెట్టారు." అని శ్రీమతి విద్యావతి దెప్పి పొడిచింది...

"చూడు దేవుడెలా రాస్తే అలా జరుగుతుంది. వాడే నడిపిస్తాడు. ఎదురు చూడడం మన విధి..." అన్నాను.

"కర్మ సిద్ధాంతం వల్లించకురా. తప్పటడుగు వేసి కప్పిపుచ్చుకుంటున్నావు.." అమ్మ కూడా వంత పాడింది.

తర్వాత పట్నంలో ఏదో ఆలయంలో ఇంతకంటే ఎక్కువ జీతమని చెబితే అక్కడ చేరాడు అభిరాముడు. మొదట సరళంగా సాగిన నౌకరీలో అక్కడున్న ఆలయ ట్రస్ట్ తీసుకున్న నిర్ణయం వాడికి అడ్డంకిగా మారింది. మొదట ఉన్న వంటవాడిని తీసేసి అన్ని పనులు ఒక్కడే చేసుకోవాలని జీతం ఇద్దరికీ ఇవ్వలేమని చెప్పారు. హతాశుడైనాడు. ఐతే నేనిచ్చిన సలహాతో తనకొచ్చిన జీతంలోనే ఒక వంటవాడిని కూడా పెట్టుకోవలసి వచ్చింది. ఒక రెండు నెలల దాకా సాఫీగా సాగిన ఉద్యోగంలో మళ్లీ కల్లోలం. వచ్చిన వంటవాడు పేచీకి దిగాడు. పళ్లెంలో పడే దక్షిణలలో తనకూ వాటా కావాలని...వచ్చేది అర్చకులకి కదా చెందాలని అభిరాముడి వాదన. దానికి ఒప్పుకోకపోతే మానేస్తానని భీష్మించుకు కూచున్నాడు. మరి వంటవాడిని మానిపించక తప్పలేదు. పాపం అన్నీ అభిరాముడే చేసుకునేవాడు. ఒక తండ్రిగా నేను కూడా వాడికి సహాయ సహకారాలను చేతనైనం తగా చేస్తూనే ఉన్నాను...

"చూశారా! వాడి అవస్థలు. మీరూ ఇలాగే పడలేదూ? హాయిగా ఉండాల్సిన ప్రాణాన్ని కోరి నరకంలోకి తోసారు.." అని మళ్లీ నిందలేసింది శ్రీమతి.

కాలమెప్పుడూ ఒక రీతిన సాగదు. జనంలో ఆధ్యాత్మికత, వాస్తు నమ్మకాలు విస్తృతంగా పెరిగాయి. అది అభిరాముడికి మేలయింది. వ్రతాలు, జపాలు



చేయడంలో దిట్టగా నలుగురి నోళ్లలో నానడంతో ఆలయంలో వచ్చేదాని కంటే ఆదాయం భారీగా పెరిగింది. గృహవాస్తు కూడా అబ్బటంతో ఎక్కడ నిర్మాణాలైనా సరే అభిరాముడినే వెంట తీసుకుని వెళ్లేవారు. అతడి చేతితో శంకుస్థాపన చేసి మొదలెడితే ఎక్కడా ఎటువంటి ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా పూర్తవుతుందన్న నమ్మకం అందరిలో ఏర్పడింది. అక్కడి నుంచి ఇక తిరుగు లేకుండా పోయింది.

కొడుకు జీవితంలో ఈ మార్పులు చూస్తున్నా సరే విద్యావతిలో ఇంకా ఏదో వెలితి. తన కొడుకు ఏ సాఫ్ట్‌వేర్ ఉద్యోగో లేక బ్యాంక్ నౌకరీయో కాకుండా ఇలా ఉన్నందుకు. టిప్ టాప్ గా స్టైలిష్‌గా లేనందుకు ఆవేదన. ఎక్కడైనా శుభకార్యాలకు వెళ్లినపుడు అక్కడ బంధువులు వేసే ప్రశ్నలకు జవాబు చెప్పలేక పోయేది. ''మళ్లీ మీ అబ్బాయి కూడా మీ వారసత్వమేనా?'' అని ఒకరు... "ఇప్పుడు ఎవరిని అడిగినా సాఫ్ట్ వేర్ నౌకరీలే"... " పిలక పెట్టుకుని అర్చనలు చేసే అబ్బాయిలకు అసలు అమ్మాయిల నివ్వడానికి కూడా వెనకడుగేస్తున్నారు" ఇలా ఎన్నో సూటిపోటి మాటలు. అవన్నీ విన్న మీదట నిరాశ నిస్పృహలకు లోనయ్యేది విద్యావతి.

* * *

హఠాత్తుగా ఒకరోజున నాకు సత్యానంద సరస్వతి గారి నుండి పిలుపొచ్చింది. వెళ్లి పాదాభివందనం చేయగానే ఆశీర్వదిస్తూ... ''మీ అభిరాముడు మంచి పేరుప్రతిష్టలు తెచ్చుకుని ఉన్నతస్థాయికి ఎదిగాడు. అతడి జీవితంలో మరో మలుపు ఏమిటంటే... కొత్తగా కడుతున్న ఒక పెద్ద వేంకటేశ్వరుని దేవాలయానికి విగ్రహప్రతిష్ఠను అతనికే అప్పగించమని నాకు ప్రభుత్వం నుండి కబురొచ్చింది. అక్కడ జరిగే రుత్విక్కుల పారాయణలు, వేదపఠనం, కోటి దీపోత్సవం వంటివన్నీ మీ వాడి నేతృత్వంలోనే జరుగుతాయి. సహాయ సహకారాలు ఇతరుల ద్వారా నెరవేరుతాయి..." అని చెప్పడంతోనే నా మదిలో ఎన్ని ఆనందమయ తరంగాలు పొర్లిపొంగాయో చెప్పలేను. ఈ మాట అన్నప్పుడు ఒక పేలవమైన నవ్వాకటి వెలసి మాయమైంది విద్యావతిలో.

కొద్దిరోజులకే అంగరంగ వైభవోపేతంగా పట్నం చివరన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ అభిరాముడి ఆధ్వర్యంలో జరిగింది. పెద్ద పెద్ద రాజకీయ నాయకులతో పాటు ప్రభుత్వ అధికార్లు ఆ కార్యక్రమాలకు ఆకర్షితులైపోయి ఇక నుండీ ఆలయ అభివృద్ధికి అనేక ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. చుట్టుపక్కల నుంచి వచ్చిన జనంకి కొదవ లేదు.

ఈ సంఘటన తదుపరి అభిరాముడి పేరు మార్మోగిపోయింది. ఎక్కడ ఏ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగినా అతడినే సంప్రదిస్తున్నారు. ముఖ్యంగా సత్యానంద సరస్వతి ప్రముఖ శిష్యుడు కావడం కూడా అతని అభివృద్ధికి దోహదపడింది.

ఇలా కొంతకాలం గడిచేసరికి అభిరాముడికి అసలు తీరికలేనంత వ్యాపకమై పోయింది. అలాటి సమయంలోనే ఒకరోజు వాడు మా ఇంటికి వచ్చిన తరుణంలోనే జరిగిందా సంఘటన. "అయ్యా! మాది పితాపురం. మా అమ్మాయిని మీ అబ్బాయికి అడగాలని వచ్చాం. మీరు అంగీకరిస్తే అది మహద్భాగ్యంగా భావిస్తాం" అని చెప్పడంతో నివ్వెరపోయాం.

"మా వాడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కాదు. కేవలం ఒక ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తున్నాడు. వచ్చే అమ్మాయి కూడా జీవితాంతం అదే దారిలో నడవాల్సి ఉంటుంది. అది మీకిష్టమైతే పిల్లపిల్లాడు నచ్చుకున్నట్లైతే ముందుకెళదాం..." అని చెప్పేసరికి.. "ఈ సాఫ్ట్ వేర్ నౌకరీలకు లక్షల్లో జీతాలున్నా అవి ఎప్పుడు ఊడతాయో ఎంతవరకూ ఉంటాయో చెప్పలేం... పైగా మీ అభిరాముడికి ఉన్న పేరు ప్రతిష్ఠలు, గౌరవమర్యాదలు ఎవరికీ రావు. అది చూసే మేం ముందు కొచ్చాం." అని వినయంగా చెప్పారు. అభిరాముడు తన నిర్ణయాన్ని పెద్దలుగా మాకే వదిలిపెట్టాడు. అమ్మాయి అందానికి, అణకువకి లోటు లేదు.

"మా వాడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కాదు. కేవలం ఒక ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తున్నాడు. వచ్చే అమ్మాయి కూడా జీవితాంతం అదే దారిలో నడవాల్సి ఉంటుంది. అది మీకిష్టమైతే పిల్లపిల్లాడు నచ్చుకున్నట్లైతే ముందుకెళదాం..." అని చెప్పేసరికి.. "ఈ సాఫ్ట్ వేర్ నౌకరీలకు లక్షల్లో జీతాలున్నా అవి ఎప్పుడు ఊడతాయో ఎంతవరకూ ఉంటాయో చెప్పలేం... పైగా మీ అభిరాముడికి ఉన్న పేరు ప్రతిష్ఠలు, గౌరవమర్యాదలు ఎవరికీ రావు. అది చూసే మేం ముందు కొచ్చాం." అని వినయంగా చెప్పారు.

ఇది జరిగాక బంధువులు తెలిసిన వాళ్లంతా ఆశ్చర్యపోయారు. "ఇప్పుడు అబ్బాయిలకు పెళ్లి కావడమే గగనమైపోతుంటే మీ అభిరాముడికెలాగ అయిందో! మా పిల్లలకు వేలకి వేలు జీతాలు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలూనూ...ఐనా ఏ అమ్మాయి పెళ్లికి మొగ్గటం లేదు..." అని ఉస్సురని నిట్టూర్పులు...

ఈ అనుకోని మార్పులు చూస్తున్న శ్రీమతి విద్యావతి, అమ్మ కూడా చెప్పలేనం తగా నిర్ఘాంతపోయారు...

"చూశారా! ఆ రోజు సాహసించి నేను తీసుకున్న నిర్ణయం మీకు చేదుగా అనిపించింది. కాని ప్రస్తుతం...ఈ వైభోగం ఎవరికి వస్తుంది చెప్పండి..." అన్నాను గర్వంగా..

''ఔనండీ! వాడి బ్రతుకు కూడా మీలాగే ఒడుదొడుకులౌతుందని భయపడ్డాం. కాని ఇప్పుడు మాకూ మీలాగే ఎంతో ఆనందంగా, గొప్పగా ఉంది. వాడికే కాదు...వాడినింతవాడిని చేసిన మనక్కూడా లోకంలో పేరుప్రతిష్ఠలు దక్కాయి.." అని నిండు మనసుతో అంటున్నప్పుడు విద్యావతి కళ్లలో ఆనందబాష్పాలు కదలాడాయి.అమ్మ కళ్లలో సైతం కర్పూర హారతులు వెలుగొందాయి.

అవి చూశాక మరి నా హృదయం ఎంత సంబరపడిందో చెప్పనలవికాదు... ★



నిజాం సంస్థానంలో జెండా పండుగ

'నల్లగొండ యోధులు వెలిగించిన జ్యోతి
నలుదిశలా పాకిందిరా, తెలంగాణా
సింహనాదము చేసెరా'

- దాశరథి

యూరప్‌లో 18వ శతాబ్దంలోనే అంతమైన ఫ్యూడల్ వ్యవస్థ హైదరాబాద్ సంస్థానంలో 20వ శతాబ్దం మధ్యవరకూ కొనసాగింది. ఈ దుస్థితిని మందుముల నరసింగరావు 'ఏబది సంవత్సరాల హైదరాబాద్' గ్రంథంలో 'బ్రిటిష్ ఇండియా రాష్ట్రాల్లో 1885లో అమలులోనికి వచ్చిన స్థానిక స్వపరిపాలన పద్ధతిని హైదరాబాద్ రాజ్యంలో ప్రవేశపెట్టాలని ఆంధ్ర మహానభవారు వేడుకున్నారంటే.. రాజకీయంగా ఇక్కడి ప్రజలు పరిసర రాష్ట్రాల్లో నివసించే ప్రజలకంటే 50 ఏళ్లు వెనుకబడి ఉన్నట్లుగా గమనించవచ్చు' అన్నారు.

నిజాం పరగణాలలో దేశ్‌ముఖ్‌లు పన్నులు వసూలు చేసే అధికారులు. వారు నిజాంతో సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ భూములను లీజుకు తీసుకుంటూ బంజరు భూములను సాగులోనికి తెచ్చారు. 1వ సాలార్‌జంగ్ కాలంలో రెవెన్యూ సంస్కరణలో భాగంగా ఆ భూములన్నింటిపైనా పట్టాలను పొంది, పెద్ద పెద్ద భూస్వాములయ్యారు. లక్షల, వేల ఎకరాలకు యజమానులయ్యారు. ఆ భూములను రైతులకు కౌలుకివ్వడం, పెట్టుబడి వారే పెట్టడం, నాగుల పద్ధతిన డబ్బు వడ్డీ కివ్వడం, 'వెట్టి'ని ప్రోత్సహించడం, సకాలంలో డబ్బుకట్టలేకపోతే గడీల్లోకి పిలిపించి చావగొట్టేవారు.

దేశ్‌ముఖులు నిజాంతో సన్నిహితంగా ఉన్న కారణంగా పోలీసు, రెవెన్యూ అధికారులు వీరి అదుపు ఆజ్ఞల్లోనే పనిచేసేవారు. తద్వారా పటేల్-పట్వారీ వ్యవస్థ బలపడింది. ఆ గ్రామల్లోని ప్రజలందరూ (అన్ని కులాలవారు) గడీలో జీతం లేకుండా వంతుల వారీగా పనిచేయాలి. తరువాత గడీలే రజాకారుల అడ్డాలుగా మారాయి.

విసునూరి రామచంద్రారెడ్డికి లక్షా ఏభయ్ వేల ఎకరాల భూమి ఉంది. ఇతడి గడీ నిర్మాణం 1935లో ప్రారంభమైంది. తన ఆధీనంలోని 60 గ్రామాల బీదా బిక్కీ వంతుల వారిగా నిర్మాణంలో పాల్గొన్నారు. గడీ నిర్మాణం పేరుతో కొన్ని వేల రూపాయలు వసూలు చేశాడు. ఇటుకలు కాల్చడానికి అనేక గ్రామాల్లో చింత, తుమ్మ చెట్లు కొట్టించాడు. గడీ ప్లానర్ వి.వి.రాజు. అలహాబాద్‌లో మోతీలాల్ నెహ్రూ ఆనంద భవనం ప్లానర్ ఆయనే. సూపర్ వైజర్ వల్లూరి బసవరాజులు. పదిగజాలలోతు 3 గజాల వెడల్పు బేస్‌మెంటు తీయించాడు. దానికి సిమెంట్, బండలను ఇంగ్లండ్ నుండి, దర్వాజాలు రంగూన్ నుండి, అద్దాలు బెల్జియం నుండి, స్నానాల గది పెంకులు చైనా నుండి, దీపాలు అమెరికా నుండి తెప్పించాడు. భవన నిర్మాణానికి విదేశాల నుండి వస్తువులు తెప్పించిన మూడో వ్యక్తి రామచంద్రారెడ్డి (మొదటివాడు మోతీలాల్. రెండోవాడు నిజాం). కౌలు పేరుతో వసూలు చేసిన ధాన్యంతో వచ్చిన సొమ్ముతో ఇది కట్టారు.

విసునూరి రామచంద్రారెడ్డి అధీనంలోని ఒక్క కడివెండిలోనే 10 పుట్ల ధాన్యం ఉందనీ, మిగిలిన గ్రామాల్లో పెద్ద మొత్తంలోనే ధాన్యం ఉందనీ, ప్రభుత్వం ఆ ధాన్యాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆంధ్ర మహాసభ పిలుపునిచ్చింది కూడా. రామచంద్రారెడ్డి పెద్ద గుమస్తా మిస్కిన్ ఆలీ, కొందరు రౌడీలతో కడివెండి గడీలో మకాం వేశాడు. కోట గోడకు ఒక కన్నం ఉంది. దాని నుంచి బయట ఏం జరుగుతున్నదో చూడవచ్చును. దాదాపు ఇరవై మంది వాలంటీర్లు కోట ముందు నుండి ఊరేగింపు వెళుతూ ఉంటే, ఆ కన్నంలో నుంచే తుపాకీ కాల్చాడు ఆలీ. దొడ్డి కొమరయ్య అక్కడికక్కడే చనిపోయాడు. దానితో ఆంధ్ర మహాసభ కార్యకర్తలు తిరగబడి ఉద్యమం ఆరంభించారు.

మొదటి సత్యాగ్రహం తరువాత ఆంధ్ర



మహాసభ నాయకత్వం కమ్యూనిష్టుల చేతుల్లోకి వెళ్లింది. అప్పటికే రావి నారాయణరెడ్డి కమ్యూనిస్ట్ పార్టీలో చేరిపోయారు. ఇందుకు జాతీయవాదులు 'నారాయణ త్రయం' (కోదాటి నారాయణరావు, కాళోజీ నారాయణరావు, కొమరగిరి నారాయణ రావు) అంగీకరించలేదు. దానితో ఆంధ్ర మహాసభ రెండు ముక్కలైంది. మందుముల మడికొండలో కొత్త ఆంధ్ర మహాసభ ప్రారంభించారు. వీరికి ముదిగొండ సిద్ద వీరరాజలింగం, హయగ్రీవాచారి, పుల్లారెడ్డి, కాంచనపల్లి వెంకటరామారావు, బొమ్మకంటి సత్యనారాయణరావు, ఎన్.కె.రావు (జాతీయవాదులు) జమలాపురం కేశవరావు నాయకత్వంలో కమ్యూనిస్టు ప్రాబల్యం నుండి సంస్థను బయటకు తీసుకు రాగలిగారు. కమ్యూనిస్టులు 'ప్రజా ప్రభుత్వం' నినాదంతో బాధ్యతాయుత ప్రభుత్వానికి దెబ్బకొట్టారు. ముస్లిమ్ మతోన్మాద సంస్థ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకుల వాదాన్ని అంగీకరించి హిందూ ముస్లిమ్‌లకు సమాన ప్రాతినిధ్యం ఉన్న జాతీయ ప్రభుత్వం హైదరాబాద్‌లో వెంటనే ఏర్పాటు కావాలనే వాదాన్ని లేవదీశారు. కమ్యూనిస్ట్‌లు సాగిస్తున్న జాతి వ్యతిరేక కార్యక్రమాల మూలంగా స్టేట్ కాంగ్రెస్ ఆంధ్ర మహాసభను విలీనం చేసుకున్నది. దీనివల్ల జాతీయవాదుల ప్రాబల్యం పెరిగింది. 'జాతీయతను నాశనం చేసి-రష్యా రంగులు మొగాలరుద్ది రైతు కూలీ మంత్రాలు చదివి మాయమాటలు చెప్పే కమ్యూనిస్టుల పంథాలోని పరమ రహస్యం- కుండ బద్దలుకొట్టవలెనోయ్' అని పాడుతూ జాతీయ వాదులు ఊరూరా ప్రచారం చేశారు.

ఆగస్టు 15,1947న దేశ విభజన జరిగింది. తూర్పు బెంగాల్, పశ్చిమ పంజాబ్‌లలో పెద్ద ఎత్తున హిందూ ముస్లిం మతకల్లోలాలు జరిగాయి. వీటి ప్రభావం హైదరాబాద్ సంస్థానంలో కూడా పడింది. నిజాం రాజ్యం స్వతంత్రంగా ఉంటుందని, భారత్ యూనియన్‌లో చేరటానికి వీలులేదని మజ్లిస్ నాయకత్వం రంకెలు వేస్తున్నది. ఈ స్థితిలో నిజాంను లొంగదీసి సంస్థానాన్ని యూనియన్‌లో చేర్చటానికి నెహ్రూ-పటేల్ కేంద్రప్రభుత్వం ఓ వైపు సంప్రదింపులు చేస్తూనే మరోవైపు స్టేట్ కాంగ్రెసుతో సత్యాగ్రహం చేయించింది. 'నిజాం సంస్థానం భారత్

కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

విసునూరు దేశ్‌ముఖ్

జనగామ తాలూకాలో విసునూరి రామచంద్రా రెడ్డిని రజాకార్ల కమాండర్‌గా, ప్రధాన నాయకుడుగా నియమించారు. రామచంద్రారెడ్డితోపాటు అతని గూండాలు కూడా రజాకార్లుగా పనిచేశారు. వరంగల్ జిల్లాలో బల్లేపల్లిలో ఒక దేశ్‌ముఖ్, మరొక భూస్వామిని నాయకునిగా ఎంపిక చేసి రజాకార్ నాయకులుగా ప్రకటించారు. సాధారణంగా 99.9 శాతం రజాకారులంతా ముస్లిమ్లే అయినా జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో, గ్రామస్థాయిలో అక్కడక్కడ రజాకార్లుగా దేశ్‌ముఖ్‌లు కొనసాగారు.

యూనియన్‌లో చేరాలి', 'నిజాం సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలి' అనేవి కాంగ్రెసు నినాదాలు. ఆర్య సమాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిగా అరెస్టయ్యారు. జైళ్లన్నీ నిండిపోయాయి. రజాకార్ దౌర్జన్యాలు పెచ్చరిల్లి పోయాయి.

సంస్థానం ప్రధానిగా సర్ మీర్జా ఇస్మాయిల్ రాజీనామా చేయగా చతారీ నవాబు ఆ పదవిని చేపట్టారు. ఇతడే కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్‌తో చర్చలు జరపడానికి ఢిల్లీ వెళ్లారు. ఇక్కడ ఖాసిం రజ్వీ, హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరదని స్వతంత్ర ముస్లిం రాజ్యంగా కొనసాగుతుందని ప్రకటించాడు. ఈ లోగా ఢిల్లీలో మౌంట్ బాటెన్ సలహాపై హైదరాబాద్ ప్రతినిధి వర్గం 1947 అక్టోబరులో విలీనం ఒడంబడికకు సంసిద్ధమైంది. ఈ ఒడంబడిక ముసాయిదాను తీసుకుని హైదరాబాద్ ప్రతినిధి వర్గం నిజాం సంతకానికి హైదరాబాద్ వచ్చింది. ఇది తెలిసిన మజ్లిస్ నాయకులు జిన్నా సలహా కోసం పాకిస్తాన్ వెళ్లారు. ఒడంబడిక ముసాయిదాను నిజాం తన వద్దే పెట్టుకున్నాడు. రాత్రి 3 గంటల ప్రాంతంలో మజ్లిస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నివాస గృహం 'షామంజిల్' (ఇప్పటి రాజ్‌భవన్)పై దాడి చేశారు. హైదరాబాద్ ప్రతినిధి ఢిల్లీ వెళ్లరాదని, అజాద్ హైదరాబాద్ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ విధ్వంసం చేశారు. ఈ గుంపుపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ముందుగా నిర్ణయించుకున్న పథకం ప్రకారమే ఈ దాడి జరిగింది. రజ్వీ, రజాకార్ మతోన్మాద దౌర్జన్యానికి ఇది పరాకాష్ట.

అఖిల హైదరాబాద్ విద్యార్థి యూనియన్‌కు చెందిన సుమారు 2000 మంది విద్యార్థులు 'పోరాటాన్ని ప్రారంభించాలి', 'నిజాంతో రాజీ వద్దు' అన్న నినాదాలతో జూలై 1947 ప్రాంతంలో స్వామీ రామానంద ఉన్న ఇంటికి ఊరేగింపుగా వెళ్లారు. ఆయన తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చిన తరువాత వారు శాంతించారు.

తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ప్రజలు, విద్యార్థులు గ్రామాల్లో ఆంధ్ర మహాసభ, పట్టణాల్లో అఖిల భారత విద్యార్థి యూనియన్లు, ఇతర కార్మికసంఘాలు విలీన అనుకూల ఉద్యమానికి నాయకత్వం వహించాయి. జాతీయ పతాకాన్ని (మూడు రంగుల జెండా) ఎగురవేసేవారు. ఈ సభలకు మూడు, నాలుగు వేల మంది వరకూ వచ్చిన సందర్భాలున్నాయి. ఆంధ్ర మహాసభ పనిచేస్తున్న అన్ని ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం అమలు జరిగింది. పోలీసులు వారిని చెదరగొట్టి, అరెస్టు చేయడానికి ప్రయత్నించేవారు. జిల్లా కేంద్రాల్లో వందల సంఖ్యలో హైస్కూల్ విద్యార్థులను సమీకరించి జెండా ఎగురవేసి పోలీసు వచ్చేలోగా తప్పుకునేవారు.

నిజాం ప్రభుత్వం గ్రామాల్లో రజాకార్లను సమీకరించడం ప్రారంభించింది. జాగీరుదార్లు, బంజరుదార్లు, భూస్వాములకు తాలూకా, జిల్లా కేంద్రాల్లో గడీలు ఉండటం వలన రజాకారులు వాటిలో ఉండేవారు. స్థానిక ముస్లిమ్‌లను రజాకార్లు సమీకరించి, శిక్షణ ఇచ్చి ఉపయోగించుకోవడం మొదలుపెట్టారు. అప్పటికే స్థానిక ముస్లింలు ముస్లిమేతరులను, గ్రామీణ పేదలను, పట్టణ పేదలను భయపెట్టడం ఆరంభించారు. ఎగరవేసిన జెండాలను దింపించడం, యూనియన్‌లో చేరాలని కోరితే రజాకార్లు విరుచుకుపడతారు, మీరు నష్టపోతారని బెదిరించేవారు.

జనగామ తాలూకాలో విసునూరి రామచంద్రా రెడ్డిని రజాకార్ల కమాండర్‌గా, ప్రధాన నాయకుడుగా నియమించారు. రామచంద్రారెడ్డితోపాటు అతని గూండాలు కూడా రజాకార్లుగా పనిచేశారు. వరంగల్ జిల్లాలో బల్లేపల్లిలో ఒక దేశ్‌ముఖ్, మరొక

1947 మే నెలలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రజా సదస్సు నిర్వహించింది. 'జాయిన్ ఇండియా ఉద్యమం' చేపట్టాలని ఆ సదస్సులో తీర్మానించారు. జయప్రకాశ్ నారాయణ, ఆచార్య ఎన్.జి.రంగా ఈ ఉద్యమానికి ఊపు నిచ్చారు. స్వామి రామానందతీర్థ, బూర్గుల రామకృష్ణారావు సత్యాగ్రహం చేసి అరెస్టు అయ్యారు. ఆగస్టు 7, 1947న 'జాయిన్ ఇండియా డే'గా ప్రకటించారు. హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగరవేయడానికి ప్రయత్నించగా రజాకారులు అడ్డుకున్నారు. అయినా 1947 ఆగస్టు 7న స్వామి రామానంద జాతీయ జెండాను ఎగురవేశారు.

భూస్వామిని నాయకునిగా ఎంపిక చేసి రజాకార్ నాయకులుగా ప్రకటించారు. సాధారణంగా 99.9 శాతం రజాకారులంతా ముస్లిమ్లే అయినా జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో, గ్రామస్థాయిలో అక్కడక్కడ రజాకార్లుగా దేశ్‌ముఖ్‌లు కొనసాగారు. రజాకారులు చేసిన దురాగతాలు చెప్పడానికి కొన్ని వేల పుటలు కావాలి. గ్రామాలను తగులబెట్టడం, దోచుకుపోవడం, స్త్రీలను చెరచడం సర్వసాధారణం. రజాకార్లు వస్తే ప్రతిఘటించేది, లేదా వారికి ఏవీ దొరకకుండా గ్రామాలను ఖాళీ చేసేది. అయినా అనేక సంఘటనలు జరిగాయి. వాటిలో 1946లో జెర్రిపోతుల గూడెం సంఘటన (బేతవోలు గ్రామ శివారు) వంకవంతుల మట్టయ్య అనే పోలీసు పటేల్ రజాకారుల సహాయంతో పోలీసులను తీసుకువచ్చి గ్రామాలపై దాడులు చేయించాడు. వారు 18 మంది స్త్రీలను చెరచారు. కొందరిని కాల్చి వేశారు. తరువాత గ్రామస్తులు అతడిని చంపారు. ఆ క్రమంలోనే రావి నారాయణరెడ్డి ఇల్లు, దేవులపల్లి వెంకటేశ్వరరావు పాక తగులబెట్టారు. ఆ పోరాటంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కీలకపాత్రను పోషించింది. సురవరం ప్రతాపరెడ్డి గొల్కొండ పత్రిక ద్వారా, గడియారం రామకృష్ణశర్మ రహస్య రేడియో (భాగ్యనగర్ రేడియో) ప్రసారాల ద్వారా నిజాం నిరంకుశ పాలనపై ప్రజల్లో చైతన్యం నింపారు. మందుముల నరసింగరావు, ముందుముల రామచంద్రరావు, మహిళా ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించిన బూర్గుల అనంతలక్ష్మి, నందగిరి ఇందిరాదేవి ఈ జిల్లా వారే.

నాగర్ కర్నూలు ప్రాంతంలో అచ్యుతారెడ్డి, ఎద్దుల పుల్లారెడ్డి, జడ్చర్ల ప్రాంతంలో కొత్త కేశవులు, మహబూబ్ నగర్‌లో ఏగూరి చెన్నప్ప, వారాల నారాయణ, బాలయ్య, అడివప్ప, కొడంగల్ ప్రాంతంలో గంగయ్య, ఆత్మకూరు ప్రాంతంలో వర్కటం వెంకటరెడ్డి వనపర్తిలో బలరాం గౌడ్ జెండా పండగలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ఏల్కూరి యువకులు వీరి స్ఫూర్తితో 1946లో గ్రామ పెద్ద మహానంది రెడ్డి నాయకత్వంలో కమిటీగా ఏర్పడి పోరాడారు. ఆగస్టు 15, 1947న గ్రామంలో కేశవాచారి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. తరువాత 1947 సెప్టెంబరులో పాగా పుల్లారెడ్డి, డి.కె.సత్యారెడ్డి నాయకత్వంలో బంజర్లలో గల తాటి, ఈత చెట్లను నరికి పోరాడగా వారిని గ్రామ చావిడిలో ఉంచి పోలీసులు చిత్రహింసలు పెట్టారు. దీనితో ప్రజలు తిరగబడి పోలీసులను తరిమి కొట్టారు.

నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆత్మకూరు సంస్థానంలో 2000 మందికి పైగా సత్యాగ్రహం చేసినందుకు నిజాం సైన్యానికి ఆగ్రహం కలిగింది. 1947 సెప్టెంబరు 14న నెలికొండలో కుక్కల కిష్టప్ప తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేస్తే ఆయన్ను అరెస్టు చేయడానికి పోలీసు ప్రయత్నించింది. దాసరిపల్లి బుచ్చారెడ్డి మరికొందరు యువకులు తీవ్రంగా ప్రతిఘటించడంతో కిష్టప్పను అరెస్టు చేయకుండా పోలీసు వెనుదిరిగింది. మహబూబ్ నగర్ తూర్పు కమాన్ ఓ స్ఫూర్తి కేంద్రం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక నిజాం పోలీసులు కట్టుదిట్టంగా కావలా కాస్తున్నా వారి కళ్లు గప్పి వల్లెర హనుమంతరావు, ఏగూరి చెన్నప్ప, ఇరువింటి లక్ష్మణమూర్తి వారి అనుచరులు మొట్టమొదటి జాతీయ జెండాను కమాన్‌పై ఎగుర వేశారు. పిల్లల్లో ఉద్యమం స్ఫూర్తి నింపడానికి బాలభక్త సమాజాన్ని ఏర్పాటు చేశారు. స్టేట్ కాంగ్రెస్ పిలుపు మేరకు ఊరూరా త్రివర్ణ పతాకాలు ఎగురవేస్తూ దేశభక్తిని చాటుతున్న సమయంలో వరంగల్ తూర్పు కోటలో బత్తిని మొగలయ్య గౌడ్ ఆగస్టు 8, 1947న రజాకార్ల దాష్టీకానికి బలయ్యాడు. దానితో వరంగల్‌లో రజాకార్ వ్యతిరేకోద్యమం ఊపందుకుంది.

1947 మే నెలలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రజా సదస్సు నిర్వహించింది. 'జాయిన్ ఇండియా ఉద్యమం' చేపట్టాలని ఆ సదస్సులో తీర్మానించారు. జయప్రకాశ్ నారాయణ, ఆచార్య ఎన్.జి.రంగా ఈ ఉద్యమానికి ఊపు నిచ్చారు. స్వామి రామానందతీర్థ, బూర్గుల రామకృష్ణారావు సత్యాగ్రహం చేసి అరెస్టు అయ్యారు. ఆగస్టు 7, 1947న 'జాయిన్ ఇండియా డే'గా ప్రకటించారు. హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగరవేయడానికి ప్రయత్నించగా రజాకారులు అడ్డుకున్నారు. అయినా 1947 ఆగస్టు 7న స్వామి రామానంద జాతీయ జెండాను ఎగురవేశారు. సెప్టెంబరు 2న పరకాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసేందుకు వచ్చిన ప్రజలపై రజాకార్లు కాల్పులు జరిపి 15 మంది ప్రాణాలను బలిగొన్నారు.

తెలంగాణ ప్రాంతంలో నిజాం ప్రభుత్వం, పోలీసులు, రజాకారులు ఎన్ని ఆటంకాలు కల్పించినా ప్రజలు దాన్ని బేఖాతరు చేసి త్రివర్ణ పతాకాన్ని అనేక ప్రాంతాల్లో ఎగురవేసి వేడుక చేసుకున్నారు. ★

అంగవైకల్యాన్ని దుర్బలత్వం అనుకోకూడదు

– సక్షమ్ ప్రశిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో భయ్యాజీ జోషి

అంధత్వం బారిన పడిన బంధువులకు కంప్యూటర్ యాక్సిసబిలిటీలో 4 నెలల ప్రశిక్షణ ఇచ్చి ఆ తదుపరి ఉద్యోగావకాశాన్ని తప్పకుండా కల్పించే విధంగా తెలంగాణ సక్షమ్ శాఖ బాధ్యత వహిస్తున్నది. వారంలో శని, ఆదివారాలు ప్రాక్టికల్ క్లాస్ కొరకు కేంద్రంకు రావాలి. వారంలోని మిగతా 5 రోజులు ఆన్‌లైన్‌లో థియరీ క్లాసులను నిర్వహిస్తారు. జూన్ 4న భాగ్యనగర్‌లోని బర్కత్‌పురా కార్యాలయం నందు అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు భయ్యాజీ జోషి రెండవ ప్రశిక్షణ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా భయ్యాజీ ప్రసంగిస్తూ – ఏ వ్యక్తి కూడా సంపూర్ణత్వంతో ఉండడు. ప్రతి ఒక్కరిలో ఎంతో కొంత వైకల్యం ఉంటుంది. చాలా మందిలో అది బాహ్యంగా కనిపించదు. ఎవరిలో అయితే అది కనిపి స్తుందో వారిని మాత్రమే మనం దివ్యాంగులు అని అంటున్నాం.

మన లోపల ఏదైనా అంగవైకల్యం ఉన్నప్పుడు దానిని దుర్బలత్వం అని అనుకోకూడదు. దివ్యాంగత్వం అనేది ఒకరి సాధనా క్షమతకు అవరోధం కాకూడదు. భగవంతుడు జన్మనిచ్చినప్పుడు సంపూర్ణ ఆత్మగౌరవంతో జీవించే హక్కును అందరికీ ఇచ్చాడు. సక్షమ్ అనే సేవాసంస్థ కూడా దివ్యాంగులను శక్తివంతులుగా తయారుచేయడంలో గణనీయమైన పాత్ర పోషిస్తుంది.

దివ్యాంగులలో ఏ రకమైన నైపుణ్యం ఉంటుందో దానిని గుర్తించి వాటి నైపుణ్యాలను పెంచే విధంగా వివిధ రకాల శిక్షణలను సక్షమ్ అందజేస్తుంది. నైపుణ్యాలతో ఉన్న దివ్యాంగులు స్వాభిమానంతో జీవిస్తూ స్వావలంబన సాధించడమే కాకుండా సమాజానికి, దేశానికి కూడా మార్గదర్శకులుగా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. సక్షమ్ ద్వారా యాక్సిసబిలిటీ టెస్టింగ్ అనే ఈ శిక్షణ అందుకున్న మొదటి బ్యాచ్ విద్యార్థులు మంచి సంస్థలలో ఉద్యోగాలు సంపాదించగలిగారు. అలాగే ఈ రెండో బ్యాచ్ కూడా అలాంటి ఫలితాలను సాధిస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని ముగించారు.

ఈ కార్యక్రమంలో సక్షమ్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు డా.వేదప్రకాష్, ఉపాధ్యక్షులు దయాకర్, కార్యదర్శి విక్రమ్, సహకార్యదర్శులు లీలా కృష్ణరత్నం శ్రీనివాసు, సహ కోశాధికారి, కృష్ణారెడ్డి, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. ★

బోయిన్‌పల్లి భాగ్ (జిల్లా) సద్భావన సదస్సు

భాగ్యనగర్ : షాపూర్‌నగర్‌లోని శ్రీ అయిమాత దేవాలయంలో సద్భావన సదస్సు మే 21న జరిగింది. కుల సంఘాల పెద్దలు, సామాజిక కార్యకర్తలు హాజరైనారు. ఆయా కులాలలో విద్యాభివృద్ధికి, ఉపాధి కల్పనకు, వెనుకబడిన వారికి ఆర్థిక సాయం చేయుటకు వారు చేసిన కృషి గురించి వివరించారు. దీనితోపాటు కుల సంఘాల నాయకులు లవ్‌జిహాద్, హిందూసమాజంపై జరుగుతున్న దాడులు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన సంభాగ్ సంఘచాలక్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు కృష్ణప్రసాద్ ప్రసంగిస్తూ హిందూ సమాజం అందరికి దేవాలయ ప్రవేశంజరిగేటట్లు చూడాలని కోరారు. బోయిన్పల్లి భాగ్ కార్యవాహ కోలార్ కళ్యాణ్‌రావు, భాగ్ సహకార్యవాహ మల్లేష్, జిల్లాలోని వివిధ కులసంఘాల పెద్దలతో పాటు నగర సంఘచాలకులు అందరూ కలిసి 138 మంది పాల్గొన్నారు. ★

దేశాన్ని కుదిపేసిన

ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో గల బహనగా బజార్ రైల్వేస్టేషన్‌లో మూడు రైళ్లు ఢీకొన్న దుర్ఘటన దేశాన్ని కుదిపేసింది. ఈ రైల్వేస్టేషన్ బాలాసోర్ జిల్లా, ఆగ్నేయ రైల్వేకు చెందిన ఖరగ్‌పూర్ డివిజన్‌లో ఉంది. ఈ ప్రమాదంలో 288 మందికి పైగా మరణించడం అందర్నీ కలచివేసింది. గత 30 ఏళ్ల కాలంలో దేశంలో ఇదే అతిపెద్ద రైలు ప్రమాదం. ఈ ప్రమాదానికి ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్‌ను మార్చడమే కారణమని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పడం, సిగ్నల్ మార్పు వెనుక కుట్ర దాగి ఉన్నదని రైల్వే అధికారులు కూడా అనుమానిస్తున్న నేపథ్యంలో రైల్వే బోర్డు సీబీఐ విచారణకు సిఫారసు చేయడం తాజా పరిణామం.

సంఘటన వెనుక కుట్ర లేదా మరే ఇతర కారణం ఉన్నదా? అనే విషయంపై సీబీఐ విచారణ జరుపుతుంది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ తప్పిదమో, లేదా సిగ్నల్ వైఫల్యమో ఇందుకు కారణం కాదని రైల్వే మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఎందుకంటే ఈ దుర్ఘటనపై రైల్వే బోర్డు సభ్యురాలు జయసిన్హా మాట్లాడుతూ 'బహనగా బజార్ స్టేషన్‌లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉన్నదని చెప్పిన గుణనిధి మొహంతీ (కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్) తర్వాత స్పృహ కోల్పోయి మరణించార'ని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రమాదానికి కారకులు ఎవరైనా వదిలి పెట్టేది లేదని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు.

ప్రమాదం ఎలా జరిగిందంటే?

రైల్వే అధికారులు ఇచ్చిన ప్రాథమిక నివేదిక ప్రకారం 12841 నంబరు షాలిమార్-మద్రాస్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ అప్‌లైన్‌లో వేగంగా వెళుతూ, ఆగి ఉన్న గూడ్స్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ స్టేషన్‌లో రైలుకు హాల్ట్ లేనందువల్ల పూర్తి వేగంతో ప్రయాణిస్తున్నదని కూడా పేర్కొంది. ఈ ప్రమాద తీవ్రతకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ 21 బోగీలు పట్టాలు తప్పి, సరిగ్గా అదే సమయంలో డౌన్ లైన్‌లో వస్తున్న 12864 యశ్వంతపూర్-హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ చివరి మూడు బోగీలపై పడటంతో దాని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఇదీ ప్రమాద సారాంశం. అంతేకాదు, మెయిన్ లైన్‌లో ప్రయాణించాల్సిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి మారడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందన్నది కూడా రైల్వే అధికారులు తమ ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లోని మొదటి మూడు బోగీలు, యశ్వంతపూర్-హౌరా ఎక్స్‌ప్రెస్ చివరి రెండు బోగీల్లోనే ఎక్కువగా మరణాలు సంభవించాయన్నది కథనం. అయితే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మొదటి మూడు బోగీల్లోని ప్రయాణికులు.. ప్రమాదం జరగడానికి కొన్ని నిమిషాల ముందు యశ్వంత పూర్- హౌరా ఎక్స్‌ప్రెస్ ఎదురు లైన్‌లో వెళుతుండటం చూశామని చెప్పడం గమనార్హం. ప్రమాదం జరిగే సమయానికి ఆ రైలు చివరి మూడు బోగీలు ఇంకా దాటాల్సి ఉండటంతో వాటిపై కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బోగీలు పడ్డట్టు రైలు ప్రయాణికులను ఉటంకిస్తూ వార్తలు వచ్చాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలింజన్ గూడ్స్ బోగీపైకి ఎక్కడాన్ని గమనిస్తే ప్రమాద తీవ్రత ఎంత ఉన్నదీ అర్థమవుతుంది. ప్రమాదం జరిగిన 20 గంటల తర్వాత సహాయక చర్యలు ముగిశాయని, ట్రాక్‌లను పునరుద్ధరించే పనులు కొనసాగిస్తున్నామంటూ రైల్వే అధికారులు ప్రకటించారు.

ఈ దుర్ఘటన నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ విభేదాలను పక్కనబెట్టి బాధితులకు అండగా నిలవడం ఒక సానుకూలాంశం కాగా, బాలాసోర్‌లోని ఆసుపత్రులకు వందలాది మంది రక్తమోడుతున్న క్షతగాత్రులను తరలించినప్పుడు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్యూలో గంటల కొద్దీ నిలబడి మరీ రక్తదానం చేసిన

బాలాసోర్ ప్రమాదం

ఘనత గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐపీఎస్ అధికారి అరుణ్ బోత్రా రక్తదానం కోసం చేసిన వినతికి ఒడిశా ప్రజలు స్పందించిన తీరు అద్భుత మనే చెప్పాలి. ఆపదలో భారతీయులు ఏ విధంగా స్పందిస్తారనే దానికి గొప్ప ఉదాహరణ ఈ ఘటన. ఇంతమంది రక్తదానం చేయకపోతే రక్తం కొరత ఏర్పడి మరెంత సంక్షోభానికి దారితీసేదో తలచుకుంటేనే భయం వేస్తుంది. క్షతగాత్రులను బాలాసోర్, భద్రక్, కటక్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఏమిటీ 'కవచ్'?

ఒడిశాలో చోటుచేసుకున్న రైలు ప్రమాదం నేపథ్యంలో భారతీయ రైల్వేల్లో అనుసరిస్తున్న స్వయం చాలిత రక్షణ వ్యవస్థ 'కవచ్' ఒక్కసారి వార్తల్లోకి వచ్చింది. ఇది రైలు ప్రమాదాలను నివారించే వ్యవస్థ. రైలు రెడ్ సిగ్నల్‌ను దాటినప్పుడు ఈ వ్యవస్థ లోకోపైలెట్‌ను అప్రమత్తం చేయడమే కాకుండా స్వయం చాలితంగా బ్రేక్‌లు వేసి రైలును ఆపేస్తుంది. దట్టమైన మంచు ఆవరించి ఉన్న సమయంలో కూడా లోకోపైలెట్‌కు రైలును నడపడంలో ఇది సహాయం చేస్తుంది. ఎదురెదురుగా రైళ్లు ఢీకొనకుండా కాపాడుతుంది. గతంలో చాలా ప్రమాదాలు లోకోపైలెట్ల తప్పిదాల వల్ల చోటుచేసుకున్న నేపథ్యంలో ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. దేశీయంగా రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డీఎస్ఓ) దీన్ని భారతీయ రైల్వేల కోసం అభివృద్ధి చేసింది. లింగంవల్లి- వికారాబాద్-వాడి, వికారాబాద్-బీదర్ సెక్షన్లలో 250 కిలోమీటర్ల మేర దీన్ని ఇప్పటి వరకు ప్రయోగాత్మకంగా పరిశీలించారు. దీన్ని రైల్వేల్లో పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టాల్సి ఉంది. కవచ్ అభివృద్ధి కోసం పెట్టిన ఖర్చు రూ. 16.88 కోట్లు. మొదటగా న్యూఢిల్లీ-ముంబయి, న్యూఢిల్లీ-హౌరా మార్గాల్లో 2024 మార్చి నెలాఖరు నాటికి కవచ్‌ను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ మార్గాల్లో వచ్చే ఫలితాలను బట్టి దేశంలోని ఇతర ప్రాంతాలకు దీన్ని విస్తరించాలన్నది అసలు ఉద్దేశం. అయితే ఇప్పుడు ప్రమాదం జరిగిన మార్గంలో 'కవచ్' వ్యవస్థ లేదన్నది రైల్వే అధికారులు చెబుతున్న మాట.

ప్రమాదాలపై నివేదికలు ఏం చెబుతున్నాయి?

గత ఏడాది సెప్టెంబర్‌లో కాగ్ విడుదల చేసిన నివేదికలో 2017-21 మధ్య కాలంలో జరిగిన 1127 రైలు ప్రమాదాల్లో 289 ట్రాక్ పునరుద్ధరణకు సంబంధించినవి కాగా, 422 ప్రమాదాలు ఇంజినీరింగ్‌కు సంబంధించినవని తెలిపింది. వీటిల్లో 275 ఆపరేటింగ్ విభాగంలో లోపాల వల్ల, 171 ప్రమాదాలు నిర్వహణ లోపాల వల్ల జరిగాయని, 156 కేసుల్లో నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్‌ల నిర్మాణాలు చేపట్టారని పేర్కొంది. అయితే ఈ నివేదిక మెరుగైన సాంకేతిక అవసరాన్ని నొక్కి చెప్పింది. 2016 డిసెంబర్ 14న సుదీప్ బందోపాధ్యాయ్ నేతృత్వంలో రైల్వే భద్రతపై ఏర్పాటైన కమిటీ, రైల్వేలో చేపట్టాల్సిన అనేక సంస్కరణలను స్పష్టంగా వివరించింది. రైల్వే ప్రమాదాల్లో దాదాపు సగం రైల్వే సిబ్బంది తప్పిదాల వల్లనే చోటుచేసుకుంటున్నాయని స్పష్టం చేసింది. నిర్లక్ష్యం, పనితీరు సక్రమంగా లేకపోవడం, పనికి షార్ట్‌కట్‌లు ఎంచుకోవడం ఇందుకు ప్రధాన కారణంగా ఎత్తి చూపింది. లోకోపైలెట్‌లు నిర్ధారిత సమయం కంటే ఎక్కువ పనిచేయడం కూడా ఒక కారణంగా పేర్కొంది. భద్రతకు సంబంధించి రైల్వేల్లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరింది.

ఈ నివేదిక ఇంకా ఏం చెప్పిందంటే..

దేశంలో రైల్వే ట్రాక్‌ల విస్తరణ నత్తనడకన సాగుతుండటంతో, ప్రస్తుత మౌలిక సదుపాయాలపై అధిక భారం పడి, భద్రత విషయంలో రాజీ పడవలసి వస్తోందని తెలిపింది. అభివృద్ధికి తగిన పెట్టుబడులు పెట్టకపోవడంతో, మార్గాల్లో విపరీతమైన రద్దీతో పాటు కొత్త రైళ్లను ప్రవేశపెట్టలేని స్థితి నెలకొందంది. 2003-04; 2015-16 మధ్యకాలంలో రైలు ప్రమాదాలకు రెండో అతిపెద్ద కారణం పట్టాలు తప్పడం అని చెప్పింది. 2015-16లో 84% ప్రమాదాలు కేవలం పట్టాలు తప్పడం వల్లనే సంభవించాయన్నది. దేశంలోని మొత్తం రైలుమార్గంలో ఏటా 4500 కిలోమీటర్ల మేర పునరుద్ధరించాలని తెలిపింది.

ట్రాక్ సామర్థ్యాన్ని మించిన రైళ్ల సంఖ్య

ట్రాక్ సామర్థ్యానికి మించి రైళ్లను నడపడం కూడా ప్రమాదాలకు ఒక కారణం. 24 గంటల్లో ఒక ట్రాక్‌పై ప్రయాణించే రైళ్ల సంఖ్య దాని సామర్థ్యానికి అనుగుణంగా ఉండాలి. కానీ నడిచే రైళ్ల సంఖ్య ఈ సామర్థ్యాన్ని మించిపోవడం గమనార్హం. దేశంలో 40% అంటే 1219 సెక్షన్లలో 100% సామర్థ్యం కంటే ఎక్కువ రైళ్లను నడుపుతున్నారు. దేశంలో 1/4వ వంతు ట్రాక్ సామర్థ్య వినియోగం 100% నుంచి 150% వరకు ఉంది. ఒక ట్రాక్ సామర్థ్యంలో 90% వరకు రైళ్లు నడుస్తున్నాయంటే అది సంపూర్ణ స్థితికి చేరుకున్నదని అర్థం. భారతీయ రైల్వేల్లో 247 హైడెన్సిటీ సెక్షన్లు ఉన్నాయి. అంటే ఇది మొత్తం దేశంలోని రైల్వే

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

నెట్‌వర్క్‌లో 65%. ఒక ట్రాక్ సామర్థ్యంలో 80% వినియోగం ఆమోద యోగ్యమన్నది ఒక వాదన. దేశీయ ట్రాక్‌లపై రాబోయే 30 ఏళ్లలో మరింత రద్దీ పెరుగుతుందని అంచనా. దీనికి తగ్గట్టు రైల్వే ట్రాక్‌ల సామర్థ్యం పెంచకపోతే ప్రమాదాలు అనుక్షణం పొంచి ఉంటాయి.

పెరుగుతున్న రద్దీ

2017 నాటి లెక్కల ప్రకారం అంతకుమందు 15 ఏళ్ల కాలంలో రోజువారీ ప్యాసింజర్ల రద్దీ 56% చొప్పున పెరిగింది. అంటే 2001లో 8520 ఉన్న రైళ్ల సంఖ్య 2015-16 నాటికి 13,313కు చేరుకోవడమే ఇందుకు ఉదాహరణ. ఇదే కాలంలో గూడ్స్ రైళ్ల రద్దీ 59% శాతం పెరిగింది. ఇవి నడిచే ట్రాక్‌ల పొడవు కేవలం 12% అంటే 81,865 కిలోమీటర్ల నుంచి 92,081 కిలో మీటర్లకు మాత్రమే పెరిగింది. రైల్వే స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం 1950 నుంచి 2016 వరకు ప్యాసింజర్ ట్రాఫిక్ 1344% గూడ్స్ ట్రాఫిక్ 1642% పెరిగాయి. భారతీయ రైల్వేల ట్రాక్ పొడవు మొత్తం 128,305 కిలోమీటర్లు (78,610మైళ్లు) కాగా ప్రతిరోజూ 13,160 రైళ్లు ఈ పట్టాలపై పరుగెడుతుంటాయి. ఇవి మొత్తం 7325 స్టేషన్లలో తమ సేవలందిస్తున్నాయి. ప్రతిరోజూ 8479 గూడ్స్ రైళ్లు రాక పోకలు సాగిస్తాయి. 12,700 లోకో మోటివ్‌లు, 76 వేల బోగీలు, దాదాపు మిలియన్ గూడ్సు వ్యాగన్లు ఉన్నాయి. 2019-20లో 8 బిలియన్ల ప్రయాణికులను చేరవేయగా, 1.2 బిలియన్ టన్నుల సరుకును రవాణా చేశాయి. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాలతో పోలిస్తే రైళ్ల వేగం మనదేశంలో చాలా తక్కువ. ఏవో కొన్ని రైళ్లు తప్ప (160 కిలోమీటర్ల వేగం) దేశంలో సగటు రైళ్ల వేగం 50 కిలోమీటర్లు మాత్రమే. ఇక సాధారణ ప్యాసింజర్ రైలు సగటు వేగం 32 కిలోమీటర్లు. ఇక గూడ్సు రైళ్ల వేగం 24 కిలోమీటర్లు. గరిష్ఠంగా 55-75 మధ్య ఉంటుంది. అదే చైనాలో రైళ్ల వేగం దాదాపు గంటకు 160 కిలోమీటర్లు. యూరప్‌లో 200 నుంచి 250 కిలోమీటర్లు, జపాన్‌లో గంటకు 500 కిలోమీటర్ల వరకు వేగంతో రైళ్లు ప్రయాణిస్తాయి. వాటితో పోలిస్తే మనం ఎక్కడ ఉన్నాం? అందుకే వందేభారత్ సెమీ స్పీడ్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ఈ ఎక్స్‌ప్రెస్‌లపై విమర్శలు గుప్పించే తిరోగమనవాదులు ఈ సమాచారాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వేగానికి, జీడీపీకి సంబంధముంది!

వేగంగా నడిచే రైళ్ల కారణంగా ప్రయాణ కాలం తగ్గడంతో వివిధ నగరాల మధ్య అనుసంధానత మరింత పెరిగి, వర్తక వాణిజ్యాల కార్యకలాపాలు పెరగడం దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇంత సువిశాల మార్కెట్ కలిగిన మన దేశంలో మార్కెట్‌కు అనుగుణంగా జీడీపీ పెరగకపోవడానికి వేగవంతమైన రవాణా సదుపాయం లేకపోవడం ప్రధాన కారణమని అధ్యయనాలు నిగ్గుతేల్చిన సత్యం. రవాణా జీడీపీ వృద్ధికి చోదకశక్తిగా పనిచేస్తుంది. 1990-2017 మధ్యకాలంలో చైనా ఆర్థికాభివృద్ధిలో రైళ్ల ద్వారా సరకు రవాణా, ప్రయాణికుల రద్దీ కూడా ప్రధాన పాత్ర పోషించాయన్న సంగతి మరువరాదు. ఇదే కాలంలో చైనా వార్షికాభివృద్ధి సగటున 15.03% నమోదైంది. అయితే రైలుతో పాటు రోడ్డు, జల రవాణాలు కూడా ఇందుకు దోహదం చేశాయి. రవాణా పెరగడం వల్ల ఉత్పాదకత, సాంకేతికత బాగా విస్తరిస్తాయి. ఉత్పత్తి ఖర్చులు కూడా తగ్గుతాయి. రవాణాకు ఆర్థికాభివృద్ధి అనులోమానుపాతంలో ఉండటం వల్ల, మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకుంటూ ప్రగతి మార్గంలో పయనించక తప్పదు. ★

మన ట్రాక్‌ల గేజ్ భిన్నం

ఫ్రెంచ్ టీజీవీ లేదా యూరోస్టార్ వంటి హైస్పీడ్ రైళ్లు.. భారత్‌లోని ప్రస్తుత రైల్వే ట్రాక్‌లపై నడవలేవు. ఎందుకంటే జపాన్ ప్రపంచ వ్యాప్తంగా నిర్మించే ట్రాక్‌లు 1435 మిల్లీమీటర్ల స్టాండర్డ్ గేజ్‌తో ఉంటాయి. దీన్నే స్టీఫెన్‌సన్ గేజ్, ఇంటర్నేషనల్ గేజ్, యూఐసీ గేజ్, యూనిఫామ్ గేజ్, నార్మల్ గేజ్, యూరప్‌లో యూరప్ గేజ్, తూర్పు ఆఫ్రికాలో ఎస్‌జీఆర్ అని పిలుస్తారు. ప్రపంచంలో 55% ట్రాక్‌లకు ఇదే గేజ్ ఉపయోగిస్తున్నారు. అదే భారత్‌లోని ట్రాక్‌లు 1676 మిల్లీమీటర్లు (5 అడుగుల 6 అంగుళాలు) గేజ్‌తో ఉంటాయి.

భారత ఉపఖండంలో దీన్ని 'బ్రాడ్ గేజ్'గా వ్యవహరిస్తుండగా, ఉత్తర అమెరికాలో దీన్ని 'ఇండియన్ గేజ్', ప్రావెన్షియల్, పోర్ట్‌లాండ్ లేదా టెక్సాస్ గేజ్ అని పిలుస్తారు. అర్జెంటీనా, చిలీ దేశాల్లో ఈ గేజ్‌ను 'ట్రోచా అంచా' అని పిలుస్తారు. ప్రపంచంలో ప్యాసింజర్ రైళ్లకు ఉపయోగిస్తున్న అతిపెద్ద గేజ్ ఇదే. దీన్ని ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, అర్జెంటీనా, చిలీ, యూఎస్‌కు చెందిన శాన్‌ఫ్రాన్సిస్కోలోని బే ఏరియా రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ (బార్ట్)లో ఉపయోగిస్తున్నారు. ★

హై స్పీడ్ రైల్వే కారిడార్లు

జాతీయ రైల్వే ప్రణాళిక-2030 ప్రకారం 2010-11 నుంచి 2017-18 మధ్య కాలంలో ప్రయాణికుల కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (సీఏజీఆర్) 2%గా తేలింది. ఈ పెరుగుదల అధికంగా ఏసీ కేటగిరీలో ఉండటం గమనార్హం. 3 ఏసీ 10.33%, 2 ఏసీ 6%, 1 ఏసీ 6.7%, ఏసీ ఛైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లు వరుసగా 9%, 12% వృద్ధిని నమోదు చేశాయి. 2020లో కాగ్ సమర్పించిన నివేదిక 3 ఏసీ లాభసాటి అని స్పష్టం చేసింది. 2021లో జాతీయ రైల్వే ప్రణాళికను కేంద్రం ప్రకటించింది. దీని ప్రకారం తూర్పు, పశ్చిమం, ఉత్తరం, దక్షిణ ప్రాంతాల్లోని 300 నుంచి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరాల మధ్య హై స్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టాలన్నది లక్ష్యం. కనీసం పది మిలియన్ల జనాభా గల నగరాలకు ప్రాధాన్యం ఇస్తారు. దేశంలో బుల్లెట్ ట్రైన్‌ల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించి మొత్తం ఎనిమిది ప్రాజెక్టులు ఆమోదం పొందాయి. న్యూఢిల్లీ-వారణాసి (58 కి.మీ.), లక్నో-అయోధ్య (123 కి.మీ.), ముంబయి-నాగ్‌పూర్ (736 కి.మి), న్యూఢిల్లీ-అహమ్మదాబాద్ (886కి.మి), న్యూఢిల్లీ- అమృత్‌సర్ (480 కి.మీ.), ముంబయి-హైదరాబాద్ (711కి.మి), వారణాసి- హైరా (760 కి.మి), చెన్నై-మైసూర్ (435కి.మి.) ఈ ప్రాజెక్టుల్లో ఉన్నాయి. 2022 మొదట్లో మరో 8 వేల కిలోమీటర్ల కొత్త కారిడార్‌ను ప్రభుత్వం ప్రకటించింది. అవి హైదరాబాద్-బెంగళూరు (618 కి.మీ.), నాగ్‌పూర్- వారణాసి (855 కి.మి), పాట్నా-గువహతి (850 కి.మి), అమృత్‌సర్- పఠాన్‌కోట్- జమ్ము (190 కి.మీ.) ఉన్నాయి. ఇవన్నీ పూర్తయితే ప్రపంచలోనే అతిపెద్ద హైస్పీడ్ రైల్వే నెట్‌వర్క్ ఇండియాలో ఏర్పాటవుతుంది. ★

బల్లెం విసురుడులో బాహుబలి, భారత సూపర్ అథ్లెట్ నీరజ్ చోప్రా మరో అరుదైన ఘనత సాధించాడు. జావలిన్ త్రోలో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌ను సైతం కైవసం చేసుకొన్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్‌లో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా 25 సంవత్సరాల వయసుకే ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌ను కైవసం చేసుకొన్నాడు. ఇప్పటి వరకూ బహమాస్‌కు చెందిన ప్రపంచ చాంపియన్ యాండర్సన్ పీటర్స్ పేరుతో ఉన్న టాప్ ర్యాంక్‌ను అధిగమించాడు. పీటర్స్ 1433 పాయింట్లతో రెండవ, చెక్ అథ్లెట్, ఒలింపిక్స్ రజత విజేత జాకబ్ వాడ్లెచ్ 1416 పాయింట్లతో మూడవ ర్యాంకుల్లో నిలిచారు.

ప్రపంచ ర్యాంకింగ్స్ శిఖరాగ్రాన నీరజ్ చోప్రా!

అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్ ప్రకారం నీరజ్ మొత్తం 1455 పాయింట్లతో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ సాధించాడు. ఇప్పటి వరకూ బహమాస్‌కు చెందిన ప్రపంచ చాంపియన్ యాండర్సన్ పీటర్స్ పేరుతో ఉన్న టాప్ ర్యాంక్‌ను (1433) అధిగమించాడు.

10 మాసాలలో టాప్ ర్యాంక్...

గతేడాది ఆగస్టు 30 నాటికి ప్రపంచ రెండో ర్యాంక్‌కు చేరుకొన్న నీరజ్ కేవలం 10 మాసాల వ్యవధిలోనే టాప్ ర్యాంక్‌ను అందుకోగలిగాడు. జ్యూరిచ్ వేదికగా గతేడాది జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్లో బంగారు పతకం సాధించడం ద్వారా విలువైన ర్యాంకింగ్ పాయింట్లు తన ఖాతాలో వేసుకొన్నాడు. దోహా వేదికగా జరిగిన 2023 సీజన్ డైమండ్ లీగ్ తొలి అంచె పోటీలో స్వర్ణపతకం సాధించడం ద్వారా నీరజ్ తన ప్రత్యర్థులపై భారీగా పాయింట్ల ఆధిక్యం సంపాదించగలిగాడు.

బల్లెం విసురుడులో 'బాహుబలి'...

ప్రపంచ అథ్లెటిక్స్ చరిత్రలో పురుషుల జావలిన్ త్రోలో రజత పతకం సాధించిన భారత తొలి క్రీడాకారునిగా, రెండో అథ్లెట్‌గా నీరజ్ రికార్డు సృష్టించాడు. 2003 ప్రపంచ ట్రాక్ అండ్ ఫీల్డ్ మీట్ మహిళల లాంగ్ జంప్ విభాగంలో అంజు బాబీ జార్జ్ కాంస్య పతకం సాధించిన 19 సంవత్సరాల విరామం తర్వాత నీరజ్ రజత పతకం సంపాదించాడు. టోక్యో ఒలింపిక్స్ లో కేవలం 87.58 మీటర్ల రికార్డుతోనే బంగారు పతకం అందుకొన్న నీరజ్, 2022 ప్రపంచ మీట్‌లో మాత్రం అంతకంటే మెరుగ్గా రాణించి 88.13 మీటర్ల రికార్డు నమోదు చేసినా రజత పతకం మాత్రమే దక్కింది.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

రికార్డులే రికార్డులు!

హర్యానాలోని పానిపట్ జిల్లా, ఖాంద్రా గ్రామంలో ఓ రైతు కుటుంబంలో జన్మించిన నీరజ్‌కు బాల్యం నుంచి క్రికెట్ అంటే మహాపిచ్చి. 11 ఏళ్ల వయసులో జావెలిన్ త్రో పట్ల ఆసక్తి పెంచుకొన్నాడు. పానిపట్ స్టేడియంలో జైవీర్ అనే అథ్లెట్.. జావెలిన్ ప్రాక్టీస్ చేయడాన్ని చూసిన నీరజ్‌కు జావెలిన్ పట్ల ఆసక్తి ఏర్పడింది. పంచ్‌కులలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ హాస్టల్‌లో ఉంటూ జావెలిన్‌లో శిక్షణ తీసుకున్నాడు. ప్రస్తుతం భారత సైనికదళాలలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీవో)గా విధులు నిర్వర్తిస్తున్నాడు. 2016లో జరిగిన ప్రపంచ జూనియర్ అథ్లెటిక్స్ అండర్ – 19 విభాగంలో విజేతగా నిలిచిన నీరజ్ ఆ తర్వాత ఆసియాక్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు అందుకొన్నాడు. ప్రపంచ సీనియర్ పోటీలలో సైతం పతకం సాధించడం ద్వారా ప్రపంచ అత్యుత్తమ జావలిన్ త్రో క్రీడాకారులలో ఒకడుగా నిలిచాడు. స్వతంత్ర భారత ఒలింపిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు తొలి బంగారు పతకం, ప్రపంచ పోటీలలో రజతం అందించిన మొనగాడిగా నీరజ్ చరిత్రలో నిలిచిపోతాడు. 1900 పారిస్ ఒలింపిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో నార్మన్ ప్రిట్ చార్డ్ భారత్‌కు రెండు రజత పతకాలు అందిస్తే, ఆ తర్వాత 100 సంవత్సరాలకు గానీ నీరజ్ రూపంలో భారత్ మరో అథ్లెట్ పతకం సాధించలేకపోయింది.

అంటాల్యా కేంద్రంగా సాధన...

నీరజ్ చోప్రా ప్రస్తుతం టర్కీలోని అంటాలియాను కేంద్రంగా చేసుకొని శిక్షణ కొనసాగిస్తున్నాడు. 90 మీటర్ల లక్ష్యంగా ప్రాక్టీసు కొనసాగిస్తున్నట్లు ప్రకటించాడు. 2021లో టోక్యో వేదికగా ముగిసిన ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకంతో సరికొత్త చరిత్రకు తెరతీసిన నీరజ్. అమెరికా వేదికగా గతేడాది ముగిసిన ప్రపంచ అథ్లెటిక్స్‌లో రజత పతకం, స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన డైమండ్ లీగ్ ప్రపంచ మీట్‌లో బంగారు పతకాలు సాధించడం ద్వారా భారత్ ఖ్యాతిని ఎవరెస్టు ఎత్తుకు చేర్చాడు. టోక్యో ఒలింపిక్స్‌లో 87.58 మీటర్ల రికార్డుతో బంగారు పతకం సాధించిన అతను, తనకు స్వర్ణపతకం అందించిన జావలిన్‌ను లాసానేలోని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం మ్యూజియానికి కానుకగా ఇచ్చాడు.

భారత్ రెండో అథ్లెట్ నీరజ్...

120 సంవత్సరాల ఒలింపిక్ చరిత్రకు దర్పణం పట్టే ఒలింపిక్ మ్యూజియంలో చోటు దక్కిన భారత రెండో అథ్లెట్ ఘనతను నీరజ్ చోప్రా సొంతం చేసుకొన్నాడు. అక్కడ చోటు సంపాదించిన తొలి భారత అథ్లెట్ అభినవ్ కాగా, రెండో అథ్లెట్‌గా నీరజ్ చోప్రా నిలిచాడు. 12 దశాబ్దాలుగా జరుగుతున్న ఒలింపిక్స్‌లో వివిధ దేశాలకు చెందిన అథ్లెట్లు సాధించిన పతకాలు, ఉపయోగించిన క్రీడాపరికరాలు, దుస్తులు, ఒలింపిక్స్ నిర్వహణకు వాడిన పలురకాలు, వస్తువులను ఒలింపిక్ మ్యూజియంలో భద్రపరుస్తూ వస్తున్నారు.వచ్చేఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించడంద్వారా ప్రపంచ చాంపియన్‌గా నిలిచే లక్ష్యంతో నీరజ్ సాధన కొనసాగిస్తున్నాడు. ★

మనిషి ఉండేది భూగోళం మీద. ఉత్సుకత తోడైనప్పుడు తన చూపులన్నీ ఖగోళం పైన! అమృతపానం చేయాలనుకున్నా, దాన్ని మించిన అమరగానాన్ని ఆస్వాదించదలచినా అదొక జీవితాశ. ఇటువంటి వాటికి జత చేరిందే అంతరిక్ష యానం. గ్రహాలు, నక్షత్రాల నడుమ విస్తరించిన ఆకాశమన్నమాట. అంబరమే అనంతం. గగనమైనా, చుక్కల తెరువైనా అదే. తారాపథంలో దూసుకెళ్లడమనీ అభివర్ణిస్తుంటాం. వేరొక మాటలో రోదసీ పయనం. రోదసి అనగానే మనలో చాలా మందికి గుర్తొచ్చే పేరు రష్యన్ వ్యోమగామిని వాలెంటీనా టెరిష్కోవా! ఆరు దశాబ్దాల కిందట జూన్ 16వ తేదీన ప్రయోగించిన భువన నౌకకు సారథి. సోవియట్ తరపున తొలి వనితగా అంతరిక్షాన ప్రవేశం. అక్కడ గంటల తరబడి గడిపి, భావానుభవాల సంపదను సంపాదించిన ఆమెను తలచుకోవడం ఇప్పుడు ఎంతైనా సందర్భోచితం. జగాన్ని దాటి, గగనాన్ని మీటిన ఆ పరమాద్భుత రీతిని స్ఫూర్తిగా స్వీకరించడం శాస్త్రవిజ్ఞాన ఆరాధకులకు మహదానందకరం.

చుక్కల దోవలో లలనామణి వాలెంటీనా

ఒక చిన్నపాటి ఊళ్లో పుట్టిన టెరిష్కోవాది తల్లి దండ్రులు కష్టజీవులు. రోజంతా శారీరకంగా శ్రమిస్తేనే కడుపునిండేది. వాహన చోదకుడిగా పనిచేసే నాన్న నుంచే ఆమె ప్రభావితులయ్యారు. ఎలా కలిగిందో ఏమోకానీ, ఆకాశ ప్రయాణమంటే తనకు ఎనలేని అనురక్తి. 'ఆకాశమా నువ్వక్కడ! అవనిపైన నేనిక్కడ' అని ఆనాడే అనుకున్నారేమో మరి! అంతటితో ఆగకుండా 'ఏ రెక్కలతో ఎగిసి వచ్చినా, నిలవగలనా నీ పక్కన' అని కూడా కవి గళాన్ని సొంతం చేసుకున్నారేమో. ఎన్ని ఆశలు లోపలున్నా, అవి నెరవేరేదారులూ కనిపించాలి కదా! ఆ అన్ని ప్రయత్నాల్లో భాగంగానే ఒక ఏరో క్లబ్‌లో శిక్షణ పొందారు. స్కైడైవింగ్ అనేది విద్య, కళ, శాస్త్రం, సాహసం. సాంకేతిక అంశాలు తెలియగానే సరిపోదు...వాటిని ఎప్పటికప్పుడు ఆచరణకు తేవాలి. కళాత్మకత ఉండగానే అంతా పూర్తయి నట్లు కాదు...దాన్ని తనదైన పరిజ్ఞానంతో మేళవించాలి. సాహసోపేతంగా మలుచుకుంటూనే, ఎక్కడికక్కడ సవాళ్లను ఎదుర్కొనే ప్రవృత్తిని అలవరచుకోవాలి. వీటన్నింటినీ తాను సాధించగలిగారు. అదీ ఒక పరిశ్రమ లో కార్మికురాలిగా పనిచేస్తూ!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

దీక్షాదక్షతల కల నేత

తొలిసారిగా నింగిలోకి చేసినప్పుడు ఆమె వయస్సు కేవలం ఇరవై రెండేళ్లు! పారాచ్యూట్ సాయంతో... అంటే గాలిగొడుగు వంటిది (సైనిక దళాల్లోనైతే, అందుకు ప్రత్యేకించి సుశిక్షిత దళాలే ఉంటాయి.) అలా ధైర్య సంపన్నతతో సముపార్జించిన అపార నైపుణ్యం టెరిష్కోవాను కాలక్ర మంగా వనితా వ్యోమగామిగా తీర్చిది ద్దింది. యూరిగగారిన్ మనందరికీ చిరపరిచిత పేరు. సోవియట్లు హీరోగా పరిగణించే ధీరవ్యోమగామి. ఎప్పుడో 1960 ప్రాంతాల్లోనే, అంతరిక్షాన ప్రయాణించిన చరిత్ర సృష్టికర్త. భూమి చుట్టూ ఉండిన కక్ష్యలో పరిభ్రమణ సాగించిన రికార్డు బ్రేకర్. అలాగే రాకెట్ ఇంజనీర్ ఒకరు వ్యూహ ప్రణాళిక చేస్తూ, ఈసారి మహత్తర యాత్రకు మహిళను ఎంచుకుంటే బాగుంటుందని ప్రతిపాదించారు. వర్యవసానంగానే తెరెష్కోవా ఎంపిక! ఆ ప్రక్రియ 1962లో అయింది. అదే దేశం నుంచి వందలాది అభ్యర్థనలు ఔత్సాహికుల నుంచి అందినా అవకాశం, విజయం ఆమెను మాత్రమే వరించాయి. సంవత్సరాల పర్యంతం డైవింగ్ అనుభవం, శారీరక దృఢత్వం అందుకు మూల కారణాల య్యాయి. మొదట్లో బృంద సభ్యురాలిగా కఠోరదీక్ష, అటు తర్వాత కఠినాతి కఠిన పరీక్షల్లో కృతార్థత. వ్యోమరథం పేరు ఓస్టాక్-6. నడిపించే పైలట్ టెరిష్కోవానే! అప్పటికి ఆమెకు 26 ఏళ్లు. యానంలో వెంట సహ బృందముంది.

అవధిలేని సదానుభూతి

అనుకున్న రోజు రానే వచ్చింది. అందరూ స్పేస్ సూట్లతో సంసిద్ధుల య్యారు. ముందస్తు జాగ్రత్తలన్నీ సరిచూసుకుని వ్యోమ నౌకలోకి ప్రవేశించారు. ఆ వెంటనే కొనసాగుతూ వచ్చేసింది కౌంట్‌డౌన్ ప్రక్రియ. చరిత్రాత్మక సందర్భం అది. పడతి అంతరిక్షానికి చేరి పరిశీలనలు జరిపిన మహాద్భుత ఘట్టం. అదే నౌకలో టెరిష్కోవా సాంకేతిక నామం 'చైకా'. అందరూ అనుకున్నట్లు, అందరి ఆశలూ ఫలించేట్లు, ప్రత్యేకించి వనితాలోకం సగర్వరీతిన నిలిచేటట్లు యాత్రోత్సవం జయప్రదమైంది (అందుకే చైకా పేరును ఒక ఉల్కకు నామకరణం చేశారు

సోవియట్లు). అంతరిక్షంలో ఆమె అనుభవాలైతే అనంతం. భూకక్ష్యలో దాదాపు యాభై పర్యాయాలు పరిభ్రమణం.

తనవైన అనుభూతులకు అక్షరరూప మిచ్చారామె. అటు తర్వాత పుస్తక రూపంగానూ తెచ్చారు. చిత్రీకరణ జరిపిన వాటితో తదుపరి శాస్త్రీయ పరిశోధనలకు దోహదకారి అయ్యారు. నభోవీధి ప్రయాణంతో తన జీవితచక్రమే పరి పూర్ణంగా మారింది. శాస్త్ర సాంకేతిక విలువలు పరివ్యాప్తి కోసం ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ప్రవేశం. అక్కడే ఇంజనీరింగ్ పట్టభద్రత. డాక్టరేట్ స్వీకరణ. విజయాల పరంపరతో అధికారిక పదవులెన్నో ఆమె ముందు నిలిచాయి. అనేక సంవత్సరాల పాటు సుప్రీం సోవియట్, పైసిడీయం కీలక ప్రతినిధిగా బాధ్యతలు వహించారు. విమానదళం విధుల నిర్వహణలో సైతం కృతకృత్యులయ్యారు.

నేతృత్వం, పురస్కృతుల జోరు

ఇంకా ఎన్నెన్నో ఘనతలు. విదేశాంగ విభాగానికి ప్రాతినిధ్యం వహించారు. విశ్వశాంతి మండలి సభ్యత్వం పొందారు. వీటన్నింటికీ మించి, ఒక సంవత్సరం సోవియట్ వనితా ప్రతినిధిగా అంతర్జాతీయ మహిళా వత్సరానికి పేరెన్నిక తెచ్చారు. ఇదంతా దరిదాపు అర్ధశతాబ్ది నాటి మాట. శాంతి, సామరస్యం, సోదరభావం, సమన్వయం గురించి కీలక సదస్సుల నిర్వాహకులయ్యారు టెరిష్కోవా. ప్రపంచ వ్యాప్త అజెండాకు రూపకర్తగా భాసించారు. విశ్వవ్యాప్త స్థాయిలోని జనస్వామ్య సమాఖ్యకు నాయకురాలిగా కర్తవ్యాలు నిర్వర్తించారు. మైత్రీ సంఘాల అధ్యక్షురాలిగానూ వ్యవహరించారు. ఎప్పుడూ మొదలూ తుదీ నడుమ కాలం కదలాడుతుంటుంది. ఆ గమనాన్ని గమనిస్తూ ముందుకు అడుగులు వేయడమే మనిషి విధి. ఇంతటి జీవిత సత్యాన్ని ఆకళింపు చేసుకున్న ఆమె అత్యున్నత పురస్కార స్వీకర్తలయ్యారు. హీరో (యిన్) ఆఫ్ ది సోవియట్ యూనియన్. శాంతి పురోగమనాల పరంగా ఐక్యరాజ్యసమితి నుంచి సువర్ణ పతకాన్ని అందుకుని ఆనందించారు.

జన జీవన కథానాయకురాలు

సోవియట్‌కు అనుబంధంగా చెకోస్లోవేకియా, మంగోలియా, వియత్నాం, తదితర దేశాలూ టెరిష్కోవాను నిజజీవిత కథా నాయికగా సత్కరించి బిరుదు ప్రదానాలు చేశాయి. మాతృ దేశంలోని సేవా విభాగానికి ఏకైక జనరల్ స్థాయి అధికారిణీ ఆమే! కాలం, ధైర్యం, ప్రకృతిని మించిన శక్తులు మరెక్కడా ఉండవు. సామర్థ్య ఉత్సాహ ఉత్తేజాలకు అవే నిలువుటద్దాలు. ఏడు పదుల ప్రాయంలోని తనకు రష్యన్ ప్రధాని నుంచి అప్పట్లో ప్రత్యేక ఆహ్వానం అందింది. 'మీ తదనంతర విస్తార లక్ష్యం ఏమిటి?' అనే ప్రశ్నకు సుదీర్ఘ సమాధానాన్నే ఇచ్చారా లలన. వాటి అంతర్గత సారాంశాన్ని మన పద్యరూపాన

ఆవిష్కరిస్తే –

వేవేగము సాగిపోతి, విను వీధులకెగిరిపోతి
నాగరక పథమ్మునియని అడుగిడితి!
గమ్యంత్రలి గురుతింపగ కనుగొంటిని
నలుదిక్కులు.
గగనాంగణమొక్క మహత్ కాంతికలితమై
వెలిగెను
అవనీస్థలి నవవైతన్యాంకితమై విలసిల్లెను!

ఆర్డర్ ఆఫ్ ఆనర్, ఫ్రెండ్‌షిప్; గోల్డ్‌స్టార్; వీటికి దీటుగా కజకిస్థాన్, ఆర్మేనియా, బెలారస్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఇటలీల నుంచి సగౌరవ పౌరసత్వ ప్రదానాల వంటివెన్నో టెరిష్కోవా ఖ్యాతి మకుటంలో వజ్రాభరణాలుగా ఒదిగాయి. చుక్కల దోవలో బహు చక్కగా సాగిపోవాలనుకునే రోదసీ యాత్రికులెందరికో మార్గదర్శిని ఆమె. తారామణి దీపం. ★

భారతీయతలో శాస్త్ర దృష్టిని దర్శించారు

ఆర్ఎస్ఎస్ సీనియర్ ప్రచారక్, విజ్ఞాన భారతి అఖిల భారతీయ ఆర్గనైజింగ్ (సంఘటనా) కార్యదర్శి శ్రీ జయంత్ సహస్ర బుద్ధే జూన్ 2వ తేదీన దేహాన్ని విడిచారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కారు ప్రమాదంలో గాయపడిన ఆయన ఏడు నెలలు కోమా స్థితిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

జయంత్ సహస్రబుద్ధే విజ్ఞాన భారతిని దేశంలోని అన్ని ప్రాంతాలకు పరిచయం చేశారు. విద్యార్థి విజ్ఞాన మథన్ (వీవీఎం), ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐఐఎస్ఎఫ్) భారతీయ విజ్ఞాన సదస్సు లాంటి కార్యక్రమాలను రూపొందించారు. ముంబాయి యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్‌లో పట్టభద్రులైన ఆయన ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా జీవితాన్ని సమర్పించారు. మొదట మహారాష్ట్రలో ప్రచారక్‌గా ప్రారంభించి, కొంకణ్ ప్రాంత ప్రచారక్‌గా పనిచేశారు. విజ్ఞాన భారతి అఖిల భారతీయ సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలను సమర్థంగా నిర్వహించారు.

భారతీయ మూలాలతో సైన్స్‌ను చూసే ఆలోచన పద్ధతిని ఆవిష్కరించారు.

అంతరిక్ష అవగాహనను పెంచుకుని, వ్యర్థాల నివారణ, ఓజోన్ సంరక్షణ అనే అంశాలపై సదస్సులు నిర్వహించారు. అన్ని వయసుల వారితోను

కలసి పోయే మనస్తత్వం గల ఆయన, అన్ని రకాల స్థాయిలలో శాస్త్రవేత్తలను కలిసే ఆలోచనతో విజ్ఞాన భారతిని ముందుకు తీసుకువెళ్లారు. ఆజాది కా అమృత్ మహోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా గల అన్ని సైన్స్ లేబరేటరీల డైరెక్టర్లతో హైదరాబాద్‌లోని ఐఐసీటీలో రెండు రోజుల పాటు సదస్సులు నిర్వహించటంలో ప్రముఖపాత్ర పోషించారు. స్వాతంత్ర్య సమరంలో శాస్త్రవేత్తలు నిర్వహించిన భూమికను, బ్రిటీష్ వారు భారతీయ ప్రతిభను వక్రీకరించిన తీరును, సైన్స్‌ను తమ దోపిడీ విధానాలకు వాడుకున్న విధానం తదితర అంశాలను ప్రస్తావిస్తూ అవగాహన కల్పించడం అందరినీ అబ్బురపరిచింది.

భారతీయ కల్పనతో సైన్స్ పాలసీ రావాలంటూ, భారతీయ భాషలలో వైజ్ఞానిక ప్రామాణికతకు విశేష కృషి చేసిన జయంత్ సహస్ర బుద్ధే చిరస్మరణీయులు. వారికి సద్గతి కలగాలని కోరుతూ విజ్ఞాన తెలంగాణ సంస్థ, 'జాగృతి' నివాళులు అర్పిస్తున్నాయి. ★

బాల జాగృతి

తెలుసుకుందాం

పరశురామేశ్వర ఆలయం

ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో గల విశిష్ట ఆలయం. ఆలయంలో ప్రధాన దైవం శివుడు. ఒడిశాలోని ప్రాచీన ఆలయాల్లో ఒకటి. ప్రతి సంవత్సరం జూన్, జూలై నెలలలో పరాశురామాష్టమి అనే ప్రధాన పండుగను ఈ దేవాలయంలో ప్రత్యేకంగా జరుపుతుంటారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. ఈ దేవాలయంలో సప్తమాతృకలైన చాముండ, వరాహి, ఇంద్రాణి, వైష్ణవి, కౌమారి, శివాని, బ్రహ్మి చిత్రాలు దర్శనమిస్తాయి.

కథ | పూడ్చి పెట్టిన బంగారం



విశ్వంభరుడు అనే వ్యక్తి ఎంతో కష్టించి లక్ష వరహాలు సంపాదించాడు. ఆ తరువాత అతను వ్యాపార నిమిత్తం దూరప్రాంతానికి వెళుతూ తన వద్ద ఉన్న మొత్తం ధనాన్ని ఒకచోట పూడ్చి పెట్టి వెళ్లాడు.

దూరప్రాంతానికి వెళ్లిన విశ్వంభరుడు వ్యాపార పనులు పూర్తి చేసుకుని, తీర్థయాత్రలు చేయసాగాడు. ఒకమారు అతను గాలివానల వల్ల, వరదల వల్ల నీళ్లలో కొట్టుకొని గుర్తు తెలియని ప్రాంతానికి వెళ్లిపోయారు. ఎక్కడెక్కడో తిరిగిన విశ్వంభరుడు ఎంతోకాలం తరువాత స్వస్థలానికి తిరిగొచ్చాడు. అయితే తన ధనం పూడ్చి పెట్టిన ప్రదేశం ఎంతకీ గుర్తురాలేదు. ఊరు చాలా మారిపోయింది. గుర్తుపట్టడానికి వీలు కావడం లేదు. దాంతో విశ్వంభరుడు ఒక మునీశ్వరుడి వద్దకు వెళ్లి తన సమస్యనంతటినీ వివరించి 'అయ్యా! తమ తపస్సు శక్తితో నా ధనం ఎక్కడున్నదో చెప్పండి' అని అడిగాడు. మునీశ్వరుడు కొంత తడవు ఆలోచించి కళ్లు మూసుకుని కొంచెం సేపటి తరువాత కళ్లు తెరిచి 'ఇక్కడికి దక్షిణ దిక్కుగా పంటలు ఏమీ లేని చవిటి నేల ఉన్నది. అందులో నీవు పూడ్చి పెట్టిన ధనం

పద్యం

కూరిమిగల దినములలో
నేరములెన్నడును గలుగనేరవు మరి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండ నిక్కము సుమతీ!

భావం : ఓ సుమతీ! స్నేహము బాగుగా ఉన్న రోజులలో ఆ స్నేహితులకు ఒకరు చేసిన పనులలో మరొకరికి తప్పులు కనిపించవు. అదే స్నేహితులకు విరోధము వచ్చినపుడు ఒకరి చేష్టలు మరొకరికి దోషములుగా కనిపించును అని భావం.

శ్లోకం

కాకః కాకః పికః పికః

కాకః కృష్ణః పికః కృష్ణః,
కోభేదోస్తి ద్వయో తయోః
వసంత సమయే ప్రాప్తే,
కాకః కాకః పికః పికః

భావం : కోకిల, కాకి నలుపు రంగుతో ఒకేలా కనిపిస్తాయి. కానీ వసంత రుతువు వచ్చిన తరువాత కోకిల కోకిలే, కాకి కాకే అనే తేడా తెలుస్తుంది.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

ప్రాజెక్ట్	ప్రదేశం
స్వర్ణ	నల్గొండ
రాలివాగు	సిద్ధిపేట
మత్తడివాగు	నిర్మల్
శనిగరం	ఆదిలాబాద్
డిండి	మంచిర్యాల

ఖ్ంఖ్ఖ్ల- ఖ్ంఖ్ల
ఖ్ఖ్ఖ్ల-ఖ్ఖ్ఖ్ల; ఖ్ఖ్ఖ్ల ఱ-ఖ్ఖ్ఖ్ల;
ఖ్ఖ్ఖ్ల-ఖ్ఖ్ఖ్ల;ఖ్ఖ్ఖ్ల-ఖ్ఖ్ఖ్ల;
: ఱఖ్ఖ్ఖ్ల

భారత స్వాతంత్ర్య సమరయోధులు

చునీలాల్ వైద్య

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. సెప్టెంబర్ 2, 1917న గుజరాత్‌లో జన్మించారు. గాంధేయ మార్గంలో పయనించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చి ప్రజల్లో చైతన్యం నింపారు. వినోబాభావే చేపట్టిన భూదాన్ ఉద్యమంలోనూ పాల్గొన్నారు. డిసెంబర్ 19, 2014న మరణించారు.

ఉంది. వెళ్లి తీసుకో' అని చెప్పాడు.

విశ్వంభరుడు ఎంతో సంతోషంతో వెళ్లి ఆ చవిటి నేల మొత్తం తవ్వసాగాడు. ఎంత తవ్వినా ఎక్కడా తాను పూడ్చిపెట్టిన ధనం దొరకలేదు. మళ్లీ అతను మునీశ్వరుడి వద్దకు వచ్చి ధనం దొరకలేదని చెప్పగా నువ్వు కష్టపడి తవ్విన నేలలో పంటలు వేసి పండించమన్నాడు మునీశ్వరుడు.

విశ్వంభరుడు అక్కడంతా పంటలు పండించడం ప్రారంభించాడు. అతని కృషితో పంటలు బాగా పండి అవి అమ్మడంతో బోలెడు డబ్బు వచ్చింది. కానీ అతను మళ్లీ మునీశ్వరుడి దగ్గరకు వచ్చి తాను దాచిపెట్టిన ధనం దొరకలేదని చెప్పగా, మునీశ్వరుడు 'నాయనా! నువ్వు పూడ్చిపెట్టిన ధనం ఎప్పుడో దొంగల పాలైపోయింది. కానీ ఇప్పుడు నువ్వు పంటలు వేయడంవల్ల దండిగా ధనం సంపాదించావు. కాబట్టి అదే నువ్వు పూడ్చి పెట్టిన ధనం అనుకో' అన్నాడు. విశ్వంభరుడికి అసలు విషయం బోధపడింది. ★

జనరల్ నాలెడ్జ్

1. ఐపీఎల్ 16వ సీజన్ విజేతగా ఏ జట్టు నిలిచింది?
2. తుర్కియే అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
3. శాతవాహనులు దేన్ని రాజధానిగా చేసుకుని పాలించారు?

(పూజ రాపోలు) ఇమంత్రిక్ 3. క్లుప్తోల్ 2. స్తుంక్ క్లుప్తు స్తైక్ 1. : ణుఎఅఅస్తు

మెదడుకు మేత

ఇనుపమొద్దోడు కానీ ఇంటికి గట్టోడు?

స్థిణంస్థిఖ : ణుఎజ

మంచిమాట

కత్తిచేసే గాయం కన్నా మాట చేసే గాయం లోతు ఎక్కువ!

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొన్ని కార్యక్రమాలు శ్రమలేకుండానే పూర్తి చేస్తారు. ఆందరి ఆప్యాయత, అనురాగాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి కాస్త పుంజుకుంటుంది. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలవైపు సాగుతారు. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలు ఫలిస్తాయి. ఉద్యోగులకు పూర్వవైభవం. పారిశ్రామిక వేత్తలు, రచయితలకు ఊరటనిచ్చే సమాచారం రావచ్చు. 14,15 తేదీల్లో ఆస్తి వివాదాలు. ఆరోగ్యసమస్యలు. దేవీస్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి ఆశించిన రీతిలో కొనసాగుతుంది. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఇంటి నిర్మాణయ త్నాలు ముమ్మరం చేస్తారు. ఉద్యోగులకు అనూహ్యమైన విధంగా బాధ్యతలు తగ్గుతాయి. రాజకీయ వేత్తలు, వ్యవసాయదారులకు ఆశ్చర్యకరమైన ఫలితాలు ఉంటాయి. 17,18 తేదీల్లో స్వల్ప అనారోగ్యం, స్నేహితులతో విభేదాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

నూతన ఉద్యోగాలు దక్కుతాయి. ప్రముఖుల పరిచయాలు ఏర్పడతాయి. అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేయడంలో బంధువుల సాయం పొందుతారు. ఆర్థిక వ్యవహారాలు గతం కంటే మెరుగుపడి అవసరాలు తీరతాయి. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి. కళాకారులు, వైద్యుల ఆశలు నెరవేరతాయి. 16,17 తేదీల్లో ఆప్తుల నుంచి ఒత్తిడులు. అనుకోని ధనవ్యయం. ఆంజనేయ దండకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

అనుకున్న విధంగా ఆర్థిక వ్యవహారాలు కొనసాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థుల యత్నాలలో అనుకూలత ఉంటుంది. వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు క్లిష్ట సమస్యలు తీరతాయి. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులకు ఊహించనిరీతిలో ప్రగతి కనిపిస్తుంది. 12,13 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. బంధువులతో విభేదాలు. శివపంచాక్షరి పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

పొరపాట్లు సరిదిద్దుకుని కొన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తారు. కొన్ని విషయాలలో మీకు మీరే సాటిగా నిరూపించుకుంటారు. ఆర్థిక పరిస్థితి క్రమేపీ అనుకూలించి ఉత్సాహంగా గడుపుతారు. దైవకార్యాలలో పాల్గొంటారు. వ్యాపారులు లావాదేవీలు సాఫీగా నడిపిస్తారు. ఉద్యోగులు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తారు. 14,15 తేదీల్లో ధనవ్యయం. మానసిక అశాంతి. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

అనుకున్న కార్యక్రమాలు క్రమేపీ పుంజుకుంటాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తినిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. ఎంతటి వ్యక్తినైనా మాటలతో ఆకట్టుకుంటారు. వ్యతిరేకులను కూడా ఆకట్టుకుంటారు. రాజకీయ వేత్తలు, వైద్యులకు నూతనోత్సాహం. 15,16 తేదీల్లో బంధువులతో విరోధాలు. అనారోగ్య సూచనలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొత్త కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటుంది. వ్యాపారులు క్రమేపీ తగినంత లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు గందర గోళ పరిస్థితులు తొలగుతాయి. కళాకారులు, రచయితలకు మరింత అనుకూల స్థితి. 17,18 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. కుటుంబసభ్యులతో విభేదాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కొన్ని ఇబ్బందుల నుంచి గట్టెక్కి ఊరట చెందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండి రుణ బాధలు తొలగుతాయి. చిన్ననాటి స్నేహితుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. పొరపాట్లు సరిదిద్దుకుని కొత్తగా నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులు కొత్త భాగస్వాములను చేర్చుకుంటారు. 13,14 తేదీల్లో బంధువులతో తగాదాలు. శ్రమ పెరుగుతుంది. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.



ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

పలుకుబడి కలిగిన వారు పరిచయమై సహకరిస్తారు. ఇంతకాలం పడిన శ్రమ కొలిక్కి వస్తుంది. గృహ, వాహనయోగాలు కలుగు తాయి. మీ ఆలోచనలకు మరింత పదునుపెడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారు లకు ఆశించిన స్థాయిలో లాభాలు దక్కుతాయి. రాజకీయ వేత్తలు, 12,13 తేదీల్లో బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. ఆదిత్య హృదయం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థిక విషయాలలో మరింత పురోగతి సాధిస్తారు. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు వీడతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు దక్కుతాయి. కళాకారులు, వ్యవసాయదారులకు విశేషంగా కలసివ స్తుంది. 15,16 తేదీల్లో ఆరోగ్య సమస్యలు, కుటుంబంలో కలహాలు. ఖర్చులు పెరుగుతాయి. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఏ కార్యక్రమం చేపట్టినా మందకొడిగా సాగుతుంది. బంధువులు, మిత్రుల నుంచి కొన్ని వివాదాలు. నిరుద్యోగులు కొన్ని అవకాశాలు చేజార్చుకుంటారు. వ్యాపారులను లావాదేవీలు నిరాశ పరుస్తాయి. ఉద్యోగులకు సామాన్యస్థితి. క్రీడారులు అవకాశాలు చేజార్చుకుంటారు. 14,15 తేదీల్లో శుభవార్తా శ్రవణం. స్వల్ప ధనలబ్ధి. కనకధారాస్తోత్రం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

క్రమేపీ పరిస్థితులు అనుకూలించి ఉత్సాహంగా గడుపుతారు. ఆప్తుల సలహాలు స్వీకరించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఆస్తి వివాదాల పరిష్కారంలో చొరవ తీసుకుంటారు. ఆలయాలు సందర్శిస్తారు. ఉద్యోగులకు ఊహించని మార్పులు ఉంటాయి. పారిశ్రామికవేత్తలు, రచయితలకు ప్రోత్సాహం పెరుగుతుంది. 17,18 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. దూరప్రయాణాలు. శ్రీరామస్తోత్రం పఠించండి. ★

పదరసం-419

ఆధారాలు

అడ్డం

1.విశ్వనాథ వారి ప్రసిద్ధ నవల (6)
3. హనుమ తండ్రి (3)
5. పులిని చేసి నక్క పెట్టుకుందట (2)
6. కలత చెల్లాచెదరు (3)
9.నందికి బహువచనం (3)
11. సుగ్రీవ అగ్రజుడు (2)
12. యాదాద్రికి పూర్వ నామం (4)
14. కథకు వికృతి (2)
15. నిరంతరం, ఎల్లప్పుడు (3)
18. లోకం, ప్రజలు (3)
20. కావేరి తీరంలో వైష్ణవ క్షేత్రం (3)
23. తోక, కత్తి (2)
24. వ్యవహారభాషా పితామహుడు (3)
26. పనాజీ రాజధాని గల రాష్ట్రం (2)
28. చిరునామా, సొగసు (3)
30. ఆంధ్రా ఊటీ (3)
31. అలనాటి రచయిత్రి, తీగ (2)

నిలువు

1. రాజరాజేశ్వరుడు కొలువైన క్షేత్రం (5)
2. పఠించేవాడు (3)
3. జెండా, పతాకం (3)
4. శత్రువులు (3)
7. ఈ యుగం (2)
8. దుర్యోధనుడు ఈ యుద్ధంలో మేటిట (2)
10.కూతురు (3)
12. ఇబ్బంది, కష్టం (3)
13. గిరి పుత్రిక (3)
15. భార్య, పార్వతి (2)
16. బియ్యమే (3)
17. ఏడు రోజులు (2)
19. శివుడు గొంతులో నిలుపుకున్నది (3)
20. నాగావళి ఒడ్డున గల నగరం (4)
21.దీని పాలు గరిటడైనా చాలట (4)
22. సెలయేరు, వదరు (2)
23. ఈ గోపాలకృష్ణయ్య గాంధేయవాది (4)
25. వీడు కాదు..కింద నుంచి (2)
27. కారాగారం, నిర్బంధం (2)
29. వారాంతపు అంగడి (2)



పదరసం - 419

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

సమాధానాలను పైగదులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జూన్ 26 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 415 సమాధానాలు



విజేతలు: కె.వి.రమణమూర్తి, డా.ప్రణతి, అక్షింతల శారద, వారణాసి సరస్వతి, గొప్పు నాగమణి, డా.బి. ధన్వంతరి, వనమాల రామలింగాచారి, రుద్రభట్ల సుగుణ రాజారాం, సిహెచ్.నాగేందర్‌రెడ్డి, చిలుకూరు మురళి, కె.సత్య నారాయణ, కె.వి.ఎస్.ఎన్.మూర్తి, నాయని రాములు, బి.రామచంద్రమూర్తి, గండ్రికోట శాంతి లక్ష్మి, టి.శ్రీలక్ష్మి నాగజ్యోతి, పి.శాంతకుమారి, కె.సాయికిరణ్, దావులూరు శివరామయ్య, వనమాల ప్రశాంత్, చింతపల్లి పార్వతి, యస్.లక్ష్మిదేవి, మత్స్యరాజ విజయలక్ష్మి, శక్తిబాల శ్రీవత్స, కె.వి.ఎస్.ఎన్.గణేశ్‌కుమార్, వి.పద్మరంగనాథ్.

ఈ వారం విజేత : బుగ్గరాజశేఖర్

చిత్రసీమలో వారసులకు ఉండే ఇబ్బందులు మరెవరికీ ఉండవు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ప్రేక్షకుల ముందుకు వచ్చే వారిపై సహజంగా ఎలాంటి అంచనాలు ఉండవు. కానీ వారసుల విషయంలో ఇది వర్తించదు. వాళ్ల తండ్రులకున్న ఇమేజ్ వల్ల వీరిపై భారీ అంచనాలు ఉంటాయి. కొత్తవారితో పోల్చితే వారసులు ప్రేక్షకుల ముందుకు రావడం కొంత సులువు. కానీ వారు నిలదొక్కుకోవడానికి మాత్రం స్వయం ప్రతిభే కారణమౌతుంది. ప్రతిభ, పట్టుదల, లేని వారసులు ఒకటి రెండు సినిమాలతోనే కనుమరుగై పోవడం చూస్తూనే ఉన్నాం. జూన్ మొదటి వారంలో వచ్చిన ఇద్దరు సినీవారసుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాదనిపిస్తోంది.

హింసే ప్రధానంగా 'అహింస'

మూవీ మొఘల్ డి. రామానాయుడుకు తన పెద్దకొడుకు సురేశ్‌బాబు తనయుడు అభిరామ్‌ను హీరోగా చేయాలనే కోరిక ఉండేది. అలానే మరో ఇద్దరు మనవళ్లు నాగచైతన్య, రానా సహా అభిరామ్‌తో స్వీయ దర్శకత్వంలో సినిమా నిర్మించాలనుకునే వారు. కానీ అనారోగ్యంతో ఆ కోరిక తీరకుం డానే కన్నుమూశారు. అభిరామ్‌ను హీరో చేయాలనే ఆలోచన సురేశ్‌కు ఉన్నా సాహసించ లేదు. మొత్తానికి తన స్నేహితుడు 'జెమిని' కిరణ్ 'అహింస' మూవీతో తేజ దర్శకత్వంలో అభిరామ్‌ను హీరోగా పరిచయం చేశారు. పెద్ద కుమారుడు రానాను కూడా సురేశ్ బాబు తెరకు పరిచయం చేయలేదు. రానా మొదటి సినిమాను శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఏవీయం సంస్థ నిర్మించింది.

అభిరామ్‌కు గల సినీ రంగ నేపథ్యంతో అతని తొలి చిత్రం భారీ స్థాయిలో విడుదల అవుతుందని అంతా అనుకున్నారు. కానీ దానికి పూర్తి భిన్నంగా జరిగింది. సినిమా పూర్తయ్యి నెలలు గడిచినా విడుదలకు నోచలేదు. దీనిని ఏదో రకంగా బయట పడేయడమే ధ్యేయంగా దర్శక నిర్మాతలు జూన్ 2న జనం ముందుకు తీసుకొచ్చేశారు. కానీ, పాత చింతకాయ పచ్చడిలాంటి చిత్రాలంటే ఈతరం ప్రేక్షకులు పెదవి విరిస్తారనేది 'అహింస' పరాజయంతో మరోసారి రుజువైంది. కుమారుడితో సొంతంగా సినిమా నిర్మించకుండా సురేశ్ బాబు తెలివైన నిర్ణయం తీసుకున్నాని ట్రేడ్ వర్గాలు చెబుతున్న మాట.

బెల్లంకొండ తనయుడికి ద్వితీయ విఘ్నం!

సీనియర్ నిర్మాత బెల్లంకొండ సురేశ్ పెద్ద కొడుకు శ్రీనివాస్ ఇప్పటికే హీరోగా పలు తెలుగు చిత్రాలలో నటించాడు. ఈ మధ్యే 'ఛత్రపతి' రీమేక్‌తో హిందీలోకి అడుగుపెట్టాడు. ఆ సినిమాకు అక్కడ ఎలాంటి స్పందన లభించలేదు. ఆ వెంటనే రెండో కొడుకు గణేశ్ నటించిన రెండో సినిమా 'నేను స్టూడెంట్ సర్' విడుదలైంది. విశేషం ఏమంటే, దీనిని బెల్లంకొండ సురేశ్ కాకుండా, ఆయన స్నేహితుడు, 'నాంది' నిర్మాత సతీశ్ వర్మ నిర్మించాడు. ఈ సినిమాతో రాకేశ్ ఉప్పలపాటి దర్శకుడిగా పరిచయం అయ్యాడు.

గత ఏడాది జనం ముందుకు వచ్చిన గణేశ్ తొలి చిత్రం 'స్వాతిముత్యం' సినిమా కథలో కాస్తంత కొత్తదనం ఉన్నా అడల్ట్ పాయింట్ కావడంతో సాధారణ ప్రేక్షకుడిని మెప్పించలేక పోయింది. అయితే అమాయకత్వంతో కూడిన పాత్రలో సాయిగణేశ్ బాగానే మార్కులు సంపాదించు కున్నాడు. రెండో సినిమాలోనూ అమాయకపు విద్యార్థి పాత్రనే పోషించాడు కాబట్టి ఇక్కడా మంచి మార్కులే స్కోర్ చేస్తాడని అనుకున్నారు. అయితే సినిమా అంతా ఒకే రకమైన ఎక్స్‌ప్రెషన్‌ను పెట్టేయడంతో ఆ పాత్ర తేలిపోయింది.

ఐఫోన్ మీద విపరీతమైన ప్రేమ ఉన్న సుబ్బు నానా కష్టాలు పడి దాన్ని కొనుక్కుంటాడు. కాలేజీలో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో అతని ఫోన్ పోలీసులను చేరుతుంది. అక్కడ అది మిస్ అవుతుంది. దాంతో తన ఫోన్ పోయిందటూ ఏకంగా పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసి కొత్త చిక్కుల్లో పడతాడు. ఆ ఫోన్‌ను తిరిగి పొందడానికి నమ్మ శక్యం కాని పనులన్నీ చేస్తాడు. ఈ క్రమంలోనే ఓ భారీ స్కామ్‌కు సంబంధించిన వివరాలు సుబ్బుకు తెలుస్తాయి. ఆ స్కామ్‌ను అతను ఆధారాలతో ఎలా బయటపెట్టాడనేదే ఈ సినిమా.

ఇందులో కాలేజీ స్టూడెంట్స్ యూనియన్‌లోని ఒక వర్గానికి 'జనసంఘ్' అనే పేరు పెట్టారు. ఆ రాజకీయ పార్టీ గురించి, దానిని సిద్ధాంతం గురించి దర్శకుడికి ఏమాత్రం అవగాహన లేదనేది ఆ వర్గంతో చేయించే పనులను బట్టి తెలుస్తుంది. ఓ భారీ స్కామ్‌లో ఆ వర్గం పాత్ర ఉందని దర్శకుడు చూపించాడు. ఇది రైట్ వింగ్‌కు చెందిన సంస్థ అని ప్రేక్షకులలో రిజిస్టర్ కావడానికే 'జనసంఘ్' అనే పేరును వాడుకున్నారు. అలానే ఈ స్కామ్‌లో పాల్గొనే మరో విద్యార్థి సంస్థకు పీపుల్స్ యూనియన్ అనే పేరు పెట్టాడు. దర్శకుడి ఉద్దేశం ప్రకారం అది లెఫ్ట్ వింగ్‌కు చెందింది. స్కామ్ చేసే విషయంలో రైట్, లెఫ్ట్ అనే తేడా ఉండదని, అందరూ ఒక్కటే అని దర్శకుడు క్లయిమాక్స్‌లో ఓ పాత్రతో చెప్పిస్తాడు. నిజానికి బ్యాంకుల్లోని అన్ క్లయిమ్డ్ మనీని స్వాహా చేయడానికి ఇలా రెండు విద్యార్థి సంఘాలను ఉదాహరణగా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ రైటిస్ట్ భావజాలం ఉన్న వారిని ఏదైనా స్కామ్‌లో చూపించాలని అనుకున్నా, జాతీయ వాద సంస్థ 'జనసంఘ్' పేరును దానికి ముడిపెట్టాల్సిన అవసరం లేదు. ఇలాంటి అంశాల విషయంలో సెన్సార్ సభ్యులు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తుంటారో అర్థం కాదు. దర్శకుడు రాకేశ్ తాను అనుకున్న పాయింట్‌ను స్పష్టంగా చెప్పలేక పోవడంతో సినిమా కథ కంచికి చేరినట్లయ్యింది.

ఈ సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన హిందీ నటి భాగ్యశ్రీ కుమార్తె అవంతిక దసానికీ ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. సముతిర కని, నాగమహేశ్, జెమిని సురేశ్, సూర్య వంటి వారు కీలక పాత్రలు పోషించినా, కథ, కథనాలు పేలవంగా ఉండటంతో వారి శ్రమకు గుర్తింపు దక్కలేదు. మహతి స్వర సాగర్ నేపథ్య సంగీతం ఫర్వాలేదనిపించినా, పాటలు ఏ రకంగానూ ఆకట్టుకోలేక పోయాయి. దాంతో 'అహింస'తో దగ్గుబాటి అభిరామ్, 'నేను స్టూడెంట్ సర్'తో బెల్లంకొండ గణేశ్ పరాజయాన్నే మూటగట్టుకున్నట్టు అయ్యింది. వీరిద్దరికీ నటులుగా కనుచూపు మేరలో ఎలాంటి భవిష్యత్తు కనిపించడం లేదు!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.300/-



వెల : ₹.200/-



వెల : ₹.200/-

వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.599/-



వెల : ₹.695/-



వెల :₹.799/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 34

ప్రగతి రథనాల వీణ

...పదేండ్లు నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023

అస్తిత్వం కోసం ఒక జాతి కన్నకల
అలుపెరుగని దశాబ్దాల పోరాటం
అవిశ్రాంత ఆకాంక్షలే ఆయుధం
ఫలితం స్వరాష్ట్ర సాకారం!

అభివృద్ధి కోసం నిరంతర ఆరాటం
సకల జనుల సంక్షేమ సమాహారం
వ్యవసాయ వేదం.. కష్ట జీవుల స్వేదం
ఫలితం తెలంగాణ పురోగమనం!

జమ్మిచెట్టు ఆకులంత
'బంగారం'.. తెలంగాణ!
సమ్మక్కకు నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
నికార్సైన ప్రేమల నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
ఇది కట్ల పుట్ల్యు..
ఇది ఉట చెలిమె..
సంతోషం వాకిట్ల
పరుచుకున్న రంగురంగుల
సింగిడి తెలంగాణ!

పదేండ్లలో
వందేండ్ల
అభివృద్ధికి
బాట

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

జూన్ 2 నుంచి 22 దాకా..

హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి
గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కె.చంద్రశేఖర్‌రావు** గారు ఈ వేడుకలను ప్రారంభిస్తారు. సచివాలయ ప్రాంగణంలో
జాతీయపతాకాన్ని ఆవిష్కరించి జాతికి సందేశం ఇస్తారు.

నున్నగ మెరుస్తున్న రోడ్డు పక్కన మోదుగుపూలు మెరుస్తున్నయి. ఊరి చెరువు నీళ్లల్ల కలువలు కాంతులీనుతున్నయి. చెక్‌డ్యామ్‌ల చేపలు ఎగిరెగిరి మురుస్తున్నయి. పాలంకాడి బోరుబాయి జోరుగ నీళ్లు పోస్తున్నది. పాలపిట్ట పరవశించిపోతుంటే.. పంటచేను పాల కంకులు కంటున్నది. ఎడ్ల బండ్లన్నీ వడ్ల బండ్లు అవుతున్నయ్. కట్ట మైసమ్మ ముందు కోడిని కోసి బోనమెత్తిన పాట.. నడిఊర్ల బతుకమ్మై ఆడుతున్నది. స్వరాష్ట్రం కోసం మహోద్యమమైన తెలంగాణ.. నేడు మహోజ్వలమై వెలుగుతున్నది.. సబ్బండవర్గాల సంక్షేమ సమాహారంగా సంబురం జరుపుకుంటున్నది.

ఇది పదేండ్లల్ల పల్లెపల్లెనా రాశిబోసిన సంపతి!
ఇది ప్రతి ఇంటికీ చేరుకున్న సంక్షేమ ప్రగతి!

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ